
సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 2 జనవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 72
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
ప్రజ్ఞ
రౌండప్-2023
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ షష్ఠి మ.2.28, నుంచి సా.5.11 తదుపరి సప్తమి 5.11 నుంచి 7.48 వరకు ఉత్తరఫల్గుణి ఉ 11.42 నుంచి సా.6.20 వరకు వర్జ్యం సా.7.48 నుండి 9.37 వరకు రాహుకాలం మ.3.04 నుంచి 4.37 వరకు, దుర్ముహూర్తం ఉ.9.02 నుంచి 9.46 వరకు తిరిగి రా.11.01 నుంచి తె.1.53 వరకు

## మూడోసారి ప్రధానిగా మోడీ
# ఖాయం!



- రామమందిర అంశమే ప్రధాన ఎన్నికల టాపిక్ ● 'హిందూ జాతీయవాదం ఆకర్షిస్తూనే ఉంది' ● ఓటర్లలో మోడీపై విపరీత ఆకర్షణ ● ఇండియా కూటమికి కీలకాంశాల్లో ఏకాభిప్రాయం లేదు ● ప్రముఖ వార్తా సంస్థ ది గార్డియన్ అంచనా

దేశానికి మూడోసారీ ప్రధాని నరేంద్ర మోదీనే నాయకత్వం వహిస్తారని బ్రిటన్‌కు చెందిన ప్రముఖ వార్తాసంస్థ ది గార్డియన్ అంచనా వేసింది. ఉద్వేగభరితమైన రామ మందిరం అంశం ఈ ఏడాది జరగనున్న ఎన్నికల్లో ప్రధాని మోదీకి కలిసివస్తుందని స్పష్టం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, మోదీకి ఉన్న అపారమైన ప్రజాదరణ ఆయనను మరోసారి ప్రధాని పీఠం ఎక్కిస్తాయని తెలిపింది. భారత రాజకీయ విశ్లేషకులంతా ఇదే నమ్ముతున్నారని వివరించింది. బీజేపీ హిందూ జాతీయవాద ఎజెండా దేశంలోని హిందూవర్గాన్ని, ముఖ్యంగా ఉత్తర భారత ప్రజలను ఆకర్షిస్తూనే ఉందని ది గార్డియన్ తెలిపింది.

వివరాలు-2లో



2లో

## నింగిలోకి దూసుకెళ్లిన
# పీఎస్ఎల్వీ సీ 58

- కొత్త ఏడాది ఇస్రోకు తొలి విజయం ● ఎక్స్‌పోశాట్ ప్రయోగం విజయవంతం ● ఉదయం 9.10 గంటలకు ఉపగ్రహంతో నింగిలోకి ఎగసిన పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ● ఆ తరువాత 21 నిమిషాలకు కక్ష్యలోకి ఉపగ్రహం ● కృష్ణబిలాల అధ్యయనమే లక్ష్యంగా ఎక్స్‌పోశాట్ ప్రయోగం

## జపాన్‌ను తాకిన సునామీ అలలు



2లో

- నూతన సంవత్సరాది వేళ జపాన్‌లో భూకంపం ● పశ్చిమ తీరంలో ప్రకంపనలు, సునామీ అలర్ట్ జారీ ● వజిమా నగరాన్ని తాకిన సునామీ ● నోటో ప్రాంతానికి కూడా సునామీ

## లాభాలతో ప్రారంభించిన స్టాక్ మార్కెట్లు



5లో

- ఒడిదుడుకుల మధ్య చివరకు లాభాల్లో ముగిసిన మార్కెట్లు ● 32 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ● 11 పాయింట్లు పుంజుకున్న నిఫ్టీ

## తక్కువ ఖర్చుతో
# మెట్రో లైన్లు

- మెట్రో, ఫార్మా సిటీని రద్దు చేయడం లేదన్న రేవంత్ రెడ్డి ● ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా విమానాశ్రయానికి మెట్రో మార్గాన్ని వేస్తామని వెల్లడి ● మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామన్న రేవంత్ రెడ్డి



3లో

కొత్తగా ప్రతిపాదించే మెట్రో లైన్లు తక్కువ ఖర్చుతోనే పూర్తవుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... మెట్రో, ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని స్పష్టం చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మెట్రో మార్గాన్ని తగ్గిస్తామని తెలిపారు. బీహెచ్ఈఎల్ నుంచి విమానాశ్రయానికి 32 కిలో మీటర్ల దూరం ఉంటుందని ఈ క్రమంలో ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా విమానాశ్రయానికి మెట్రో మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైతే మియాపూర్ నుంచి రామచంద్రపురం వరకు మెట్రోను పొడిగిస్తామన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# జనంలోకి జగన్

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యం
- రాష్ట్ర పర్యటన చేసేందుకు సీఎం జగన్ ప్లాన్
- మరో వారం, పది రోజుల్లో సీఎం టూర్‌పై క్లారిటీ



7లో

కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టామో లేదో రాజకీయం కాక రేపుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలతో పొలిటికల్ మైలేజీ పెంచుకునే పనిలో పడ్డారు. అధికార వైఎస్ఆర్‌సీపీ ఒక వైపు, టీడీపీ జనసేన కూటమి మరోవైపు జనం బాట పడుతున్నారు. అభ్యర్థుల ఎంపికను ఒకవైపు ఖరారు చేస్తూనే పార్టీ విజయం కోసం రాష్ట్రపర్యటన చేసేందుకు సీఎం జగన్ ప్లాన్ చేస్తున్నారు.

## అంతా ఇంతే!






ఆరు గ్యారంటీలతో పాటు
ఇది కూడా ఏదో గ్యారంటీనేమో

## పారిశుద్ధ్య కార్మికులతో
# కేటీఆర్ భోజనం

- తెలంగాణ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు
- పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించిన కేటీఆర్
- కార్మికులతో కలిసి సెల్ఫీలు దిగిన మాజీ మంత్రి



6లో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోమవారం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆయన తెలంగాణ భవన్లో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారితో కాసేపు ముచ్చటించి... ఆ తర్వాత కలిసి భోజనం చేశారు. కార్మికులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు.

## నుమాయిష్‌కు రావాలంటే
# మాస్క్ ధరించాల్సిందే

- ఫిబ్రవరి 15వ తేదీ వరకు నుమాయిష్ ఎగ్జిబిషన్ ● సాధారణ రోజుల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 10.30 వరకు నుమాయిష్ ● వీకెండ్స్, సెలవు దినాల్లో రాత్రి 11 గంటల వరకు నుమాయిష్



3లో

దేశవ్యాప్తంగా, తెలంగాణవ్యాప్తంగా కొవిడ్ కొత్త వేరియంట్ జేఎన్.1 కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఈ రోజు సాయంత్రం ప్రారంభమైన నుమాయిష్‌కు మాస్క్ తప్పకుండా ధరించి రావాలని సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం నుమాయిష్‌ను ప్రారంభించారు.

## మన దేశానికి ఈ ఏడాది
# చాలా కీలకమైనది

- సతీసమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి ● 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలక పాత్ర పోషించనుందన్న కేంద్ర మంత్రి ● ఇజ్రాయెల్-గాజా, రష్యా-ఉక్రెయిన్ దేశాల సమస్యల పరిష్కారంలో భారత్ కీలక పాత్ర : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



3లో

ఎంతోకాలంగా ఎదురు చూస్తోన్న అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం ఈ ఏడాదిలోనే జరగనుందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు.

## జపాన్‌ను తాకిన సునామీ అలలు



ప్రపంచ దేశాలన్నీ నూతన సంవత్సరాది సంబరాల్లో మునిగితేలుతుండగా, జపాన్ మాత్రం సునామీ భయంతో బిక్కుబిక్కుమంటోంది. జపాన్ లో స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4 గంటలకు భారీ భూకంపం సంభవించింది. 7.6 తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం కారణంగా జపాన్ పశ్చిమ తీరంలో సునామీ వచ్చే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు హెచ్చరించాయి. ఈ క్రమంలో ఇషికావా రాష్ట్రంలోని వజిమా నగరాన్ని 1.2 మీటర్ల ఎత్తున సునామీ అలలు తాకాయి. కాగా, ఇషికావా రాష్ట్రంలోని నోటో ప్రాంతంలో 5 మీటర్ల ఎత్తున సునామీ అలలు విరుచుకుపడే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థను ఉటంకిస్తూ ఏఎఫ్ పీ మీడియా సంస్థ వెల్లడించింది. 2011 తర్వాత జపాన్ కు సునామీ హెచ్చరికలు జారీ కావడం ఇదే ప్రథమం. కాగా, భూకంపం ప్రభావంతో జపాన్ పశ్చిమ తీరప్రాంత రాష్ట్రాలైన ఇషికావా, నిగాటా, తొయామాలో రోడ్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు పక్కకి ఒరిగిపోయాయి. రిక్టర్ స్కేలుపై 7కి పైగా తీవ్రతతో నమోదైన ఈ భూకంపం ధాటికి ఇషికావా తీర ప్రాంతంలోని ఇళ్లు ఊగిపోయాయి. దాంతో ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు. మరికొన్ని సార్లు ప్రకంపనలు రావడంతో అధికారుల హెచ్చరిక మేరకు ప్రజలు మళ్లీ తమ నివాసాల్లోకి వెళ్లకుండా వీధుల్లోనే ఉన్నారు. సునామీ నేపథ్యంలో, తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారులు చెబుతున్నారు. జపాన్ ప్రధాని కిషిదా నేరుగా ప్రజలకు సందేశం అందించారు. ఎత్తయిన ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.



సూర్య ప్రధాన కార్యాలయంలో పలు జిల్లాల క్యాలండర్‌లు డైరీలు ఆవిష్కరించిన సూర్య పత్రిక అధినేత నూకారపు సూర్యప్రకాశ రావు గారు. పాల్గొన్న డైరెక్టర్ రామచంద్రరావు, సీఎండీ రాంబాబు, నెట్‌వర్క్ ఇన్‌ఛార్జ్ భాస్కర్, హెచ్‌ఆర్ నాగభూషణం మరియు సూర్య పత్రిక సిబ్బంది














# మూడోసారి ప్రధానిగా మోడీ ఖాయం!

● రామమందిర అంశమే ప్రధాన ఎన్నికల టాపిక్' ● 'హిందూ జాతీయవాదం ఆకర్షిస్తూనే ఉంది' ● ఓటర్లలో మోడీపై విపరీత ఆకర్షణ ● ఇండియా కూటమి కీ కీలకాంశాల్లో ఏకాభిప్రాయం లేదు ● ప్రముఖ వార్తా సంస్థ ది గార్డియన్ అంచనా



న్యూఢిల్లీ : దేశానికి మూడోసారీ ప్రధాని నరేంద్ర మోదీనే నాయకత్వం వహిస్తారని బ్రిటన్‌కు చెందిన ప్రముఖ వార్తాసంస్థ ది గార్డియన్ అంచనా వేసింది. ఉద్వేగభరితమైన రామ మందిరం అంశం ఈ ఏడాది జరగనున్న ఎన్నికల్లో ప్రధాని మోదీకి కలసివస్తుందని స్పష్టం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, మోదీకి ఉన్న అపారమైన ప్రజాదరణ ఆయనను మరోసారి ప్రధాని పీఠం ఎక్కిస్తాయని తెలిపింది. భారత రాజకీయ విశ్లేషకులంతా ఇదే నమ్ముతున్నారని వివరించింది.

బీజేపీ హిందూ జాతీయవాద ఎజెండా దేశంలోని హిందూవర్గాన్ని, ముఖ్యంగా ఉత్తర భారత ప్రజలను ఆకర్షిస్తూనే ఉందని ది గార్డియన్ తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో కమల దళానికి ప్రాంతీయ వ్యతిరేకత బలంగా ఉన్నప్పటికీ కేంద్ర స్థాయిలో విపక్షాలు బలహీనంగా ఉన్నాయని పేర్కొంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ అంతర్గత పోరుతో నిండిపోయిందని తెలిపింది. తెలంగాణలో ఇటీవలే విజయం సాధించినా, దేశంలో మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉందని చెప్పింది.'ఇండియా కూటమిలో ఏకాభిప్రాయం లేదు' విపక్షాలు అన్ని కలిపి ఇండియా కూటమిని ఏర్పాటు చేసినప్పటికీ కీలకాంశాల్లో ఆయా పార్టీల్లో ఏకాభిప్రాయం లేదని చెప్పింది. బీజేపీతో సమష్టిగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేసినా పార్టీల మధ్య పొంతన కుదరట్లేదని చెప్పింది. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల మాదిరిగా బీజేపీ భారీ మెజారిటీ సాధిస్తుందా లేదా అని చెప్పలేమని తెలిపింది. ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు ఓటింగ్ శాతాన్ని ప్రభావితం చేస్తాయని అంచనా వేసింది.

రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అఖండ విజయాలు ప్రధాని మోదీ ప్రజాదరణను మళ్లీ చాటి చెప్పాయి. స్థానిక అసెంబ్లీ ఎన్నికలు అయినప్పటికీ మోదీయే స్టార్ క్యాంపెయినర్గా ప్రచారం నిర్వహించారు. ఓటర్లను విపరీతంగా ఆకర్షించారు. ర్యాలీల్లో పాల్గొన్నారు. తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. సంక్షేమ పథకాలు ప్రకటిస్తూ ఇది మోదీ గ్యారంటీ అంటూ చెప్పారు. అది బీజేపీకి బాగా కలిసొచ్చింది అని గార్డియన్ వివరించింది. ప్రపంచ శక్తిగా భారత్ ఎదగడంలో, అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ పాత్ర మెరుగవ్వడంలో ప్రధాని మోదీ కీలకపాత్ర పోషించారని ప్రశంసించింది.

## సీఎంను కలిసిన మంత్రులు, అధికారులు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అయన నివాసంలో పలువురు మంత్రులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహనాధికారి రామరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ వేదపండితులచే వేదాశీర్వచనం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అమ్మవారి ప్రసాదములు, వస్త్రం, చిత్రపటంను అందించారు. అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆలయ నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె ఎస్ జవహర్ రెడ్డి గారు, నగర పశ్చిమ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, నగర సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు , తూర్పు ఇంచార్జి దేవినేని అవినాష్ , ఆలయ వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

# దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ 58



● కొత్త ఏడాది ఇస్రోకు తొలి విజయం ● ఎక్స్‌పోశాట్ ప్రయోగం విజయవంతం ● ఉదయం 9.10 గంటలకు ఉపగ్రహంతో నింగిలోకి ఎగిసిన పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ● ఆ తరువాత 21 నిమిషాలకు కక్ష్యలోకి ఉపగ్రహం ● కృష్ణబిలాల అధ్యయనమే లక్ష్యంగా ఎక్స్‌పోశాట్ ప్రయోగం

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : శ్రీహరికోట... కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన తొలి రోజే ఇస్రో అద్భుతాన్ని చేసింది. భారత్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రపంచదేశంలోని అమెరికా తర్వాత మరో దేశం చేయని సాహసాన్ని చేసింది. బ్లాక్‌హోల్ పరిశోధ కోసం ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఎక్స్‌పోశాట్ శాటిలైట్‌ను ఉదయం 9.10నిమిషాలకు శ్రీహరి కోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. ప్రయోగం మొదటి నుంచి అనుకున్న లక్ష్యం దిశగా పీఎస్ఎల్వీ సీ 58 దూసుకెళ్లింది. ఈ వాహకంతో ఎక్స్‌పోశాట్‌తోపటు మరో పది ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. భవిష్యత్తులో భారత్ భూకక్ష్యలో సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఇస్రో () అంతరిక్షంలో కీలకమైన శక్తివనరుల వినియోగంపై ప్రయోగం చేపట్టింది. ఈ క్రమంలో సరికొత్త ఫ్యుయల్ సెల్‌ను సోమవారం విజయవంతంగా దిగువ భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఎక్స్‌పోశాట్ మిషన్ సక్సెస్‌పై ఇస్రో చీఫ్ సోమనాథ్ ఆనందం వ్యక్తం చేశారు. కొత్త ఏడాదిని ఇలా మొదలు పెట్టినందుకు చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. ముందు ముందు ఇంకెన్నో సాధిస్తామని స్పష్టం చేశారు. పిఎస్ఎల్వి-సి58 ఎక్స్‌పోశాట్ మిషన్ పూర్తైన తరవాత అందరినీ ఉద్దేశించి మాట్లాడారు సోమనాథ్. పిఎస్ఎల్వి ప్రయోగంతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో మరి కొన్ని కీలక ప్రాజెక్ట్‌లు చేపడతాం. పిఎస్ఎల్వి-సి58 ఎక్స్‌పోశాట్ శాటిలైట్‌ని సరైన కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ఏడాదిలో మొత్తం 12 నెలల్లో 12 మిషన్స్‌ని చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మా సామర్థ్యాన్ని బట్టి ఈ లక్ష్యాన్ని ఇంకా పెంచుకుంటాం. టెస్టింగ్ అంతా అనుకున్న సమయానికి జరిగితే కచ్చితంగా అనుకున్నది సాధిస్తాం. మొత్తంగా ఏడాది కాలంలో 12-14 మిషన్స్ చేపట్టాలనుకుంటున్నాం అని ఎస్ సోమనాథ్, ఇస్రో చీఫ్ వివరించానరు. ఈ ఫ్యుయల్ సెల్ టెక్నాలజీని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ అభివృాఎద్ధి చేసింది. రోదసిలో సమర్థవంతమైన సుస్థిర శక్తి వనరును భారత్‌కు అందించడానికి ఇది ఉపయోగపడుతుందని ఇస్రో వెల్లడించింది. ఈ టెక్నాలజీ.. రసాయన శక్తిని నేరుగా ఎలక్ట్రోకెమికల్ రియాక్షన్‌తో విద్యుత్ శక్తిగా మారుస్తుంది. సుదీర్ఘ కాలం పాటు అంతరిక్ష కేంద్రానికి కరెంట్‌ను ఇది సరఫరా చేయగలదు. భవిష్యత్తులో భారత్ నిర్మించబోయే స్పేస్ స్టేషన్ కోసం ఈ ప్రయోగం కీలక ముందడుగు. రోదసిలో భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకునే దిశగా కేంద్రం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే ఇటీవల ప్రధాని మోదీ కూడా దీనిపై మాట్లాడుతూ.. మరో పదేళ్లలో ఈ స్పేస్ స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేలా లక్ష్యం పెట్టుకోవాలని శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేశారు. ఇదే సమయంలో ఆదిత్య-ఎల్1 మిషన్‌కి సంబంధించిన అప్‌డేట్ కూడా ఇచ్చారు సోమనాథ్. జనవరి 6 సాయంత్రం 4 గంటల సమయానికి అది లాగ్రాంజ్ పాయింట్ కి చేరుకుంటుందని వెల్లడించారు. చంద్రయాన్-3 విజయం సాధించడంపైనా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సక్సెస్‌తో టీమ్‌కి చాలా ధైర్యం వచ్చిందని,భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. దాదాపు 14 రోజుల పాటు నిర్విరామంగా పని చేసిన రోవర్ ఇప్పుడు స్లీప్‌మోడ్‌లోకి వెళ్లిపోయిందని...దాన్ని కదిలించే ప్రయత్నం కూడా చేయద్దనుకుంటున్నామని తెలిపారు.

## ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : భారత అంతరిక్ష సంస్థ(ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఇస్రోకు పలువురు అభినందనలు తెలిపారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. పీఎస్ఎల్వీ-సీ58 పై గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పందించారు. ఈ సందర్భంగా రాకెట్ విజయవంతంగా ప్రయోగించినందుకు అభినందనలు చెప్పారు. అమెరికా తర్వాత బ్లాక్ హోల్స్‌ను అధ్యయనం చేయడానికి అబ్జర్వేటరీ ఉపగ్రహాన్ని కలిగి ఉన్న రెండవ దేశంగా భారతదేశం అవతరించడంపై హర్షం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో భారతదేశ పతాకాన్ని ఎగుర వేసిందన్నారు. పీఎస్ఎల్వీ-సీ58 విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో మరో శిఖరం చేరింది. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని అని ఆకాంక్షించారు.

**ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం జగన్ అభినందనలు**

ఇస్రో శాస్త్రవేత్తలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరంలో మంచి విజయాన్ని సాధించారని, అనుకున్న రీతిలోనే ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టటం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

## చీఫ్ జస్టిస్‌ను కలిసిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ హరాదేను సీఎం రేవంత్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ జస్టిస్ ను కలిసిన వారిలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ తదితరులు ఉన్నారు. నూతన సంవత్సరంగానే శుభాకాంక్షలు తెలిపేందుకు చీఫ్ జస్టిస్ ను కలిసినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## వైసిపిలోకి ముద్రగడ ?

తుని : కావు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఇంటికి అభిమానులు భారీగా క్యూ కదుతున్నారు. ఆయన మళ్లీ రాజకీయ ఎంట్రీ ఇస్తారనే సంకేతాలతో కిర్లంపూడిలో సందడి వాతావరణం కనిపిస్తోంది. నాలుగేళ్ల తర్వాత న్యూఇయర్ సెలబ్రేషన్స్ కోసం అభిమానులను ఆహ్వానించారు ముద్రగడ పద్మనాభం. ఇటీవల కాలంలో ముద్రగడ వైసీపీకి దగ్గరగా మసలుతున్నారు. వైసీపీ నేతలు పలువురు గతంలో ముద్రగడను కలిసి చర్చలు జరిపారు. 2009 తర్వాత నుంచి క్రియాశీల రాజకీయాలకు ముద్రగడ దూరంగా ఉంటున్నారు. అడపదడపా ప్రెస్ మీట్లు పెడుతూ మాత్రమే కనిపించారు. ముఖ్యంగా జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పవన్ కల్యాణ్పై విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నాయి. నాలుగేళ్ల తర్వాత న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కి అభిమానులను ఆహ్వానించడంతో ముద్రగడ ఏం చెప్తారు? అసలు పొలిటికల్ రీఎంట్రీ ఉంటుందా? ఉంటే పోటీ చేస్తారా అంటూ చర్చించుకుంటున్నారు అభిమానులు. ముద్రగడతోపాటు ఆయన తనయుడు కూడా వైసీపీలో చేరతారనే ప్రచారం సాగుతోంది.

# తక్కువ ఖర్చుతో మెట్రో లైన్లు

- మెట్రో, ఫార్మా సిటీనీ రద్దు చేయడం లేదన్న రేవంత్ రెడ్డి
- ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా విమానాశ్రయానికి మెట్రో మార్గాన్ని వేస్తామని వెల్లడి
- మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామన్న రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొత్తగా ప్రతిపాదించే మెట్రో లైన్లు తక్కువ ఖర్చుతోనే పూర్తవుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... మెట్రో, ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని స్పష్టం చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మెట్రో మార్గాన్ని తగ్గిస్తామని తెలిపారు. బీహెచ్ఈఎల్ నుంచి విమానాశ్రయానికి 32 కిలో మీటర్ల దూరం ఉంటుందని ఈ క్రమంలో ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా విమానాశ్రయానికి మెట్రో మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైతే మియాపూర్ నుంచి రామచంద్రపురం వరకు మెట్రోను పొడిగిస్తామన్నారు. మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామని తెలిపారు. గచ్చిబౌలి నుంచి మెట్రోలో విమానాశ్రయానికి వెళ్లే వారు దాదావు ఉండరని పేర్కొన్నారు. నాగోల్ నుంచి ఎల్బీ నగర్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద విమానాశ్రయానికి వెళ్లే మెట్రో మార్గానికి లింక్ చేస్తామన్నారు. ఫార్మా సిటీని రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లుగా మారుస్తామన్నారు. కొత్తగా ప్రతిపాదించే మెట్రో లైన్లను తక్కువ ఖర్చుతో పూర్తి చేస్తామన్నారు.

### పీఎస్ఎల్వీ-58 ప్రయోగం విజయవంతంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం

### ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి

అగ్రరాజ్యం అమెరికా తర్వాత బ్లాక్ హోల్స్ను అధ్యయనం చేయడానికి అబ్జర్వేటరీ ఉపగ్రహం ఉన్న రెండో దేశంగా భారత్ నిలిచిందని ప్రశంస ఇస్రో రోదసీలో భారత పతాకాన్ని ఎగురవేసిందన్న రేవంత్ రెడ్డి. భారత అంతరిక్ష సంస్థ ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాకెట్ విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేతలను ఆయన అభినందించారు. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అగ్రరాజ్యం అమెరికా తర్వాత బ్లాక్ హోల్స్ను అధ్యయనం చేయడానికి అబ్జర్వేటరీ ఉపగ్రహం ఉన్న రెండో దేశంగా భారత్ అవతరించిందని కొనియాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం రోజు మిషన్ను విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో రోదసీలో భారత పతాకాన్ని ఎగుర వేసిందన్నారు. ఈ రాకెట్ను విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో మరో శిఖరం చేరిందన్నారు. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## నాంపల్లిలో నుమాయిష్ సందడి..
# ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- నుమాయిష్‌కు రావాలంటే మాస్క్ ధరించాల్సిందే
- ఫిబ్రవరి 15వ తేదీ వరకు నుమాయిష్ ఎగ్జిబిషన్
- సాధారణ రోజుల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 10.30 వరకు నుమాయిష్
- వీకెండ్స్, సెలవు దినాల్లో రాత్రి 11 గంటల వరకు నుమాయిష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నుమాయిష్ ప్రారంభమైంది. ఈ ఎగ్జిబిషన్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నుమాయిష్లో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వ్యాపార వేత్తలు పాల్గొంటారని సీఎం తెలిపారు. పదేళ్లుగా పేరుకుపోయిన సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ అంటే చార్మినార్, ట్యాంక్ బండ్, నాంపల్లి ఎగ్జిబిషన్ గుర్తొస్తాయని పేర్కొన్నారు. నుమాయిష్లో ఎన్నో కళలకు సంబంధించిన వస్తువులు సైతం ప్రదర్శించడం ఎంతో అభినందనీయమన్నారు. నుమాయిష్ కమిటీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లుగా పేరుకుపోయిన సమస్యలు అన్నీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. నుమాయిష్ కమిటీలో మహిళల ప్రాతినిథ్యం అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పారిశ్రామిక రంగంలో మహిళలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని ప్రకటించారు. నునాయిష్కు వచ్చే వ్యాపారులకు, ప్రజలకు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్లను నుమాయిష్ కమిటీ సన్మానించింది. రాష్ట్రానికి నుమాయిష్ గర్వకారణంగా నిలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. స్వాతంత్ర్యం రాక ముందు నుంచి ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు, ఇంజినీర్లు, పలు సంస్థలు నుమాయిష్ను ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్నారని చెప్పారు. 30 వేల మంది విద్యార్థులు ఎగ్జిబిషన్ సొసైటీకి చెందిన విద్యా సంస్థల్లో చదువుకుంటున్నారని వెల్లడించారు. 8 దశాబ్దాలుగా ఎంతో మంది వ్యాపారవేత్తలను తయారు చేశారని తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీలో దశాబ్ద కాలంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

దేశవ్యాప్తంగా... తెలంగాణవ్యాప్తంగా కొవిడ్ కొత్త వేరియంట్ జేఎన్.1 కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఈ రోజు సాయంత్రం ప్రారంభమైన నుమాయిష్కు మాస్క్ తప్పకుండా ధరించి రావాలని సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం నుమాయిష్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నుమాయిష్ ఫిబ్రవరి 15వ తేదీ వరకు జరగనుంది. అంటే 45 రోజుల పాటు ఇది ఉంటుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలు... ప్రాంతాలకు చెందిన స్టాల్స్ను ఏర్పాటు చేశారు. నుమాయిష్ కోసం 2400 స్టాల్స్ ఏర్పాటు చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉండటంతో చాలామంది వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇక నుమాయిష్ ఎంట్రీ ఫీజు గతంలో మాదిరిగానే వుంది. గత ఏడాది రూ.10 పెంచి ధరను రూ.40గా నిర్ణయించారు. ఇప్పుడు కూడా ఈ ధరనే కొనసాగించనున్నారు. నుమాయిష్ సాధారణ రోజులలో సాయంత్రం నాలుగు నుంచి రాత్ర పదిన్నర వరకు, వీకెండ్స్, సెలవు దినాలలో రాత్ర పదకొండు గంటల వరకు ఉంటుంది. అయితే ఈ సంవత్సరం సమయం పొడిగించే అవకాశాలు ఉన్నాయి. జనవరి 9న లేడీస్ డే పేరుతో మహిళలకు, 31న చిల్డ్రన్ డే పేరుతో పిల్లలకు నుమాయిష్ సందర్శన ఉచితం.



## సీఎంకు యాదాద్రి అర్చకుల
# ఆశీర్వచనాలు

- సెక్రటేరియెట్‌లో రేవంత్‌ను సన్మానించిన ఆలయ అర్చకుల బృందం
- ఎక్స్ వేదికగా వీడియోను షేర్ చేసిన తెలంగాణ కాంగ్రెస్
- కొత్త ఏడాది మొదటి రోజున బిజీబిజీగా గడిపిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొత్త సంవత్సరం 2024 తొలి రోజున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీర్వచనాలు పొందారు. యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం సోమవారం హైదరాబాద్లోని సెక్రటేరియెట్లో సీఎం రేవంత్ను కలిసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఆయనను సన్మానించారు.

ఇందుకు సంబంధించిన వీడియోను తెలంగాణ కాంగ్రెస్ ఎక్స్ వేదికగా పంచుకుంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి కొత్త సంవత్సరం తొలి రోజు సోమవారం బిజీబిజీగా గడిపారు. రాజ్ భవన్కు వెళ్లి గవర్నర్ తమిళ సై సౌందర రాజన్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, సహచర మంత్రులు కొండా సురేఖ, సీతక్క (దనసరి అనసూయ) ఉన్నారు. నాంపల్లి గ్రౌండ్స్లో నుమాయిష్ ఎగ్జిబిషన్ను ప్రారంభించడంతో పాటు పలు కార్యక్రమాల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. కాగా 2023 కాలగర్భంలో కలిసిపోయి నూతన సంవత్సరం 2024 మొదలైంది. ఏడాదంతా మంచి జరగాలని కాంక్షిస్తూ చాలామంది తమ ఇష్టదైవాలను ప్రార్థించడం సోమవారం అన్ని చోట్లా కనిపించింది. ముఖ్యంగా ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ఏడాది కావడంతో చాలామంది రాజకీయ నాయకులు ఇష్టదైవాలను దర్శించుకోవడం కనిపించింది.

## అదనపు అడ్వోకేట్ జనరల్ నియామకం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం మరో అదనవు అడ్వకేట్ జనరల్ను నియమించిన తెలంగాణ ప్రభుత్వం సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ను అదనవు అడ్వకేట్గా నియమించిన ప్రభుత్వం ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## సీఎం క్యాంపు కార్యాలయం
# ఇక స్టేట్ గెస్ట్ హౌస్

- పార్టీ కోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు
- అధికారుల నియామకాల్లో సామాజిక న్యాయం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా
- సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గతంలోని సీఎం క్యాంవు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్ గా మారుస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యువతకు అవసరమైన స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన. ప్రముఖ పేరున్న పారిశ్రామిక వేత్తల ద్వారా ఈ స్కిల్స్ పై శిక్షణ ఉంటుందన్నారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని.. స్కిల్స్ అదనంగా ఉంటాయని వివరించారు. అక్కడ నుంచి బయటకి వెళ్ళేవాళ్ళకి క్యాంపస్ లోనే ఎంపిక ఉంటుందన్నారు. ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులను ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించామన్నారు. 100 బెడ్స్ ఆస్పత్రి ఉన్న చోట నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామన్నారు. ఆయా దేశాలకు అవసరమైన మాన్ పవర్ ను ప్రభుత్వం ద్వారా అందిస్తామన్నారు. ఇందువల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామన్నారు. మన దగ్గర పెద్ద సంఖ్యలో యువత ఉందని.. వారికి ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందన్నారు.

3వ తేదీన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఉందని.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పదవులు ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. తనకు దగ్గరనో.. లేదా భంధువులనో పదవులు ఇచ్చేది ఉండదన్నారు. తాను ఏది చేసినా విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పదవులు భర్తీ చేస్తామన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇస్తామని.. ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్ల కమిషనర్లను నియమించామని.. వారికి అవసరమైన మాన్ పవర్ ను వాళ్ళే పిక్ చేసుకుంటారన్నారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమించడం వరకు తాను చూస్తానన్నారు. వాళ్ళ పరిధిలో అవసరమైన అధికార్లను నియమించుకుని యంత్రాంగం సక్రమంగా పనిచేసేట్లు చూసుకోవాలన్నారు.

అధికారుల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేట్లు చూస్తామని సీఎం పేర్కొన్నారు. సంస్కరణలు తీసుకొచ్చి స్ట్రీమ్ లైన్ చేసే పనిలో ఉన్నానని.. తన వద్ద చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఉండదన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాని ఇప్పటి నుంచి వంద రోజుల్లో పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడ్డ వారు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. త్వరలోనే నామినేటెట్ పోస్టులు భర్తీ చేస్తారన్న సమాచారంతో నేతల మధ్య పలు పోస్టుల కోసం రోజురోజుకు డిమాండ్ పెరుగుతుంది. గతంలో టికెట్ త్యాగాలు చేసిన వారు, పార్టీ కోసం కుటుంబాన్ని వదిలి పనిచేసిన వారు నామినేటెడ్ పోస్ట్ ల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. గతంలో వారికి హామీ ఇవ్వడంతో .. ప్రస్తుతం ఆ పోస్టుల భర్తీ ఎప్పుడుంటుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఎన్నికల సమయంలో చాలామంది నేతలు టికెట్ ఆశించారు.. సామాజిక సమీకరణాల నేపథ్యంలో సీనియర్ నేతలకు సైతం టికెట్లు రాలేదు. ఏ ఒక్క ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ కి కూడా టికెట్ కేటాయించలేదు. దాదావు 1,000 కి పైగా నేతలు టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్న ముఖ్య నేతలకు కూడా టికెట్ రాకపోవడంతో గతంలో వారికి ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో అందరి దృష్టి నామినేటెడ్ పోస్టులపైనే పడింది. నామినేటెడ్ పోస్టుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.. మరోవైవు గతంలో ఎంపీలుగా పని చేసిన వారు ఇతర ముఖ్యనేతలంతా ఎమ్మెల్యేగా గెలిచారు.

## 2న రాజమహేంద్రవరంలో
# తెలుగు భాషా వైభవ శోభా యాత్ర

- అందరికీ ఆహ్వానం - స్వాగతం
- డాక్టర్ రాంప్రసాద్, సుంకవల్లి మురళి



రాజమండ్రి బ్యూరో, ప్రతినిధి: రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో -2024 జనవరి- 5,6,7, తారీఖులలో గైట్ ఇంజి నీరింగ్ కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని డాక్టర్ కేసిరాజు రాంప్రసాద్, అవుస్మా అధ్యక్షులు సుంకవల్లి మురళీలు తెలిపారు. ఇందులో భాగంగా తెలుగు మహాసభలకు సంఘీభావంగా అవుస్మా ఆధ్వర్యంలో తెలుగు వైభవాన్ని చాటుతూ తెలుగు భాషా వైభవ శోభా యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు దండి మార్చ్ సర్కిల్ నుండి తెలుగు భాషా వైభవ శోభా యాత్ర ప్రారంభమై వుష్కర ఘాట్ వద్ద శ్రీ రాజరాజనరేంద్ర విగ్రహం వరకు చేరుకుంటుందన్నారు. తెలుగు భాషలోని 25 సాహితీ ప్రక్రియల సాహితీ మూర్తుల చిత్ర పటాలను ప్రదర్శిస్తూ వేలాదిమంది విద్యార్థులు తెలుగు వైభవాన్ని చాటుతూ వురవీధుల్లో ముందుకు సాగుతారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు ముఖ్య అతిధిగా విచ్చేస్తారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, మరియు చైతన్య విద్యా సంస్థలు చైర్మెన్ శ్రీ చైతన్య రాజు, మంత్రి శ్రీ చెల్లు బోయిన శ్రీ వేణుగోపాల కృష్ణ, పార్లమెంట్ సభ్యులు శ్రీ మార్గాని భరత్ రామ్ , శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అదిరెడ్డి భవాని, జక్కంపూడి రాజా , మునిసిపల్ కమీషనర్ దినేష్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు బిజేపి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సోము వీర్రాజు, యువ నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్, జక్కంపూడి గణేష్ స్థానిక సాహితీ మూర్తులు, నగర ప్రముఖులు పాల్గొంటారు. తెలుగు భాషాభిమానులు, మీడియా మిత్రులు శోభా యాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ దృష్టికి పాత్రికేయుల ఇళ్ల స్థలాల సమస్య

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై హామీ
- రెండున్నర దశాబ్దాలుగా ఇళ్ల స్థలాలు లేకపోవడం పట్ల జర్నలిస్టుల ఆవేదన
- గవర్నర్‌కు తాజా పరిణామాలపై వివరణ
- స్థలాలు ఉన్నప్పటికీ జీవోలు ఇవ్వడంలో పాలకులు తాత్సారం చేస్తున్నారంటూ ఆరోపణ
- త్రైపాక్షిక కమిటీ ఏర్పాటుకు డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర హెడ్ క్వార్టర్ లో మరియు జిల్లాలలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింవునకు సంబంధించి ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాల ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కమిటీ రాష్ట్ర గవర్నర్ తమిళి సై కి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలుసుకున్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింవులో జరుగుతున్న సర్కారు అలసత్వాన్ని నిరసించారు. ప్రాధాన్యత ప్రాతిపదికన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింవు విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు.గత రెండున్నర దశాబ్దాలకు పైగా జిల్లాలతో పాటు రాజధాని ప్రాంతంలో కూడా ఇంటి స్థలాలు లేకపోవడం తీవ్ర అన్యాయం అని గుర్తు చేశారు.గత ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలో మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంనకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేంద్రం లో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అయితే గత 25 సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇంటి స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం తరవున జాప్యం జరుగుతూ వస్తున్నదని , నిర్దిష్టమైన స్థలం ఉన్నప్పటికీ కనీసం జీవోలు కూడా ఇవ్వకుండా తీరని తాత్సారం జరుగుతున్నదన్నారు. ఇంటి స్థలాల కోసం ఎదురు చూసి చూసి వందలాది మంది పాత్రికేయులు ఇప్పటికే చనిపోయారని,అనేక మంది రిటైర్ అయ్యారన్నారు. ఫలితంగా పాత్రికేయ రంగంలో సుదీర్ఘ కాలం పాటు సర్వీస్ చేసిన జర్నలిస్టులు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని ,వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయనీ ,అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేని దుస్థితి వేలాదిమంది జర్నలిస్టులను మానసిక వేదనకు గురి చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర రాజధాని కేంద్రంలో ఉన్న ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ,జూబ్లీహిల్స్, హైదరాబాద్ మరియు జవహర్ లాల్ నెహ్రూ సొసైటీ, హైదరాబాద్ మరియు ఇతర సొసైటీలకు ప్రాధాన్యత ప్రాతిపదికన స్థలాలు కేటాయించాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మీ ద్వారా తెలంగాణ సర్కారును కోరుతున్నదన్నారు.

సొసైటీలలో సభ్యత్వం లేని వారికి కూడా స్థలాలు కేటాయించాలని కోరుతున్నామనీ ,సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని రెండున్నర దశాబ్దాలకు పైగా కోరుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోవడం బాధాకరం అని ప్రోగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సంబంధించి యుద్ధ ప్రాతిపదికన త్రైపాక్షిక కమిటీని నియమించాలని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నామన్నారు. కమిటీలో ప్రభుత్వ ప్రతినిధులు, జర్నలిస్టు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఉండే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ప్రత్యేకంగా కోరుతున్నామని ,ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణ ఆదేశాలు ఇవ్వాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యూనియన్ తరవున గవర్నర్ ను కోరడం జరిగింది . ఈ సందర్భంగా గవర్నర్ కు పలువురు పాత్రికేయులు మరియు పిజెఏ జర్నలిస్టుల బృందం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.


### సానుకూలంగా స్పందించిన గవర్నర్

పాత్రికేయుల సమస్యలపై తమకు సానుకూల దృక్పథం ఉందని ఈ సందర్భంగా గవర్నర్ చెప్పారు. ఇళ్ల స్థలాల విషయమై ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తేవడం జరుగుతుందని పేర్కొన్నారు. పాత్రికేయుల డిమాండ్ సంక్షితమైనదని తమిళ సై చెప్పారు.

ఈ సందర్భంగా గవర్నర్ ను కలిసిన వారిలో ప్రోగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు వి. వీరాంజనేయులు, ప్రోగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవ రావు, రాష్ట్ర కార్యదర్శి ఎం. ఉగ్రసీన్ ,సీనియర్ జర్నలిస్ట్ శ్రీలత, పి జె ఏ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు రంగయ్య, హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి రాంబాబు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్లపై హొటల్ సిబ్బంది దాడి ఘటన

- హోటల్‌కు నిప్పు పెడతామంటూ రాజాసింగ్ హెచ్చరిక
- ధూల్‌పేట వాసులపై దాడి చేసిన అబిడ్స్ హొటల్ సిబ్బంది
- దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాజాసింగ్ డిమాండ్
- హోటల్ యజమానితో పాటు దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలన్న డిమాండ్
- కస్టమర్లపై హోటల్ సిబ్బంది దాడి ఘటన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అబిడ్స్ గ్రాండ్ హోటల్లో కస్టమర్ల మీద... సిబ్బంది దాడి చేసిన ఘటనపై గోషా మహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. దాడికి గురైన కస్టమర్లు దూల్పేటకు చెందిన వారిగా గుర్తించారు. ఈ నేపథ్యంలో రాజా సింగ్ స్పందిస్తూ... గ్రాండ్ హోటల్ లో కస్టమర్లపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోటల్ యజమానితో పాటు దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని అబిడ్స్ పోలీస్ స్టేషన్ సీఐని డిమాండ్ చేశారు. లేదంటే హోటల్కు నిప్పు పెడతామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా దూల్పేటకు చెందిన ఓ కుటుంబం నిన్న అబిడ్స్ గ్రాండ్ హోటల్కు వెళ్లి బిర్యానీ ఆర్డర్ చేశారు. అయితే ఆ బిర్యానీ సరిగ్గా ఉడకలేదని చెప్పడం.. ఆ తర్వాత బిల్లు కట్టే సమయంలో వాగ్వాదం... గొడవ జరిగాయి. ఈ క్రమంలో హోటల్ సిబ్బంది... కస్టమర్లపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనపై రాజాసింగ్ సీరియస్ అయ్యారు.

ఆధునిక ఎలక్ట్రానిక్స్ రంగంలో గుండెకాయ లాంటివి సెమికండక్టర్ మైక్రోచిప్స్ అని గుర్తించబడినవి. అంతర్జాతీయ స్థాయిలో సెమికండక్టర్ (అర్ధవాహకాలు) చిప్స్ తీవ్ర కొరతతో ఆటోమొబైల్ రంగంలో వాహనాలు, ముఖ్యంగా కార్ల ఉత్పత్తి, మార్కెటింగ్, రెవిన్యూ పూర్తిగా పడిపోవడంతో కార్ల కొనుగోలు దారులు ఆరు నెలల వరకు వేచిచూడాల్సిన అగత్యం ఏర్పడింది. గత ఏడాది నుంచి మైక్రోచిప్స్ కొరత వల్ల ప్రముఖ ఆపిల్ కంపెనీ 6 బిలియన్ డాలర్ల వ్యాపారాన్ని కోల్పోవలసి వచ్చింది. సెమికండక్టర్ చిప్స్ తయారు చేసే ప్రముఖ కంపెనీలుగా ఇంటెల్, సామ్సంగ్, టియస్యంసి-థైవాన్, యస్కె హైనిక్స్, మైక్రోన్, క్వాల్కమ్, బ్రాడ్కమ్, విడియా, టిఐ, ఇన్ఫినియాన్ లాంటివి పేరుగాంచాయి.

గతంతో పోల్చితే ప్రస్తుత ఏడాది ప్రపంచవ్యాప్తంగా దాదావు 7.1 మిలియన్ల వాహనాల ఉత్పత్తి తగ్గవచ్చని అంటున్నారు. కరోనా విపత్తు, చైనా-అమెరికా వాణిజ్య పోరాటాలు, జపాన్ కంపెనీలో అగ్ని ప్రమాదం, వాతావరణ విపత్తులు లాంటి ఇతర

## టెక్నాలజీ కి పరాకాష్ట డీప్ ఫేక్ వీడియోలు

కారణాల ఫలితంగా వాహనాల ఉత్పత్తి కొంత వరకు పడిపోవడం గమనించారు. సెమికండక్టర్ చిప్స్ కొరతతో ఆటోమొబైల్స్, పర్సనల్ కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, టెలీకమ్యూనికేషన్లు, వైద్య ఉపకరణాలు, ల్యాబ్టాప్లు, గేమింగ్ పిసీలు, ఐపాడ్స్, టాబ్లెట్ పిసీలు, స్మార్ట్ ఫోన్లు, గృహోపకరణాలు, సెక్యూరిటీ వ్యవస్థలు, రక్షణ వ్యవస్థలు, వీడియో గేమ్స్ లాంటి 169 పరిశ్రమల ఉత్పత్తులు తగ్గిపోయాయి. మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, మహింద్రా అండ్ మహింద్రా లాంటి కంపెనీల కార్లకు గిరాకీ ఉన్నప్పటికీ చిప్స్ కొరతతో కార్ల ఉత్పత్తులు తగ్గడం నమోదైంది.


మారుతీ కంపెనీ కార్లు ఏప్రిల్-2021లో 1,35,879 ఉత్పత్తి జరుగగా, నవంబర్-2021లో 1,09,722 మాత్రమే ఉత్పత్తి అయ్యాయి. హూండయ్ కంపెనీ కార్లు ఏప్రిల్-2021లో 49,002 తయారు కాగా, నవంబర్-2021లో 37,001 మాత్రమే మార్కెట్కు అందుబాటులోకి వచ్చాయి. హీరో స్కూటర్ల అమ్మకాలు 24 శాతం, హోండా అమ్మకాలు 6 శాతం పడిపోయాయి. చిప్స్ కొరతతో పాసింజర్ వాహనాల తయారీ 27 శాతం పడి పోయింది. ప్రతి సాధారణ కారులో కనీసం 150 వరకు మైక్రో చిప్స్, అత్యాధునిక కారులో దాదావు 1,400ల వరకు మైక్రోచిప్స్ వాడడం జరుగుతుంది. 2022, 2023 వరకు మైక్రో చిప్స్ కొరత వెంటాడవచ్చని అంచనా వేస్తున్నారు. డిసెంబర్ 2020 అమ్మకాలతో పోల్చితే 2021 డిసెంబర్ మాసంలో 3-వీలర్స్, కమర్షియల్ వాహకాలు, ఇతర వాహన ఉత్పత్తి, అమ్మకాలు పడిపోవడం గమనించారు. డిసెంబర్ 2020లో 18.6 లక్షల వాహనాలు అమ్మకం కాగా, డిసెంబర్ 2021 మాసంలో మాత్రం 15.6 లక్షలుమాత్రమే అమ్ముడయ్యాయి. గత డిసెంబర్తో పోల్చితే 2021 డిసెంబర్లో 3-వీలర్ వాహనాల అమ్మకాలు 59.5 శాతం పెరిగాయి. అదే విధంగా ట్రాక్టర్ అమ్మకాలు మాత్రం 10.3 శాతం తగ్గాయి.

ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్, మైక్రో చిప్స్ అని పిలుచుకునే సెమి కండక్టర్లు పరిశుద్ధ సిలికాన్ లేదా జెర్మేనియంలను వాడుతూ, వాహకత పెంచడానికి డోపింగ్ ప్రక్రియ ద్వారా స్వల్ప వాంఛనీయ మలినాలను కలిపి తయారు చేస్తారు. ప్రపంచ దేశాల్లో 51 శాతం చిప్స్ను థైవాన్కు చెందిన టియస్యంసి కంపెనీ మాత్రమే తయారు చేస్తున్నది. అమెరికా, చైనా, దక్షిణ కొరియా, జపాన్, నెథర్లాండ్స్ కూడా సెమికండక్టర్ల తయారీ పరిశ్రమలను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం 100 శాతం విదేశీ దిగుమతుల మీదనే ఆధారపడిన భారతంలో మైక్రోచిప్స్ తయారీని పెంచడానికి రానున్న 2-3 ఏండ్లలో కేంద్ర ప్రభుత్వం ఛ 76,000/- వేల కోట్ల నిధితో పలు రాయితీలు, ఆర్థిక చేయూతలను కల్పిస్తున్నది. టాటా గ్రూప్, మైక్రోన్, ఇస్రో, డిఆర్డిఓ, పలు అంకుర సంస్థలు భారత్లోనే చిప్స్ తయారు చేయడానికి కృషి చేస్తున్నాయి.

కారు డ్రైవర్లకు చేయూత, భద్రత వ్యవస్థలు, కెమెరాలు, జిపియస్ వ్యవస్థ, వినోద ఉపకరణాలు, అటోమెటిక్ డ్రైవింగ్ వ్యవస్థలు, ఎలక్ట్రిక్ ఉపకరణాలు, బ్యాటరీలు, డిస్ప్లే, లేజర్ డయోడ్స్, యల్ఈడీలు, ఫోటో సెల్స్, ట్రాన్సిస్టర్స్, బ్లూటూత్ లాంటి వేల ఉపకరణాలలో చిప్స్ను వాడతారు. ప్రజా రవాణాలో ప్రధాన భాగమైన పలు వాహనాల డిమాండ్, సప్లైల మధ్య అంతరానికి కారణమైన మైక్రోచిప్స్ తీవ్ర కొరతను అధిగమించడానికి ఇండియా స్వదేశీ పరిజ్ఞానాన్ని, తగు పరిశ్రమలను నెలకొల్పాలని ఆశిద్దాం.

# అమృతకాలంలో... అన్నీ వాస్తవాలేనా?

● ప్రసార మాధ్యమాల దృష్టి ఎక్కువగా రాజకీయాలపైనే ● నాలుగు రాష్ట్రాలలో పాగా వేయడంతో మంచి జోరు మీదున్న బిజెపి ● 2047 నాటికి 2వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అని కమలనాధుల ప్రచారం
● జీడీపీ మెరుపుల వెనుకనున్న మరకల్ని చూపించకపోవడం బాధాకరం
● భారత ఆర్థిక వ్యవస్థ కరిమింగిన వెలగపండు గా ఉందన్నది చేదు వాస్తవం





సి. రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి-అమరావతి

ఎన్నికల సీజన్లో ప్రజలు, ప్రసార మాధ్యమాల దృష్టి ఎక్కువగా రాజకీయాలపైననే కేంద్రీకృతం అవుతుంది. చర్చలన్నీ వాటి చుట్టూనే తిరుగుతాయి. 5 రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటినుంచీ, అంటే గత 2 నెలల నుంచి అదే జరిగింది. ఇక మరికొన్ని రాష్ట్రాలకు, అదేవిధంగా లోక్సభకు మరో 3 నెలల వ్యవధిలో ఎన్నికలు జరిగే నేపథ్యంలో.. పార్టీల గెలుపోటముల మీదనే జోరుగా చర్చలు జరుగుతున్నాయి.

మధ్యప్రదేశ్లో వరుసగా నాలుగోసారి అధికారం దక్కించుకోవడంతోపాటు రాజస్థాన్, చత్తీస్గఢ్ రాష్ట్రాలలో పాగా వేయడంతో భారతీయ జనతాపార్టీ మంచి జోరు మీద ఉంది. ఈ భారీ విజయాల అనంతరం ప్రధాని నరేంద్రమోదీ స్వరం పెరిగింది. 3వ సారి ప్రధానిని నేనే' అంటూ ఆయన ధీమాగా చెబుతున్నారు. సహజంగానే అందమైన దుస్తులలో మెరుస్తూ కనిపించే నరేంద్రమోదీ మాటల్లో, హావభావాల్లో మరింత మెరుపు కనిపిస్తోంది. భారత్ వెలిగిపోతోందని చెప్పేందుకు బీజేపీకి వత్తాసు పలికే కొన్ని పత్రికలు, ప్రసార మాధ్యమాలు దేశంలో కాంతులీనుతున్న వంతెనలను, దీపాల వెలుగుల్లో ముచ్చట గొల్పుతున్న హైవేలను చూపుతున్నాయి. 2047 నాటికి దేశం ప్రపంచంలోనే 2వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోవడం తథ్యం అని ప్రధానితోసహా బీజేపీ అగ్రనేతలు పదేపదే ప్రచారం చేస్తున్నారు.

అయితే, అందుబాటులో ఉన్న గణాంకాలను పరిశీలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ కరిమింగిన వెలగపండు మాదిరిగానే ఉందన్నది ఓ చేదు వాస్తవం. జీడీపీ మెరుపుల వెనుకనున్న మరకల్ని చూపించకపోవడం అన్నది చిరుగుల చొక్కాపైన అందమైన కోటు వేసుకోవడం లాంటిదే! ఇక, ఎన్నికలలో విజయం సాధించినవుడు అనేక ప్రతికూల అంశాలు మరుగున పడిపోతాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్య స్థితిని అంచనా వేసే కొలమానాల్లో జీడీపీ వృద్ధిరేటుకు ఇటీవలి కాలంలో పెద్దగా ప్రాధాన్యం లభించడం లేదు. ఆర్థిక విధానాలను సరళీకృతం చేశాక పెరిగిన ఆర్థిక అసమానతల నేపథ్యంలో.. ఆర్థిక వ్యవస్థ పటిష్టతను లెక్కించడానికి మూలధనవృద్ధిరేటు(రేట్ ఆఫ్క్యాపిటల్ ఫార్మేషన్), మానవాభివృద్ధి రేటు, టెక్నాలజీ ఉపయోగితరేటు, సహజవనరుల వినియోగం, మౌలిక సదుపాయాల వృద్ధి, ఉద్యోగిత పెరుగుదలలో కనిపించే వృద్ధి, విద్యాప్రమాణాల నాణ్యత, జీడీపీలో ప్రైవేటు పెట్టుబడుల నిష్పత్తి, రూపాయి పటిష్టత, తలసరి ఆహార లభ్యత, అవినీతి, సుపరిపాలన మొదలైనవి కీలకంగా మారాయి.

ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త 'శ్రీమతి ఉత్స పట్నాయక్' తాజా పుస్తకం 'ఎక్స్ప్లోరింగ్ ది పావర్టీ క్వశ్చన్'లో పేర్కొన్న దాని ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని 80% మంది కనీస స్థాయిలో ఆహార ధాన్యాలు పొందలేకపోతున్నారు. ఆక్స్ఫామ్ నివేదిక దీనిని బలపరుస్తూ 2021లో దేశవ్యాప్తంగా 84% కుటుంబాల ఆదాయం తగ్గిపోయిందని పేర్కొంది. దేశంలో పొదుపు తగ్గిన కారణంగా క్యాపిటల్ ఫార్మేషన్ మందగించింది. దేశ స్థూల ఉత్పత్తిలో ప్రైవేటు అప్పుల నిష్పత్తి బాగా పెరిగిపోయిందని, ఇందుకు కారణం బ్యాంకుల నుంచి, ఇతర ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు స్వీకరించిన వారు తిరిగి అప్పులు చెల్లించలేకపోతున్నారని బ్యాంకుల సమాఖ్య వెల్లడించింది.

గతంలో ఎన్నడూ లేని విధంగా, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కాంట్రాక్టర్లకు, సప్లయిర్లకు చేయవలసిన చెల్లింపులు నిలిచిపోవడమో లేక మితిమీరిన జాప్యం జరగడమో అవుతోంది. కొందరు కాంట్రాక్టర్లు తమకు రావాల్సిన బకాయిల చెల్లింపులపై విధిలేని పరిస్థితిలో న్యాయస్థానాల గుమ్మాలు తొక్కుతుంటే, ఇంకొందరు రుణభారం మోయలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ దుస్థితి దేశవ్యాప్తంగా ఉంది. 'మనీ ఫ్లో' లేకపోవడం వల్ల వస్తు వినిమయం బాగా తగ్గిపోయింది. ఆదాయ మార్గాలు బాగా తగ్గిపోవడంతో యువత రుణయాప్ల ఉచ్చులో చిక్కుకొని, అప్పుల ఊబిలో చిక్కుకొని పోతున్నారు. రుణయాప్లను ఉపయోగించుకొని పొందుతున్న రుణాలను పోనీ ఉపాధి కోసం ఉపయోగించుకొంటున్నారా అంటే అదీ లేదు. ఆన్లైన్ గేమ్స్ ఆడి.. పొందిన రుణాలను గంటల వ్యవధిలోనే పోగొట్టుకొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఇటీవల కేంద్రం గూగుల్ ప్లేస్టోర్ నుంచి 200 రుణయాప్లను నిషేధించడం కొట్టిపాటి ఊరట కలిగిస్తుంది.

గతంతో పోలిస్తే నేడు దేశంలో శ్రమదోపిడీ ఎక్కువైంది. దేశస్థూల ఉత్పత్తికి దోహదం చేస్తున్న కార్మిక వర్గపు ఉత్పాదకత వృద్ధి చెందింది. కర్షకులు (రైతులు) యధావిధిగా అనేక కష్టనష్టాల కోర్చి వ్యవసాయం చేస్తున్నారు. కానీ, వీరి శ్రమకు తగ్గట్టుగా వారి ఆదాయాలు పెరగలేదు. ద్రవ్యోల్బణం పెరిగి నిత్యావసరాల ధరలు రోజురోజుకి పైకి ఎగబాకుతున్నాయి. దీనివల్ల మెజార్టీ ప్రజలు కనీస పోషక విలువలు ఉండే ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే వారికి సగటున 2200 కేలరీలు; గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి 2100 కేలరీల ఆహారం అవసరం కాగా, ప్రస్థుతం సగటున 1500 కేలరీలు అందించే ఆహారాన్నే 70% మంది భారతీయులు పొందగలుగుతున్నారు. ముఖ్యంగా దేశంలో పేద వర్గాలకు చెందిన అత్యధిక శాతం మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తగినంత అందకపోవడం అన్నది దేశాన్ని తలదించుకొనేలా చేస్తోంది. పుష్టికరమైన ఆహారం అందక భారతదేశంలో ఏటా 17 లక్షల మంది మరణిస్తున్నారన్నది ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యుఎన్ఎపి వెల్లడించింది.

ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో 2015లో 188 దేశాల్లో భారత్కు లభించిన స్థానం 130 కాగా, 2021-22లో 191 దేశాల్లో 132వ స్థానం దక్కించుకొంది. అంటే ఆరేడేళ్లల్లో దేశ ప్రజల జీవితాల్లో ఏమాత్రం మెరుగుదల కనపడలేదని అంతర్జాతీయ సమాజం గుర్తిస్తోంటే, ఆశ్చర్యకరంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ.. భారతదేశం 2022లో అమృత్కాల్ (అమృతకాలం)లోకి ప్రవేశించినట్లు పదేపదే చెబుతున్నారు. అందుకు ఆయన చూపుతున్న ఉదాహరణ భారత ఆర్థిక వ్యవస్థ యునైటెడ్ కింగ్ డమ్ (యుకె)ను దాటిపోవడం. అమృతకాలం నుంచి, అంటే 2022 నుంచి 2047 వరకు అంటే, మరో పాతికేళ్లల్లో మనం చైనాను వెనక్కు నెట్టేస్తామట. ప్రధాని నరేంద్రమోదీ మనల్ని నమ్మమంటున్నారు. నిజానికి, 2047 నాటికి లేదా 2027 నాటికి 'చైనా' స్థానం ఎక్కడకు వెళుతుంది? భారత్-చైనాల మధ్యనున్న ఆర్థిక అంతరం సామాన్యమైనదేమీ కాదు. క్రితం యేడాది ప్రపంచబ్యాంకు నివేదినే ప్రామాణికంగా తీసుకొంటే భారత్ చైనా కంటే 6 రెట్లు వెనుకబడి ఉంది. బెర్ స్టీన్ సంస్థ తాజా నివేదిక ప్రకారం స్థూల వాణిజ్య, ఆర్థిక కొలమానాల ప్రకారం చైనా కంటే భారత్ దశాబ్దంన్నర కాలం వెనుకబడి ఉంది. చైనాకున్నన్ని పేటెంట్లు, ఎగుమతులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో భారత్కు పోలిక ఎక్కడ? ఒక అమెరికన్ డాలర్ భారత్ కరెన్సీకి 82 రూపాయలు. అదే 7 యువాన్లు (చైనా కరెన్సీ) పెడితే ఒక అమెరికా డాలరు. ఈ లెక్కన అంతర్జాతీయ ద్రవ్య విపణిలో చైనా కరెన్సీ ఎంత బలంగా ఉందీ, రూపాయి ఎంత బలహీనంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో చైనాకు భారత్ దరిదావుల్లో లేదు. కారణాలు ఏవైనా నేడు చైనా దాదావు 62 దేశాలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో.. భారత్కు చైనాకు పోలిక తేవడం దేనికి? 2047లో చైనాను వెనక్కు నెట్టేయడం ఎలా సాధ్యం? భారత్ ఆర్థికంగా వురోగమిస్తుంటే, చైనా చేష్టలుడిగి చూస్తుందా? ఎన్నికలలో ఓట్లు పొందడానికి, విజయం సాధించడానికి రాజకీయ పార్టీలు ఆకర్షణీయమైన నినాదాలు ఇవ్వడాన్ని అర్థం చేసుకోవచ్చుగానీ వాస్తవాలను మరుగునపర్చి ప్రజల్ని మభ్యపెట్టడం దేనికి?

ఇక, దేశ కీలక రంగాలకు చెందిన ఆడిట్ రిపోర్టులను తయారుచేసి పార్లమెంట్కు సమర్పించేందుకు ఏర్పాటయిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సిఏజీ)ను క్రమంగా నిర్వీర్యం చేసే బాధ్యతను కూడా ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిందా? అనే అనుమానం కూడా కలుగుతోంది. ఎందుకంటే, ఏటా 40 రంగాల ఆడిట్ రిపోర్టులు పార్లమెంట్కు సమర్పించే సిఏజీ.. గత 4 ఏళ్లుగా సగటున 22 నివేదికలు మాత్రమే పార్లమెంట్కు సమర్పిస్తోంది. సిఏజీ అన్నది రాజ్యాంగ వ్యవస్థ... ఇండియన్ ఆడిట్ అండ్ ఎకౌంట్స్ డిపార్ట్మెంట్కు నేతృత్వం వహిస్తుంది. అయితే, దీనికి కేటాయించే బడ్జెట్ను 58 శాతం మేర తగ్గించేశారు. తగినంత మంది సిబ్బందిని భర్తీ చేయడం లేదు. ఒకవైపు యూనియన్ బడ్జెట్ పరిణామం ప్రతియేటా పెరుగుతుంటే సిఏజీ కి అరకొర నిధులు కేటాయించడం అంటే - కీలక రంగాలలో ఏమి జరుగుతున్నదో ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం లేదని పాలకులు భావించడమే! రక్షణ రంగం వివరాలను పబ్లిక్ డొమైన్లో ఉంచడం మంచిది కాదని అధికార బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనకేసుకురావడాన్ని అర్థం చేసుకోవచ్చు గానీ.. ఆర్థికంతోపాటు ఇతర కీలక రంగాలలో ఏమి జరుగుతున్నదో ప్రజలకు తెలియకపోతే ఎలా? వాస్తవాలు తెలుసుకోకుండా, అధికారంలో ఉన్నవారు ఏది చెబితే దానిని నమ్మాలా? దేశం అమృతకాలంలోకి ప్రవేశించిదని సంబరాలు జరుపుకోవాలా?

# రక్తపాతం ఆగాలి, యుద్ధం ముగియాలి

● బెలోగోరోడ్ దాడులపై రష్యా అత్యవసర సమావేశం ● దాడిలో కనీసం 18 మంది పౌరులు మరణించారని నివేదిక ● నిషేధిత క్లస్టర్ ఆయుధాలతో పాటు వాంపిర్ క్షిపణుల వాడకం
● దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించినట్లలేనన్న సమితి
● యుద్ధభూమిలో రష్యన్ దళాల పాత్ర ప్రశంసనీయమన్న పుతిన్



జనక మోహన రావు దుంగ
8247045230

ఐక్యరాజ్య సమితి వార్తా కథనం ప్రకారం రష్యాలోని బెల్గోరోడ్లో జరిగిన దాడులపై భద్రతా మండలి డిసెంబర్ 7 న అత్యవసర సమావేశం నిర్వహించింది. ఉక్రెయిన్ పట్టణాలు మరియు నగరాలపై రష్యా పెద్ద ఎత్తున దాడులకు పాల్పడిన తరువాత కౌన్సిల్ ఉక్రెయిన్పై సమావేశాన్ని ఏర్పాటు చేసిన 24 గంటలలోపే ఈ అత్యవసర సమావేశం జరపడం గమనించదగ్గ విషయం . శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భద్రతా మండలి అత్యవసర సమావేశంలో యు.యన్ రాజకీయ వ్యవహారాల సీనియర్ అధికారి ఉక్రేనియన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న రష్యన్ నగరం బెల్గోరోడ్పై దాడులను ఖండించారు. ఉక్రేనియన్ సరిహద్దుకు ఉత్తరాన 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న బెల్గోరోడ్ 3,00,000 కంటే ఎక్కువ మంది నివసించే ప్రదేశం. బెలోగోరోడ్పై దాడులు జరగడంతో రష్యా అత్యవసర సమావేశానికి పిలువునిచ్చింది. తాజా పరిణామాలపై యు.యన్ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ అండ్ పీస్ బిల్డింగ్ అఫైర్స్ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఖలీద్ ఖియారీ కౌన్సిల్కు వివరిస్తూ బెల్గోరోడ్పై జరిగిన దాడిలో కనీసం 18 మంది పౌరులు మరణించారని మరియు 100 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. బెల్గోరోడ్ సిటీ సెంటర్లోని ప్రదేశాలపై జరిగిన దాడులలో ప్రాంతీయ ప్రభుత్వ కార్యాలయం మరియు బెల్గోరోడ్ స్టేట్ యూనివర్సిటీకి చెందిన మెడికల్ కాలేజీతో సహా పౌర మౌలిక సదుపాయాలకు నష్టం కలిగించాయని, ఉక్రెయిన్ మరియు రష్యన్ ఫెడరేషన్లో నగరాలు, పట్టణాలు మరియు గ్రామాలపై జరిగిన అన్ని దాడులను నిస్సందేహంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడులు రష్యన్ ఫెడరేషన్పై జరిగిన అత్యంత ఘోరమైన సరిహద్దు దాడుల్లో ఒకటిగా నివేదించబడ్డాయని, పౌరులు మరియు పౌర మౌలిక సదుపాయాలపై దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించినట్లలేనని ఇవి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని మరియు ఇప్పుడే ముగియాలని ఆకాంక్షించారు. రష్యాలోని బ్రయాన్స్క్, ఓరియోల్, కుర్స్క్ మరియు మాస్కో ప్రాంతాల్లో రాత్రపూట ఉక్రేనియన్ డ్రోన్ దాడులను రష్యా సైనిక అధికారులు మండలికి నివేదించారు. రష్యా ఎప్పటికీ వెనక్కి తగ్గదు అని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదివారం తన నూతన సంవత్సర ప్రసంగంలో అన్నారు.

తన ప్రసంగంలో, పుతిన్ ఉక్రెయిన్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించకుండా యుద్ధభూమిలో రష్యన్ దళాలను ప్రశంసించారు.అదే విధంగా ఉక్రేనియన్లోని ఖర్సన్ ప్రాంతం లక్ష్యంగా రష్యన్ డ్రోన్ దాడులు జరిపాయని ఉక్రెయిన్ అధికారులు కూడా నివేదించారు. యుద్ధం కొనసాగుతున్నందున మరింత మంది ఉక్రేనియన్ మరియు రష్యన్ పౌరులు చంపబడటం మరియు గాయపడటం చూస్తాము అని ఖియారీ చెప్పాడు. పౌరుల రక్షణ ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలి. రష్యా రాయబారి వాసిలీ నెబెంజియా మాట్లాడుతూ బెల్గోరోడ్ నగర కేంద్రం క్షిపణులు మరియు నిషేధిత క్లస్టర్ ఆయుధాలతో పాటు చెక్-ఉత్పత్తి చేసిన వాంపిర్ క్షిపణులను ఉపయోగించి దాడులు చేసిందని ,లక్ష్యాలలో క్రీడా కేంద్రం, ఐస్ స్కేటింగ్ రింక్ మరియు విశ్వవిద్యాలయం ఉన్నాయని, ఇది ఉద్దేశ్యపూర్వక చర్య అని చెప్పారు. పౌరులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడులను కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. పాఠశాలలు పిల్లలకు సురక్షిత స్థావరాలుగా ఉండాలని, పౌరులు రక్షించబడాలి మరియు పౌర వస్తువులు దాడులకు లక్ష్యంగా ఉండకూడదని యూఏఈ డిప్యూటీ అంబాసిడర్ మహమ్మద్ ఇస్సా అబుషాహబ్ అన్నారు. యునైటెడ్ కింగ్డమ్ ప్రతినిధి థామస్ పాట్రిక్ ఫిప్స్ మాట్లాడుతూ , ఉక్రేనియన్ నగరాలు మరియు పట్టణాలపై రష్యా దాడులపై శుక్రవారం నాటి కౌన్సిల్ సమావేశానికి సమానత్వం పొందడానికి రష్యా ప్రయత్నిస్తోందని చెప్పారు. అయితే, రష్యా ఈ యుద్ధాన్ని ప్రారంభించింది మరియు దానిని ముగించగలదు అని అతను చెప్పాడు. దీనిని మండలిలో చాలా మంది వక్తలు అంగీకరిస్తూ ఉక్రేనియన్ భూభాగం నుండి వైదొలగాలని మరియు శత్రుత్వాలను ముగించాలని రష్యాకు పిలువునిచ్చారు. యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి జాన్ కెల్లీ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి చార్టర్ను ఉల్లంఘించి, ఈ యుద్ధాన్ని ప్రారంభించడంలో రష్యా మాత్రమే బాధ్యత వహిస్తుందని అన్నారు. రష్యా పట్టుదలతో ఉన్నంత కాలం, యుక్రెయిన్కు తమను తాము రక్షించుకునే హక్కులో అమెరికా మద్దతు ఇస్తుంది, మరియు ప్రతి సంఘర్షణలో అన్ని వైపులా ఉన్న పౌరులందరి రక్షణ కోసం యుద్ధాన్ని వెంటనే ముగించాలని రష్యాను కోరారు. ఉక్రెయిన్లో సుదీర్ఘమైన సంక్షోభం గురించి చైనా ప్రతినిధి గెంగ్ షువాంగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వివాదంలో విజేతలు ఎవరూ లేరు, అని ఆయన అన్నారు, శాంతియుత పరిష్కారం కోసం పని చేయడానికి చైనా సుముఖతను పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ ప్రతినిధి సెర్హీ డ్వోర్నిక్ మాట్లాడుతూ, తమ దేశం శుక్రవారం నాటి భయంకరమైన దాడుల నుండి ఇంకా కోలుకుంటోందని , కేవలం గంటల క్రితం, రష్యా మళ్లీ ఖార్కివ్ను యస్ 300 క్షిపణులతో భయపెట్టిందని, వాటిలో డ్నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంలోని డ్నిప్రో, నికోపోల్ మరియు వైషెతరసివ్కా, ఖార్కివ్ ప్రాంతంలోని ఖార్కివ్, వోవ్చాన్స్క్, కుప్యాన్స్క్ మరియు వెలికా ష్పకివ్కా మరియు ఖేర్సన్ ప్రాంతంలో ఆంటోనివ్కా మరియు టోమినా బాల్కా ఉన్నాయని అన్నారు. భద్రతా మండలి నిన్న సమావేశమైంది, ఈ రోజు మళ్లీ సమావేశమవుతోంది, మరియు మీరు రేపు, రేపు మరుసటి రోజు సమావేశానికి సిద్ధంగా ఉండాలి, ఎందుకంటే ఈ యుద్ధం ఉన్నంత కాలం, మరణం మరియు బాధల సంఖ్య పెరుగుతూనే ఉంటుందని ఇలా ....ఉక్రెయిన్పై రష్యా యుద్ధం కొనసాగే ప్రతి రోజు సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఉక్రెయిన్ వివాదాస్పద క్లస్టర్ బాంబులను దాడుల్లో ఉపయోగించిందని మాస్కో ఆరోపించింది, దీని వల్ల కనీసం 21 మంది మరణించారు మరియు డజన్ల కొద్దీ గాయపడ్డారు.దాడి శిక్షించబడదు అని రష్యా పేర్కొంది. భద్రతా మండలి సమావేశంలో, రష్యా దౌత్యవేత్త వాసిలీ నెబెంజియా ఉక్రెయిన్ క్రీడా కేంద్రం, ఐస్ రింక్ మరియు విశ్వవిద్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. అనేక నగరాలపై రష్యా క్షిపణి దాడులతో కనీసం 40 మంది మరణించారని ఉక్రెయిన్ చెప్పిన ఒక రోజు తర్వాత బెల్గోరోడ్ దాడి జరిగింది.

భద్రతా మండలి నిన్న సమావేశమైంది మరియు ఈరోజు మళ్లీ సమావేశమవుతోంది, మరియు రేపు, రేపు మరుసటి రోజు - ఉక్రెయిన్పై రష్యా యుద్ధం కొనసాగే ప్రతి రోజూ మీరు సమావేశానికి సిద్ధంగా ఉండాలి అని ఉక్రెయిన్ ప్రతినిధి సెర్హి డ్వోర్నిక్ చెప్పారు.ఎందుకంటే, క్రెమ్లిన్ నియంత ప్రారంభించిన ఈ యుద్ధం ఉన్నంత కాలం, మరణాలు మరియు బాధల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది, అన్నారాయన. ఫ్రెంచ్ రాయబారి నికోలస్ డి రివియర్ ఉక్రేనియన్ గడ్డపై రష్యా దళాలు లేకుంటే, మేము ఈ మధ్యాహ్నం ఇక్కడ ఉండలేము అని చెప్పారుఇంకా రష్యా రక్తపాత యుద్ధం ముగిసిన తర్వాత, ఐరోపాలో ఇకపై మానవ బాధలు ఉండవు, పౌర మరణాలు ఉండవు మరియు ఈ అంశంపై తదుపరి భద్రతా మండలి సమావేశాలకు ఎటువంటి కారణం ఉండదని అతను చెప్పాడు. పోరాటం మరియు రక్తపాతం ఆగిపోవాలి, యుద్ధం ముగియాలి.

# దివికేగిన సాకర్ సమున్నత శిఖరం, ద కింగ్ పీలే!

అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడా చరిత్రలో తన కంటూ ఒక గొప్ప చరిత్రను లిఖించుకున్న సాకర్ సమున్నత శిఖరం, ద కింగ్, దిగ్గజ్జ ఆటగాడు పీలే ఇకలేరు. ఒకటి కాదు రెండు సార్లు కాదు మూడుసార్లు దిగ్విజయంగా ' పిఫా ' ప్రపంచ కప్ ను ( 1958,1962,1970) సగర్వంగా తన మాతృాఎదేశం అయిన బ్రెజిల్ కు అందించి సాటిలేని మేటి ఆటగాడుగా అవతరించిన ఈ అల్ టైం సాకర్ సూపర్ స్టార్ పీలే(82) పెద్ద పేగు క్యాన్సర్ తో గత ఏడాది కాలంగా పోరాడుతూ దురదృాఎష్టవశాత్తు కోలుకోలేక గురువారం రాత్ర సావో పాలోలోని అల్బర్ట్ ఐన్ స్టీన్ హాస్పిటల్ లో మృాఎత్యుఒడిలోకి చేరుకోవడం అనేది ప్రపంచ సాకర్ రంగానికి తీరనిలోటు. పైగా ఈ దుర్వార్త విశ్వవ్యాప్తంగా సాకర్ క్రీడను విపరీతంగా, ప్రాణప్రదంగా ప్రేమించే ఆశేష క్రీడాభిమానులకు తీవ్ర దిగ్భ్రాంతిని,ఆవేదనను కలిగించే విషయం. ముఖ్యంగా 14 ప్రపంచకప్ మ్యాచుల్లో 12 గోల్స్ చేసిన, మూడు ప్రపంచ కప్ ల విజేత జట్టులో భాగమైన ఏకైక ఫుట్ బాలర్ గా విశేష కీర్తి గడించిన, అసాధారణ ఫీట్ ను తన సొంతం చేసుకున్న ఒక అత్యంత ప్రతిభావంతమైన ఆటగాడు ఈ పీలే. ఫుట్ బాల్ క్రీడను అత్యంత ప్రాణప్రదంగా భావించే పీలే మైదానంలో పాదరసం లా కదులుతూ గోల్ చేస్తే లోకమే దాసోహం, ఇక అభిమానులకు పండుగే. ఇక ఆటలో భాగంగా అతను డ్రిబ్లింగ్ చేస్తే ప్రత్యర్థి జట్టు హడలిపోవాల్సిందే, అటాకింగ్ కు దిగితే చేతులెత్తేయాల్సిందే, ఫార్వర్డ్ ఆటగాడిగా అతని విన్యాసాలకు ఫుట్ బాల్ ప్రియులు సలాం కొట్టాల్సిందే. పీలే లాంటి మెరిక లాంటి, సాక్షాత్తు కోహినూర్ వజ్రం తో సమానమైన ఇలాంటి గొప్ప ఆటగాడు లభించినందుకు బ్రెజిల్ దేశం ఎంతో అదృాఎష్టం చేసుకుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అదే విధంగా మైదానంలో పీలే చేసిన విన్యాసాలు అన్నీ ఇన్నీ కావు బంతి మైదానంలో పారాడితే కాళ్ళతో డ్రిబ్లింగ్, గాల్లో ఉంటే ఛాతి తో కంట్రోల్, గోల్ పోస్ట్ వద్ద ఎగిరొస్తే హెడర్, కింద నుంచి పాస్ అయితే చక్కని కిక్ షాట్. తనకు దేవుడు ప్రసాదించిన వరం లాంటి సాకర్ క్రీడలో ఆరితేరి పోయిన పీలే మైదానంలో బంతి ఎటు నుంచి వచ్చిన, తన చుట్టూ అడుగడుగునా ప్రత్యర్థులు మాటు వేసిన, డిఫెండర్లు గోడ కట్టిన, గోల్ కీపర్ కంచెలా నిలుచున్న పీలే ఖచ్చితమైన రక్షిత షాట్ ను ఎవరూ అడ్డుకోలేరు. అంతటి మంత్రముగ్ధమైన ప్రదర్శనతో, ప్రత్యర్థి శిబిరాన్ని ఆందోళనకు, గందరగోళానికి గురిచేసే ఆటతీరుతో గోల్స్ కొట్టే నైపుణ్యం ఒక్క పీలేకే సాధ్యం. అంతగా తనకే సాధ్యమైన ఊహకు అందని ఆటతీరు తో యావత్ ఫుట్ బాల్ ప్రపంచాన్నే తన వైపు త్రిప్పుకున్న ఈ సాకర్ క్రీడా మాంత్రికుడు అయిన పీలే లాంటి ఆటగాడి స్థానాన్ని భర్తీ చేయడం అంటే బ్రెజిల్ దేశానికి అనుకున్నంత అషామాషి వ్యవహారం కాదు. అదేవిధంగా ఈ బ్రెజిల్ అల్ టైం గ్రేట్ ప్లేయర్ మన భారత్ లో సైతం మూడు పర్యాయలు పర్యటించడం ఒక గొప్ప విశేషమే మరీ.

ఏదిఏమైన తన అమూల్యమైన సుదీర్ఘ కెరీర్ లో ( 1954 నుంచి 1977 వరకు ) అన్ని అధికారిక, అనధికారిక ఫ్రెండ్లీ మ్యాచ్ లు కలిపి మొత్తం 1363 మ్యాచుల్లో 1283 గోల్స్ సాధించాడు అంటే పీలే సత్తా, సామర్థ్యం ఏమిటో మనకు ఇట్టే చాలా స్పష్టంగా బోధపడుతుంది. ఏమైనా ఒక్క ఫుడ్ బాల్ ఆటగాడి గానే కాకుండా డాక్యుమెంటరీ నటుడిగా,1994 లో యునెస్కో గుడ్ విల్ అంబాసిడర్ గా, బ్రెజిల్ దేశ క్రీడల మంత్రిగా సైతం



అత్యంత సమర్థవంతంగా నిధులు నిర్వర్తించిన ఈ యావత్ ప్రపంచమే గర్వించదగ్గ ఈ మేటి ప్లేయర్ పీలే 1997 లో క్విన్ ఎలిజబెత్ - 2 చేతుల మీదుగా ' నైట్ వుడ్ ' ను సైతం అందుకున్నాడు అంటే పీలే ఏ స్థాయిలో తన జీవితానికి నిజమైన ఒక గొప్ప సార్థకత చేకూర్చుకున్నారో ఇట్టే మనం ఒక అంచనాకు రావొచ్చు. అదేవిధంగా ఈ విషాద,ప్రత్యేక సమయాన ఆ మహోన్నత సాకర్, దిగ్గజ్జ ఆటగాడైన పీలే కు యావత్ ఫుట్ బాల్ ప్రేమికులం అయిన ప్రతి ఒక్కరూ చాలా ఘనంగా, గొప్పగా ఆయన పార్థివ శరీరానికి నివాళులు అర్పించాల్సిన సమయం ఇదే. జయ జయహో, అమర్ రహే యావత్ సాకర్ ప్రపంచం మెచ్చిన మేరుగరణధీరుడు, సాకర్ ఆట శిఖరం పీలే!

- బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## తొలి రోజున.. మార్కెట్లకు స్వల్ప లాభాలు

ముంబయి: నూతన సంవత్సరం తొలి రోజున దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. మార్కెట్లను ప్రభావితం చేసే అంతర్జాతీయ సంకేతాలు పెద్దగా లేకపోవడం, దేశీయంగా మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో నేటి ట్రేడింగ్‌లో సూచీలు ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. ఈ ఉదయం 72,218 వద్ద నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఒక దశలో 72,031 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త తేరుకున్న సూచీ 72,561 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. అయితే, మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో తీవ్ర ఒత్తిడికి గురైన సెన్సెక్స్ చివరకు 31.68 పాయింట్ల లాభంతో 71,271.94 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 21,680 - 21,834 మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 10.50 పాయింట్ల స్వల్ప లాభంతో 21,741.90 వద్ద స్థిరపడింది.




# 100కె అమెజాన్
# డిజిటలైజేషన్ పండుగ బొనాంజా




ఆన్‌లైన్ రిటైల్ రంగం వచ్చే ఐదేళ్లలో 350 బిలియన్ల డాలర్లకు చేరుకోనుంది. దీనికి విస్తృతమైన స్మార్ట్‌ఫోన్ పరిధి, డిజిటల్ స్వీకరణ, డిజిటల్ ఇండియా, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి వంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఊతం ఇవ్వనున్నాయి. ఫోరమ్ ఫర్ ఇంటర్‌నెట్ రిటైలర్స్, సెల్లర్స్, ట్రేడర్స్ ఇండియా, ఇండియా ఎస్ఎంఇ ఫోరమ్‌లో ఒక భాగం కాగా, 2023లో పండుగ సీజన్లో ఇ-కామర్స్ ప్రభావంపై ఇటీవలి నిర్వహించిన అధ్యయన నివేదిక నుంచి సంవత్సరాంత ఫలితాలను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఈ అధ్యయనానికి 32,000 మంది స్పందించగా, ఆన్‌లైన్ రిటైల్‌లో గణనీయమైన వృాఎద్ధి ఉందని నివేదిక తేటతెల్లం చేసింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫాతరాలు చిన్న, మధ్యతరగతి సంస్థలు విక్రయాలకు ప్రాధాన్యత కలిగిన ఎంపికలుగా నిలిచాయి. దాదాపు 80% మంది విక్రేతలు ఆన్‌లైన్, ఇ-కామర్స్ అమ్మకాల నుంచి తమ ఆదాయాలను గడించుకున్నారు. ఇందులో 60% మంది తమ విక్రయాలను రెట్టింపు చేసుకోగా, 90% మంది ఆన్‌లైన్ విక్రయాలలో ఏడాది నుంచి ఏడాదికి పోల్చితే కనీసం 30% వృద్ధి నమోదు చేసుకున్నారు. వ్యూహంలో ఈ మార్పు వ్యక్తిగత వ్యాపారాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, మొత్తం పర్యావరణ వ్యవస్థపై క్యాస్కేడింగ్ ప్రభావాన్ని కలిగి ఉంది. ఇది పెరిగిన ఇన్వెంటరీ, కొత్త ఉత్పత్తుల విడుదల, ప్రకటనల ఖర్చు పెంచడంతో సాధ్యమైంది. పండుగ సీజన్ తయారీ చిన్న, మధ్యతరహా సంస్థల బుల్లిష్ విధానాన్ని ప్రదర్శించింది. సగానికిపైగా ఇన్వెంటరీని నిల్వ చేయడం, మూడవ వంతు కొత్త ఉత్పత్తులను విడుదల చేయడం, పావు వంతు వారి ప్రకటనల ఖర్చులను పెంచడంలో కనిపించింది. అధిక విక్రయాల పరిమాణం (86%), విస్తృత కస్టమర్ రీచ్ (82%), ఎలివేటెడ్ బ్రాండ్ గుర్తింపు (44%) మొదటి మూడు కారణాలని పేర్కొంటూ, అందించిన ప్రయోజనాలతో విక్రేతలు ఇ-కామర్స్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను గుర్తించారు. ఇ-కామర్స్ పర్యావరణ వ్యవస్థలో ట్రస్ట్ ఒక మూలస్తంభంగా ఉంది. విస్తృత కస్టమర్ రీచ్ (100%), కంపెనీ ప్రతిష్ఠ (99%), బలమైన విక్రేత పర్యావరణ వ్యవస్థ (95%) ఇ-కామర్స్ వెబ్‌సైట్లపై విక్రేత నమ్మకాన్ని పెంచేందుకు మొదటి మూడు కారణాలని నివేదికలో పేర్కొన్నారు.

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఛానెళ్లను సజావుగా ఏకీకృతం చేస్తూ ఓమ్ని-ఛానల్ వ్యూహాన్ని అవలంబిస్తున్న చిన్న, మధ్యతరహా సంస్థలు పండుగ సీజన్ విజయగాథగా ఉద్భవించాయి. భారతదేశంలో ఎస్ఎంఇ ఫోరమ్ అధ్యక్షుడు, ఫోరమ్ ఫర్ ఇంటర్నెట్ రిటైలర్స్, సెల్లర్స్, ట్రేడర్స్ ఇండియా ట్రస్టీ, ప్రెసిడెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఈ అసాధారణమైన వృద్ధి యుగంలో, భారతదేశ ఆర్థిక ల్యాండ్‌స్కేప్ భవిష్యత్తును రూపొందించడంలో ఆవిష్కరణ మరియు నియంత్రణల మధ్య సమన్వయం చాలా కీలకం. ఇ-కామర్స్ పరివర్తన శక్తిని పెంచుతూ చిన్న, మధ్యతరహా సంస్థలు మనుగడ సాగించడమే కాకుండా వృద్ధి చెందుతుందని మేము ఊహించాము. మెజారిటీ చిన్న, మధ్యతరహా సంస్థలు తమ ఆన్‌లైన్ అమ్మకాలలో ఏడాదికి 30% వృద్ధిని నమోదు చేస్తూ, వ్యాపారాన్ని నిర్వహించే విధానంలో ఒక నమూనా మార్పును సూచిస్తున్నాయి. ఈ ఏడాది అంచనా వేయబడిన రూ 90,000 కోట్ల నుంచి, 2024లో పండుగ విక్రయాలు రూ.100కె కోట్లకు మించి పెరుగుతాయని మేము అంచనా వేస్తున్నాము. మేము ఈ సంస్థలను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిటైల్‌ను సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా శ్రేయస్సు పథం వైపు నడిపించడాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు.




## 2023లో యొటా కిర్లోస్కర్ మోటార్ 2,33,346 యూనిట్ల విక్రయం

బెంగుళూరు : టొయోటా కిర్లోస్కర్ మోటార్ , 2023లో 2023లో 2,33,346 యూనిట్ల ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుని, సంవత్సరాంత హోల్‌సేల్ గణాంకాలతో మరో అద్భుతమైన మైలురాయిని సాధించింది, ఇది సంవత్సరానికి 46% వృద్ధిని సూచిస్తుంది. ఈ మొత్తంలో దేశీయ విక్రయాలు 221,356 యూనిట్లు కాగా, ఎగుమతులు 11,984 యూనిట్లు. 2022లో, కంపెనీ మొత్తం 160,364 యూనిట్లను (దేశీయ మార్కెట్) విక్రయించింది. టొయోటా కిర్లోస్కర్ మోటార్‌లో సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ, 2023 సంవత్సరం టొయోటా కిర్లోస్కర్ మోటార్‌కి అద్భుతమైనది, అమ్మకాల పరిమాణం మరియు అనేక కస్టమర్ స్నేహపూర్వక కార్యక్రమాలను విడుదల చేయడం వంటి వాటిలో బలమైన విక్రయాల ఊపందుకోవడం గురించి వ్యాఖ్యానించింది. కస్టమర్ యాజమాన్య అనుభవాన్ని పెంపొందించడం ద్వారా అందరికీ మాస్ హ్యాపీనెస్ అందించడం కోసం 5 సంవత్సరాల పాటు కాంప్లిమెంటరీ రోడ్‌సైడ్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్. మా వాహనాలపై వారి ప్రేమ, నమ్మకాన్ని చూపినందుకు మా కస్టమర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## పెట్టుబడులకు జిక్లౌడ్ ప్రైవేట్ లిమిటెడ్ రెడీ

హైదరాబాద్ : ప్రముఖ స్వదేశీ ఇంటిగ్రేటెడ్ ఐటి సొల్యూషన్స్ కంపెనీ అయిన ఎస్కొనెట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (కంపెనీ) ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ని దాఖలు చేసింది. సంస్థ యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్లో 33,60,000 ఈక్విటీ షేర్ల తాజా జారీ ఉంటుంది, ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 10. స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా ఉండగా కార్పొరేట్ క్యాపిటల్ వెంచర్స్ ఇష్యూ కోసం బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా నియమించబడింది. న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న కంపెనీ డేటా స్టోరేజ్, నెట్‌వర్క్‌లు, సెక్యూరిటీ, వర్చువలైజేషన్, డేటా ప్రొటెక్షన్‌తో సహా ఎస్ఎంఈలు, పెద్ద సంస్థలు, తపబ్లిక్ సెక్టార్ క్లయింట్లకు సమగ్ర శ్రేణి ఐటి సొల్యూషన్లను అందించడమే కాకుండా, అధిక-పనితీరు గల సూపర్ కంప్యూటర్లు, డేటా సర్వర్లు, వర్క్‌స్టేషన్లను తయారు చేస్తుంది. భారతీయ మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను గుర్తించి, మేక్ ఇన్ ఇండియా చొరవ ద్వారా హై-ఎండ్ సర్వర్లు, వర్క్‌స్టేషన్లు, స్టోరేజ్ సిస్టమ్‌లలో ప్రత్యేకత కలిగిన ఎస్కోనెట్ తన బ్రాండ్ హెక్సాడేటాను పరిచయం చేసింది. ఇంకా నిబీడిమయాతో ఎస్కొనెట్ యొక్క వ్యూహాత్మక సహకారం కృత్రిమ మేధస్సు విశేషమైన వృద్ధిని సాధించింది, వారి సర్వర్లు మరియు వర్క్‌స్టేసన్లను మెరుగుపరుస్తుంది. ఈ విషయంపై పునఃసృష్టించబడిన ఏకీకృత ఆర్థిక నివేదికల ప్రకారం, ఎస్కోనెట్ రూ. బలమైన ఆదాయాన్ని సాధించింది. 71.46 కోట్లు, లాభం రూ. సెప్టెంబర్ 30, 2023తో ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో రూ. 3.05 కోట్ల ఆదాయంతో పోలిస్తే రూ. 96.90 కోట్లు, లాభం రూ 2022-23 ఆర్థిక ఏడాదిలో 3.18 కోట్లు. గత మూడేళ్లలో కంపెనీ ఆదాయంలో గణనీయమైన భాగం ప్రభుత్వ ప్రాజెక్టుల నుంచి సమకూరింది.

## సమాజాన్ని మార్చాలంటే పుస్తక పఠనం అత్యావశ్యకం

### ఆంధ్ర ప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్‌పి సిసోడియా

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : సమాజ గతిని మార్చాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమని ఆంధ్ర ప్రదేశ్ మానవ వనరుల అభివృాఎద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్ పి సిసోడియా అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవంలో అయిదో రోజు సోమవారం పుస్తకప్రియుల పాదయాత్ర నిర్వహించారు. సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల వద్ద పాదయాత్రకు ఆర్ పీ సిసోడియా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ప్రముఖ విద్యావేత్త పరిమిగారు పాదయాత్రకు నాయకత్వం వహించారు. పాదయాత్ర 5నంబరు రోడ్డు మీదుగా పుస్తకమహోత్సవ ప్రాంగణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఎన్ని రకాల మాధ్యమాలు వచ్చినా పుస్తకాన్ని మించిన శక్తి దేనికీ లేదన్నారు. పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవడం ద్వారా పిల్లలు తమ జీవితాలను తాము కోరుకున్నట్లు మలచుకోవాలని సూచించారు. పాదయాత్ర అనంతరం కేతువిశ్వనాథరెడ్డి సాహితీవేదికపై నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మైనారిటీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సమాజాన్ని మార్చాలంటే పుస్తకాలు చదవాలన్నారు. ప్రతి వ్యక్తికీ సమాజంపై తనదైన ముద్రవేయాలనీ, మంచి మార్పులు తేవాలనీ ఉంటుందన్నారు. కానీ ఆ ఆకాంక్షలను నిజం చేసుకోవాలంటే కావాల్సిన అవగాహన, మార్గదర్శనం మంచి పుస్తకాలలోనే లభిస్తాయన్నారు. తాను ఐఏయస్ అధికారి కావడానికి పుస్తకాలు చదివే అలవాటుండమే కారణమన్నారు. సభలో పాల్గొన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ పుస్తకం ఉన్న ఇల్లు విద్యాభివృాఎద్ధులకు నిలయమన్నారు. పిల్లలకూ పుస్తకాలకూ ఉన్న అనుబంధం మార్కులకూ, హోంవర్కులకూ పరిమితం చేయకూడదన్నారు. పుస్తకం జ్ఞానానికి ప్రధాన మాధ్యమంగా కొనసాగాల్సిన అవసరం ఉందనీ, సమాజంలో బాధ్యత కల వారందరూ ఈ అంశాన్ని పట్టించుకోవాలన్నారు. జాషువా, శ్రీశ్రీలాంటి కవుల రచనలు, మహాత్మాగాంధీ, అంబేద్కర్ లాంటి మహాపురుషుల జీవితాలను అధ్యయనం చేయాలన్నారు. విద్యావేత్త పరిమి మాట్లాడుతూ కనీసం ప్రాథమిక పాఠశాల స్థాయి వరకూ అయినా మాతృాఎభాషలో చదువుకునే అవకాశం లేకపోవడం తెలుగు పిల్లల దురదృాఎష్టమన్నారు. పుస్తకమహోత్సవం వల్ల పిల్లలకు పుస్తకాలతో అనుబంధం పెంచుకునే అవకాశం లభిస్తోందన్నారు. నిర్విరామంగా పుస్తకమహోత్సవం నిర్వహిస్తున్న సంఘాన్ని అభినందించారు. మాజీ అధ్యక్షులు వెంకట నారాయణ మాట్లాడుతూ రోజురోజుకూ పుస్తక పాఠకుల సంఖ్య తగ్గడం దురదృాఎష్టమన్నారు. వ్యవస్థలో కీలకస్థానాల్లో ఉన్న వ్యక్తులు పుస్తకాలకున్న స్థానాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల సమాజానికి పరోక్షంగా చాలా నష్టం జరుగుతోందన్నారు. మేధావులు, ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకుని పరిష్కారాలను ఆలోచించాలని కోరుకున్నారు. పుస్తకమహోత్సవ సంఘం అధ్యక్షులు మనోహర్ నాయుడు, కార్యదర్శి కె. లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టాటా మోటార్ మూడో ఆర్థికంలో 234,981 యూనిట్ల అమ్మకం




ముంబై : క్యూ3 ఎఫ్‌వై 2023-24కి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో టాటా మోటార్స్ అమ్మకాలు 234,981 వాహనాలుగా ఉన్నాయి, 2022-23 ఆర్థిక సంవత్సరం క్యూ3లో 228,169 యూనిట్లు అమ్ముడయ్యాయి. టాటా మోటార్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్ గిరీష్ వాఘ్ మాట్లాడుతూ, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ క్యూ3 ఎఫ్‌వై 24లో దేశీయంగా 91,735 అమ్మకాలను నమోదు చేశాయి, క్యూ3 ఎఫ్‌వై 23 విక్రయాలు 91,704 కంటే స్వల్పంగా ఎక్కువ. 2023 మూడో తృతీయ క్వార్టర్‌లోకి వ్యతిరేకంగా 14% పెరిగింది, ప్రభుత్వ మౌలిక సదుపాయాల కార్యక్రమాలు, ప్రధాన పరిశ్రమలలో విస్తరణ, ఇ-కామర్స్‌లో స్థిరమైన వృద్ధి నుండి డిమాండ్ వచ్చింది.

ప్యాసింజర్ కమర్షియల్ వెహికల్స్ సెగ్మెంట్ అమ్మకాలు 19% - మూడో తృతీయ క్వార్టర్‌లో పెరగడంతో పాండమిక్ రికవరీ తర్వాత స్థిరమైన నమోదును కొనసాగించింది. అధిక బేస్ ఎఫెక్ట్, 5 రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ప్రభావం, గ్రామీణ వినియోగంలో పండుగ తర్వాత కాలానుగుణంగా మందగమనం కారణంగా గత త్రైమాసికాల్లో ఓయో వృద్ధి ట్రెండ్ 24 మూడో తృతీయ క్వార్టర్‌లో పాజ్ చేయబడింది. ముందుకు వెళుతున్నప్పుడు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ యొక్క ఆశాజనక వృద్ధి దృక్పథం, మా డిమాండ్-ఫుల్ చొరవలపై ప్రభుత్వం కొనసాగుతున్న ఒత్తిడి కారణంగా సివి పరిశ్రమలోని చాలా విభాగాలలో 24 మూడో తృతీయ క్వార్టర్‌లో డిమాండ్ మెరుగుపడుతుందని మేము ఆశిస్తున్నామన్నారు. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర మాట్లాడుతూ, 2023 క్యాలెండర్ ఇయర్‌లో పివి పరిశ్రమ అత్యధికంగా 4 మిలియన్ల మార్కును దాటుతుందని భావిస్తున్నారు.

బలమైన సరఫరా పరిస్థితి, ఎస్‌యువి విభాగంలో ప్రారంభించబడిన కొత్త నేమ్‌ప్లేట్లు, సుదీర్ఘ పండుగ కాలంలో బలమైన డిమాండ్‌తో మద్దతు ఉంది. ఉద్గార-స్నేహపూర్వక ఉత్పత్తి వర్గాలలో నమోదైన పదునైన వృద్ధి ఈ మోస్తరు పెరుగుదల యొక్క ముఖ్య హైలైట్తో పరిశ్రమ మొత్తంగా ఒక అంకె వృద్ధిని నమోదు చేసింది. ఈవీ, సిఎన్‌జి విభాగాలు రెండూ వరుసగా 90%, 25% కంటే ఎక్కువ వృద్ధిని నమోదు చేశాయి, ఇది భారతీయ వినియోగదారులచే గ్రీన్ మరియు స్మార్ట్ టెక్నాలజీలకు పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తుందని వివరించారు.

## చైనా ఆధిపత్యానికి భారత్ సవాల్

### ఆనంద్ మహీంద్రా



చైనా సరఫరా గొలుసు ఆధిపత్యాన్ని సవాల్ చేసేలా భారత్ నిలవడం ఈ ప్రపంచానికి అవసరమని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అభిప్రాయపడ్డారు. 2024లో మనకు లభించే గొప్ప అవకాశం ఇదేనన్నారు. ఇక, ఈ ఏడాది మన దేశానికి పెట్టుబడులు కూడా పెరుగుతాయని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ) సందర్భంగా ఇచ్చిన సందేశంలో మహీంద్రా ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. జనవరి 1 అంటే కేవలం క్యాలెండర్‌లో మారే తేదీ మాత్రమే కాదు. ఇది చాలా ప్రత్యేకం. కొత్త ఆరంభానికి చిహ్నం. గతేడాది ఎంత చీకటిగా గడిచినా.. భవిష్యత్తు కోసం ఆశాజనకంగా ఉండే సామర్థ్యం మనకు ఉంది. 2023.. యుద్ధాలు, వాతావరణ మార్పుల సంవత్సరంగా నిలిచింది. కొత్త ఏడాదిలో వాటి నుంచి బయటపడి పునరుజ్జీవం కోరుకుంటూ 2023కు ప్రపంచం ముగింపు పలికింది. అలాంటి ఆశావహ దృక్పథానికి ఈ కొత్త ఏడాదిలో తొలి రోజు సరికొత్త అవకాశం కల్పిస్తుంది. కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది అని మహీంద్రా రాసుకొచ్చారు. ఈ సందర్భంగా భారత ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ వేదికపై మనకున్న అవకాశాల గురించి మహీంద్రా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో చైనా సరఫరా గొలుసు ఆధిపత్యాన్ని సవాల్ చేసేలా భారత్ ప్రత్యామ్నాయంగా మారడం ఈ ప్రపంచానికి అవసరం. ఈ కొత్త ఏడాదిలో మనకు వచ్చిన గొప్ప అవకాశమిది. భారత్ తయారీ రంగం అద్వితీయ ఘనత సాధించే అవకాశం మనపైనే ఆధారపడి ఉంది.

దాన్ని మనం రెండు చేతులతో ఒడిసిపట్టుకోవాలి. తయారీ, ఎగుమతులు పెరిగితే వినియోగ రంగం కూడా విస్తరిస్తుంది అని మహీంద్రా వెల్లడించారు. గతేడాది అనేక సవాళ్లను దాటుకుని భారత్ అసాధారణ విజయాలను నమోదు చేసిందని ఆనంద్ మహీంద్రా కొనియాడారు. ఈ కొత్త ఏడాదిలోనూ మనం మరిన్ని ఘనతలు సాధించాలని ఆకాంక్షించారు. 2024లో మన దేశంలోకి పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 2023లో ఆరు లక్షల దేశీయ విక్రయాల మైలురాయిని దాటిన హ్యుందాయ్ మోటార్ ఇండియా




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఈ సంవత్సరంలో అత్యధిక దేశీయ అమ్మకాలను సాధించి, ఆరు లక్షల విక్రయాల మైలురాయిని అధిగమించి చారిత్రక ఘనతను సాధించింది. 2023లో, కంపెనీ 6,02,111 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది, గత సంవత్సరం 5,52,511 యూనిట్లతో పోలిస్తే 9% పెరుగుదల నమోదు చేసింది. అదనంగా,హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దాని ఎగుమతి పనితీరును 10% పెంచింది, 2022లో 1,48,300 యూనిట్లతో పోలిస్తే 2023లో 1,63,675 యూనిట్లను రవాణా చేసింది. డిసెంబర్ 2023 నెలలో, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మొత్తం 56,450 యూనిట్ల అమ్మకాలను సాధించింది, దేశీయ విక్రయాలలో 42,750 యూనిట్లు, ఎగుమతులలో 13,700 యూనిట్లు ఉన్నాయి. ఈ రికార్డ్-బకింగ్ అచీవ్‌మెంట్ గురించి హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఈఓ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, 2023 యొక్క ముఖ్యమైన సంవత్సరంలో, హ్యుందాయ్ మోటార్ ఇండియా తన అత్యధిక దేశీయ అమ్మకాలను 6,02,111 యూనిట్లను సాధించడం ద్వారా వాటర్షెడ్ క్షణాన్ని చూసింది. ఎల్‌వై అమ్మకాల పరిమాణం కంటే గౌరవనీయమైన 9% వృద్ధి. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కేవలం వేగాన్ని కొనసాగించడమే కాకుండా పరిశ్రమ వృాఎద్ధిని అధిగమించింది (సుమారుగా 8.2%గా అంచనా వేయబడింది), వినియోగదారులు బ్రాండ్ హ్యుందాయ్ను తమ ప్రాధాన్య మొబిలిటీ బ్రాండ్గా ఎంచుకునే నిదర్శనం. అలాగే 2023లో, మా కస్టమర్ల నుండి పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి మేము మా వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ముందుగానే 50,000 యూనిట్లకు విస్తరించామన్నారు.

## పవర్‌గ్రిడ్ సిఎండి ఆర్‌కె త్యాగి



గురుగ్రామ్ : రవీంద్రకుమార్ త్యాగి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా చేరారు, ఇది విద్యుత్ మంత్రిత్వ శాఖ, ప్రభుత్వంలోని మహారత్న సిపిఎస్‌యు భారతదేశం యొక్క. దీనికి ముందు, అతను కంపెనీ డైరెక్టర్ (ఆపరేషన్స్) గా పనిచేశాడు. అతను ప్రముఖ సిపిఎస్‌యు లలో వివిధ కీలక స్థానాల్లో విద్యుత్ రంగంలో 33 సంవత్సరాలకు పైగా గొప్ప అనుభవం కలిగి ఉన్నాడు. అతను అసెట్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్ దేశీయ, విదేశీ), టెలికాం, లోడ్ డెస్పాచ్ కమ్యూనికేషన్, ఎన్‌టి ఎఎమ్‌సి, డిఎంసి పవర్‌గ్రిడ్ వివిధ వ్యాపార రంగాలలో, పవర్‌గ్రిడ్ యొక్క నార్త్ ఈస్టర్న్ రీజియన్ హెడ్‌గా బహుళ-క్రమశిక్షణా పనిని నిర్వహించాడు. పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాల, చండీగఢ్, ఎం. టెక్ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీర్ త్యాగి. ఢిల్లీలోని ఐఐటీ నుంచి ఎనర్జీ స్టడీస్‌లో. అతను అమెరికా లోని కార్నెగీ మెల్లన్ విశ్వవిద్యాలయం నుండి ఫుల్‌బ్రైట్ స్కాలర్. అతను జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో సమర్పించిన 50 కంటే ఎక్కువ సాంకేతిక పత్రాల రచయిత. అతను వివిధ సాంకేతిక ప్రమాణాలను సిద్ధం చేయడానికి అనేక అంతర్జాతీయ సాంకేతిక కమిటీలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. త్యాగి వివిధ జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు పొందిన వ్యక్తి.

## రూ.2026 నాటికి 100 కోట్ల ఆదాయం దాటడమే

### గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ సాస్ లక్ష్యం




హైదరాబాద్; ప్రపంచవ్యాప్తంగా రిస్క్, వల్నరబిలిటీ మేనేజ్‌మెంట్‌లో అగ్రగామిగా ఉన్న టాస్ సెక్యూరికీ , 2026 నాటికి రూ. 100 కోట్ల రాబడిని పొందాలని చూస్తోంది. కంపెనీ 2024 ప్రారంభంలో ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్‌తో సహా మూలధన సేకరణ ఎంపికలను తీవ్రంగా అన్వేషిస్తోంది. బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రతిపాదిత ఐపిఓ కోసం ప్రైవేట్ లిమిటెడ్ ప్రత్యేక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా నియమించబడింది.

టాక్ సెక్యూరిటీ వ్యవస్థాపకుడు సిఈఓ త్రిష్నీత్ అరోరా మాట్లాడుతూ ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండే డిజిటల్ ప్రపంచంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలలో సైబర్ సెక్యూరిటీ అనేది ఒక కీలకమైన అంశంగా ఉద్భవించింది.

ఒక దశాబ్దం క్రితం మా ప్రారంభం నుండి, మేము సామర్థ్యాలు, ప్రతిభ మరియు ఉనికిని ఒక ప్రత్యేక సమ్మేళనాన్ని నిర్మించడంపై దృాఎష్టి సారించాము. మేము ఇప్పుడు మా తదుపరి వృద్ధి దశను ప్రారంభిస్తున్నాము - సేంద్రియ వృద్ధి, అకర్బన విస్తరణ ద్వారా 26 ఆర్థిక ఏడాది నాటికి ఆదాయాలలో దాదాపు పది రెట్లు పెరుగుదల లక్ష్యం. దీని కోసం, మేము ప్రపంచవ్యాప్తంగా జాబితా చేయబడిన కొన్ని సైబర్ సెక్యూరిటీ ప్లేయర్లలో చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# షిరిడీలో కాకినాడ సుబ్బయ్య గారి హోటల్ ప్రారంభం...

● హాజరైన రఘురామకృష్ణరాజు, పట్టాభి ● కాకినాడలో 1950లో ప్రారంభమైన సుబ్బయ్య గారి హోటల్ ● నేడు దేశంలో అనేక నగరాలకు విస్తరించిన వైనం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రముఖ పుణ్యక్షేత్రం షిరిడీలో తెలుగు రాజకీయవేత్తలు సందడి చేశారు. షిరిడీలో 'కాకినాడ సుబ్బయ్య గారి హోటల్' ప్రారంభోత్సవంలో వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రఘురామ సతీసమేతంగా విచ్చేశారు. రఘురామ దంపతులను హోటల్ యాజమాన్యం సత్కరించింది. దీనికి సంబంధించిన ఫొటోలను రఘురామ సోషల్ మీడియాలో పంచుకున్నారు. కాకినాడ కేంద్రంగా 1950లో ప్రారంభమైన 'సుబ్బయ్య హోటల్'... నేడు దేశంలో అనేక చోట్ల బ్రాంచిలు కలిగి ఉంది. 2018లో హైదరాబాదులో 'కాకినాడ సుబ్బయ్య గారి హోటల్' పేరిట మొదటి బ్రాంచి ప్రారంభం కాగా... అక్కడ్నించి దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించింది. 'కాకినాడ సుబ్బయ్య గారి హోటల్' లో ప్రత్యేకంగా వండే పనసపొట్టు బిర్యానీ ఎంతో ఫేమస్. ఇక్కడ అరటి ఆకులతో చేసిన బుట్టలలో ఆహార పదార్థాలను ఉంచి కస్టమర్లకు వడ్డిస్తారు. ఇది శాకాహార హోటల్.



# చైనా బెదిరింపులు.. తైవాన్ సహనం..!

● తైవాన్ విలీనం ఖాయమని చైనా పునరుద్ఘాటన ● తమది ప్రజాస్వామ్య దేశమని తేల్చిన తైవాన్

● ఏ నిర్ణయమైనా ఇక్కడి ప్రజలే తీసుకుంటారని ప్రకటన

● జనవరి 13వ తేదీన తైవాన్ అధ్యక్ష, పార్లమెంటరీ ఎన్నికలు



తైవాన్ .. నూతన సంవత్సరం వేళ చైనా-తైవాన్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. తైవాన్ను విలీనం చేసుకుంటామని చైనా చెబుతుండగా.. కలిసి ప్రశాంతంగా ఎవరి బతుకు వారు బతుకుదాం అంటూ తైవాన్ ప్రతిపాదించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ నూతన సంవత్సర సందేశంలో.. తైవాన్తో పునరేకీకరణ కచ్చితంగా చేసి తీరతామని ప్రకటించారు. తైవాన్ జలసంధికి ఇరువైపుల ఉన్న ప్రజలు సమష్టి ప్రయోజనాలకు కట్టుబడి ఉండాలని హితవు పలికారు. ఈ విషయాన్ని షిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. తైవాన్లో జనవరి 13వ తేదీన అధ్యక్ష, పార్లమెంటరీ ఎన్నికలు జరుగుతున్నాయి.
ఈ ఎన్నికల బరిలో ఉన్న ప్రస్తుత ఉపాధ్యక్షుడు విలియమ్ లైని వేర్పాటువాదిగా చైనా అనుమానిస్తోంది. ఆయన అధికార డెమోక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. శనివారం చైనాలోని తైవాన్ అఫైర్స్ శాఖ ప్రతినిధి చెన్ బిన్హువా మాట్లాడుతూ విలియమ్ శాంతిని నాశనం చేస్తారని విరుచుకుపడ్డారు. మరోవైపు తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ యింగ్వెన్ సోమవారం మాట్లాడుతూ దీర్ఘకాలం తైపీ-బీజింగ్ కలిసి ఎవరి జీవితం వారు బతకాలని కోరారు. ఇరు దేశాల మధ్య భవిష్యత్తు సంబంధాలను తైవాన్లోని ప్రజాస్వామ్య విధానాలు నిర్ణయిస్తాయని చెప్పారు. ఇరు దేశాలు త్వరలోనే ఆరోగ్యకర సుస్థిర సంబంధాలను పునరుద్ధరించుకొంటాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తైవాన్ ప్రజల సమష్టి నిర్ణయంతో ఏదైనా జరుగుతుంది. మాది మొత్తంమీద ఓ ప్రజాస్వామ్య దేశం. చైనాతో బంధంపై నిర్ణయాలను ప్రజాస్వామ్య బద్ధంగా తీసుకొంటాం అని బదులిచ్చారు.

# అమెరికా, దక్షిణ కొరియాలకు కిమ్ హెచ్చరికలు



● న్యూ ఇయర్ వేడుకల్లో దేశ సైన్యాధికారులతో సమావేశం ● రెచ్చగొట్టాలని చూస్తున్న వారి సైన్యాన్ని నాశనం చేద్దాం ● కొత్త సంవత్సరంలో మూడు గూఢాచర్య ఉపగ్రహాల లాంచ్

● ఉత్తర కొరియా అణ్వాయుధాలకు సమాధానంగా మా దగ్గరుందన్న దక్షిణ కొరియా

నియంత ప్రపంచమంతా నూతన సంవత్సర వేడుకలు జరువుకుంటు మిత్రలు, శత్రువులని భేదభావాలు లేకుండా శుభాకాంక్షలు తెలువుకుంటున్నారు. కానీ ఉత్తర కొరియా అధ్యక్షుడు, నియంత పాలకుడు కిమ్ జాంగ్ ఉన్ మాత్రం న్యూ ఇయర్ వేడుకల్లో అమెరికా, దక్షిణ కొరియా దేశాలను హెచ్చరించాడు.
ఉత్తర కొరియా అధికారిక మీడియా ప్రకారం.. డిసెంబర్ 31 సాయంత్రం కిమ్ జాంగ్ ఉన్ రాజధాని పొంగ్ యాంగ్లో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా దేశ సైన్యాధికారులతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా అధ్యక్షుడు కిమ్ మాట్లాడుతూ.. అమెరికా, దక్షిణ కొరియా రెచ్చగొట్టాలని చూస్తున్నాయి. వారి సైన్యాన్ని నాశనం చేయాలి. ఒకవేళ వారితో యుద్ధమే చేయాల్సివస్తే ఆ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. దక్షిణ కొరియాపై అవసరమైతే అణ్వాయుధాలతో దాడి చేయాలి అని చెప్పారు.
కొన్ని రోజుల క్రితమే కిమ్ జాంగ్ ఇలాంటి వ్యాఖ్యాలే చేశారు. ఉత్తర కొరియా మూడు గూఢాచర్య ఉపగ్రహాలను కొత్త సంవత్సరంలో లాంచ్ చేయనుంది. అలాగే మరిన్ని న్యూక్లియర్ ఆయుధాలు, మిసైల్ దాడి చేసే డ్రోన్లను తయారు చేయాలని కిమ్ ఆదేశించారు. శత్రు సైన్యాలు ఉత్తర కొరియావైపు అడుగుల వేస్తే ఏమాత్రం సంకోచించకుండా వారిని హతమార్చాలని చెప్పారు.

స్పందించిన దక్షిణ కొరియా ప్రెసిడెంట్
ఉత్తర కొరియా నియంత పాలకుడు కిమ్ జాంగ్ వ్యాఖ్యలపై దక్షిణ కొరియా ప్రెసిడెంట్ యూన్ సుక్ ఇయోల్ స్పందించారు. సోమవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా యూన్ సుక్ మాట్లాడుతూ.. ఇకపై ఉత్తర కొరియా ఎటువంటి సంధి ప్రయత్నాలు చేయకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలకు సమాధానంగా మా వద్ద సైనిక బలం, ఆధునిక మిసైల్స్ ఉన్నాయి. వీటిని మరింత బలోపేతం చేస్తామన్నారు.

### మద్యం అమ్మకాల్లో

# దుమ్మురేపిన తెలంగాణ

● 31న ఒక్క రోజే రూ.125 కోట్ల అమ్మకాలు

● 29, 30, 31వ తేదీల్లో రూ.658 కోట్ల లిక్కర్ వ్యాపారం



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధి: పండగ ఏదైనా తెలంగాణలో బీర్లు పొంగాల్సిందే. ఇక న్యూఇయర్ అయితే అమ్మకాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాల్లో తెలంగాణ దుమ్మురేపింది. నిన్న ఒక్కరోజే 19 ప్రభుత్వ డిపోల నుంచి లక్ష 30 వేల కేసుల లిక్కర్, లక్ష 35 వేల కేసుల బీర్ అమ్మకాలు జరిగాయట. నిన్న ఒక్కరోజే ప్రభుత్వానికి రూ.125 కోట్ల ఆదాయం సమకూరిందట. ఈ సారి డిసెంబర్ 31 ఆదివారం కావడంతో మధ్యాహ్నం నుంచే వైన్స్‌ల వద్ద రద్దీ కనిపించింది. మూడు రోజుల్లో లిక్కర్ అమ్మకాలు ఆకాశాన్నంటాయి. డిసెంబర్ 29, 30, 31వ తేదీల్లో రూ.658 కోట్ల లిక్కర్ అమ్మకాలు జరిగినట్లు సమాచారం. మొత్తంగా 3 రోజుల్లో 4.76 లక్షల లిక్కర్ కేసులు... 6.31 లక్షల బీర్ కేసులు అమ్ముడయ్యాయి. ఈ మూడు రోజుల్లో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వచ్చింది.

### ఆర్టీసీ బస్సులో జుట్టుపట్టుకుని...

# పిడిగుద్దులతో కొట్టుకున్న మహిళలు

● జహీరాబాద్ నుంచి సంగారెడ్డికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు

● కిక్కిరిసిపోయిన ఆర్టీసీ బస్సు

● సీటు కోసం జుట్టు పట్టుకొని కొట్టుకున్న మహిళలు



తెలంగాణ బ్యూరో: ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ గతంలో కంటే బాగా పెరిగింది. ఈ క్రమంలో పలుచోట్ల గొడవలు కూడా జరుగుతున్నాయి. తాజాగా జహీరాబాద్ నుంచి సంగారెడ్డికి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ముగ్గురు, నలుగురు మహిళలు సీట్ల కోసం దారుణంగా కొట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. మహిళలు తిట్టుకోవడం... జుట్టు పట్టుకొని మరీ కొట్టుకోవడం అందరినీ షాక్కు గురి చేసింది. సోమవారం ఉదయం జహీరాబాద్ నుంచి సంగారెడ్డి వెళ్తున్న బస్సులో చాలామంది జనం ఎక్కారు. కొంతమందికి కూర్చోవడానికి సీటు దొరకని పరిస్థితి. ఈ క్రమంలో సీటు కోసం మహిళలు పోటీ పడ్డారు. కొంతమంది కర్చీఫ్ వేసుకోగా.. మరికొంతమంది కిటికీ నుంచి బస్సులోకి ఎక్కారు. ఈ క్రమంలో ముగ్గురు నలుగురు మహిళలు కొట్టుకున్నారు. వారిని ఆపేందుకు తోటి ప్రయాణికులు ప్రయత్నించారు.

# గవర్నర్ తమిళిసైకి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

● రాజ్ భవన్‌కు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసిన సీఎం ● వెంట స్పీకర్ ప్రసాద్, మంత్రులు సీతక్క, సురేఖ



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిశారు. సోమవారం మధ్యాహ్నం రాజ్ భవన్ వెళ్లిన సీఎం... ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ముఖ్యమంత్రితో పాటు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఉన్నారు. పుష్పగుచ్ఛం ఇచ్చి సీఎం... గవర్నర్ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆ తర్వాత గవర్నర్‌కు సీతక్క శాలువా కప్పి సత్కరించారు. కొండా సురేఖ నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్‌కు ఓ పూల మొక్కను అందించారు. ఆ తర్వాత కాసేపు కూర్చొని ముచ్చటించారు. కాగా, గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డిలు ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మన దేశానికి ఈ ఏడాది చాలా కీలకమైనది

● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ● సతీసమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి

● 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలక పాత్ర పోషించనుందన్న కేంద్ర మంత్రి

● ఇజ్రాయెల్-గాజా, రష్యా-ఉక్రెయిన్ దేశాల సమస్యల పరిష్కారంలో భారత్ కీలక పాత్ర అన్న కేంద్రమంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎంతోకాలంగా ఎదురు చూస్తోన్న అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం ఈ ఏడాదిలోనే జరగనుందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆయన సతీసమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలక పాత్ర పోషించనుందన్నారు. మన దేశానికి ఈ ఏడాది చాలా కీలకమైనదన్నారు. ఇజ్రాయెల్ - గాజా, రష్యా - ఉక్రెయిన్ వంటి ప్రపంచ దేశాల సమస్యలు ఈ ఏడాది పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో భారత్ కీలక పాత్ర పోషించనుందని అభిప్రాయపడ్డారు.

# డిసెంబర్ 31న నాన్-వెజ్‌ను కుమ్మేసిన హైదరాబాదీలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆదివారం అంటే చాలామంది ఇళ్లలో నాన్-వెజ్ తప్పనిసరి. ఇక, డిసెంబర్ 31న... ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు యువత చేసే హంగామా అంతా ఇంతా కాదు. ఈసారి డిసెంబర్ 31 ఆదివారం రావడంతో నాన్-వెజ్కి గిరాకీ బాగా పెరిగింది. ముఖ్యంగా హైదరాబాదీలు నిన్న మటన్, చికెన్ను బాగా ఆస్వాదించారు. సాధారణ రోజుల కంటే నిన్న ఒక్కరోజే ఒకటిన్నర రెట్ల చికెన్ అమ్ముడుపోయిందట. సాధారణంగా హైదరాబాద్లో ప్రతిరోజు 3 లక్షల కిలోల చికెన్ విక్రయాలు జరుగుతాయి. కానీ నిన్న డిసెంబర్ 31 కారణంగా 4.5 లక్షల కిలోల చికెన్ విక్రయాలు జరిగాయి.
నిన్న ఒక్కరోజే రూ.10.35 కోట్ల బిజినెస్ జరిగిందని పౌల్ట్రీ వ్యాపారులు చెబుతున్నారు. మటన్ ధర రూ.900 వరకు పలుకుతోంది. అయినప్పటికీ దాదాపు 25వేల నుంచి 30వేల క్వింటాళ్ల మటన్ విక్రయాలు జరిగినట్లు చెబుతున్నారు. న్యూఇయర్ రోజైన.. ఈ రోజు కూడా విక్రయాల్లో జోరు కనిపిస్తోందని చెబుతున్నారు. ఈ రోజు సాయంత్రానికి విక్రయాలు మరింతగా పెరగవచ్చునని అంచనా వేస్తున్నారు.

### న్యూఇయర్ విషెస్‌తో పాటు కొడుకు పెళ్లి తేదీని ప్రకటించిన షర్మిల



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధి: తెలుగు ప్రజలందరికీ వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలా రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యూఇయర్ విషెస్‌తో పాటు మరో తీపి కబురును కూడా ప్రజలతో పంచుకున్నారు షర్మిల. అదే షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డి పెళ్లి విషయం. ఈ సంవత్సరంలో తన కుమారుడి వివాహం జరగనున్నట్లు తెలిపారు. వైఎస్ రాజారెడ్డికి, అట్లూరి ప్రియతో వివాహం నిశ్చయం అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ రాజారెడ్డి, ప్రియల నిశ్చితార్థ వేడుక తేదీ, పెళ్లి డేట్‌ను షర్మిల ప్రకటించారు.

### 6గ్యారెంటీల స్కీమ్‌తోనే

# తెలంగాణలో అధికారంలోకి



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః సోనియా గాంధీ ఆరు గ్యారంటీ స్కీమ్స్ ప్రకటనతో ప్రజలు తెలంగాణలో తమ పార్టీకి పట్టం కట్టారన్నారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విహన్మంతారావు చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ 20-20 టోర్నమెంట్ ఫైనల్‌కి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో రాణిస్తారని షర్మిల ఏపీలో బాగా పని చేస్తారని చెప్పారు. ఆంధ్రలో కాంగ్రెస్ కార్యకర్తలకు శుభవార్త.. పార్టీలోకి షర్మిల ఎంట్రీ అయ్యారన్నారు. తాను గతంలోనే చెప్పా ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడ ఫైట్ చేయాలన్నారు. షర్మిల ఏపీ రాజకీయాల్లోకి వెళ్లాలి అప్పుడే ప్రజల్లో ఆలోచన విధానం మారుతుందన్నారు. ఆంధ్రలో కూడా కాంగ్రెస్ పార్టీ బలపడాలని చెప్పారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వారు అన్నదమ్ముళ్లుగాకలిసి ఉందామన్నారు. షర్మిలని ఏపీ కాంగ్రెస్ నేతలు ఆహ్వానిస్తున్నారని చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డిపై కేసు నమోదు..



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధిః ప్రభుత్వ భూమి ఆక్రమణకు పాల్పడ్డారని పాలేరు మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డిపై కేసు నమోదైంది. షేక్‌పేట్ తహశీల్దార్ అనితా రెడ్డి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు పెట్టారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 3లో ఫ్లాట్ నెం. 8-సీలో 2,185 చదరపు మీటర్ల ప్రభుత్వ భూమి ఉంది. ఆ స్థలాన్ని దీప్తి అవెన్యూ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉపేందర్ రెడ్డి, మరికొందరు ఆక్రమించినట్లు ఆరోపణలు వచ్చాయి. గతంలో ఫ్లాట్ నెం. 8-డీలో షౌకత్ ఉన్నీసా అనే వ్యక్తి నుంచి ఉపేందర్ రెడ్డి ప్లాట్‌ను కొనుగోలు చేశారు. దాని పక్కనే 8-సీ కూడా తనదేనని కబ్జా చేసినట్లు ఫిర్యాదులొచ్చాయి. గతంలో ఈ స్థలంలో దీప్తి అవెన్యూ కంపెనీ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా అప్పటి తహశీల్దార్ ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి అదే స్థలంలో ఉపేందర్ రెడ్డి నిర్మాణాలు చేపట్టారు. దీంతో బంజాహిల్స్ పోలీసుల సహకారంతో తహశీల్దార్ అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఆమె ఫిర్యాదు మేరకు ఉపేందర్ రెడ్డిపై కేసు నమోదైంది.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సంప్రదాయాన్ని కొనసాగిస్తాం



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధి: గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సంప్రదాయాన్ని నిబద్ధతతో కొనసాగిస్తామని తెలిపారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని బంజారా హిల్స్ పార్కో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. పచ్చదనం, ఆరోగ్యకర వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పుట్టినరోజులతో పాటు వివిధ సందర్భాల్లో మొక్కలు నాటాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. మర్రి, రావి, చింత వంటి మొక్కలను నాటడం ద్వారా వేగంగా పెరిగి వివిధ జాతుల పక్షులు, జంతువులకు నీడ, ఆశ్రయం కల్పిస్తాయి. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రారంభం నుంచి ఇప్పటివరకూ ఎన్నో కార్యక్రమాలను చేపట్టి గణనీయమైన అభివృద్ధిని సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రంగాల ప్రముఖులు, రాజకీయ నాయకుల నుంచి సాధారణ ప్రజల వరకూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్లో పాల్గొన్నారు. భవిష్యత్ తరాలకు పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన వాతావరణాన్ని సృష్టించడం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సహ వ్యవస్థాపకులు కరుణాకర్, రాఘవ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులతో కలిసి

# కేటీఆర్ మధ్యాహ్న భోజనం

నూతన సంవత్సర వేడుకలను భిన్నంగా జరుపుకున్న మాజీ మంత్రి



తెలంగాణ బ్యూరో⁄ప్రతినిధి: నూతన సంవత్సర వేడుకలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి జరువుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్లో కేటీఆర్ పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. వారితో కాసేపు ముచ్చటించిన కేటీఆర్.. అనంతరం కలిసి భోజనం చేశారు. కార్మికులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఇక కేటీఆర్ను పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ నిర్మాత బండ్ల గణేష్

● నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బండ్ల గణేష్

● పూల మొక్కను బహూకరించిన సినీ నిర్మాత

● ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎంవో సిబ్బంది



ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సరం సందర్భంగా ఓ పూలమొక్కను బహుమతిగా అందించారు.

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలువురు నాయకులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎంవోలోని సిబ్బంది కూడా... ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

● రేవంత్ రెడ్డికి జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి విజ్ఞప్తి

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ఇటీవల శాసనసభ ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంపుదల చేయాలని, ఉపకులాల వారీగా రిజర్వేషన్లను అమలు చేయాలని, సంచార కులాలకు ప్రత్యేకంగా ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. వివిధ బీసీ కులాలకు ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని, మునగు పలు హామీలను ఎన్నిక ప్రణాళికలలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిందని అవి నెరవేర్చే దిశగా దశలవారీగా హామీలన్నింటిని క్రమంగా అమలులోకి తేవాలని ఆయన ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా వినతి చేశారు. మూడు పేజీలతో కూడిన వినతి పత్రం ముఖ్యమంత్రికి దుండ్ర కుమారస్వామి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏ పథకం చేపట్టినా అది బీసీలకు మేలు చేసే విధంగా ఉండాలని లేఖలో కోరారు దుండ్ర కుమారస్వామి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే బీసీ కుల గణనను నిర్వహించి, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీని ఇచ్చారని ఈ ఏడాది ఆ పనిని పూర్తీ చేస్తే బీసీలకు ఎంతో మేలు చేసిన వారవుతారని దుండ్ర కుమారస్వామి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలను కుమారస్వామి తెలిపారు.



# జనంలోకి జగన్

● వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యం
● రాష్ట్రపర్యటన చేసేందుకు సీఎం జగన్ ప్లాన్
● మరో వారం, పది రోజుల్లో సీఎం టూర్‌పై క్లారిటీ

గుంటూరు : కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టామో లేదో రాజకీయం కాక రేపుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలతో పొలిటికల్ మైలేజీ పెంచుకునే పనిలో పడ్డారు. అధికార వైఎస్ఆర్సీపీ ఒక వైపు, టీడీపీ జనసేన కూటమి మరోవైపు జనం బాట పడుతున్నారు. అభ్యర్థుల ఎంపికను ఒకవైపు ఖరారు చేస్తూనే పార్టీ విజయం కోసం రాష్ట్రపర్యటన చేసేందుకు సీఎం జగన్ ప్లాన్ చేస్తున్నారు. జనవరి 21 నుంచి ఎన్నికల నోటిఫికేషన్ పడే వరకు జనంలో ఉండేందుకు భారీ స్కెచ్ వేస్తున్నారు. దీని కోసం ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకు దీని విధివిధానాలపై ఎలాంటి సమాచారం లేకపోయినా పర్యటన ఉంటుందట. సీఎం జగన్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీలోని ముఖ్యులు పర్యవేక్షిస్తున్నారు. దీన్ని ఎక్కడ ప్రారంభించి ఎక్కడ ఎండ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. దీని పేరుపై కూడా కసరత్తు విస్తృతంగా జరుగుతోంది. మరో వారం, పది రోజుల్లో ఈ సీఎం టూర్పై క్లారిటీ రానుంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన జగన్ ప్రజలతో మమేకమైంది చాలా తక్కువ. ఏదైనా పథకం నిధుల విడుదల కోసం బటన్ నొక్కడానికి జిల్లాలకు వెళ్లినప్పుడు కొంతమందితో నేరుగా కలిశారు. ఆ టూర్ కూడా భారీ బందోబస్తుతో సాగేది. ప్రజలకేంటీ పార్టీ నేతలకి కూడా కలవడం లేదనే అపవాదు కూడా జగన్పై ఉంది. నియోజకవర్గాల అభ్యర్థులను మారుస్తున్నటైంలో కొందరు నేతలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఏదైనా జిల్లా పర్యటనకు వస్తే కానీ తమకు జగన్ దర్శన భాగ్యం ఉండటం లేదని చెవుల్లు కొరుక్కుంటున్నారు. ప్రతిపక్షాలు కూడా ఆయన పర్యటనలన్నీ పరదాల మాటున జరుగుతున్నాయని సెలెక్టెడ్ పీపుల్ను మాత్రమే కలిసేలా ప్లాన్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఈ ఆరోపణలు, అపవాదులు తొలగించి ఇప్పుడు నేరుగా జగన్ జిల్లా పర్యటనకు సిద్ధమవుతున్నారు. జనవరి 21 నుంచి నిత్యం జనాల్లో ఉండేలా టూర్ ప్లాన్ చేస్తున్నారు. ఆ సమయంలో సామాన్య ప్రజలకు, పార్టీ లీడర్లకు సమయం ఇచ్చి వారి ఇబ్బందులు తెలుసుకోనున్నారు. కొన్ని సమస్యలు స్పాట్లోనే పరిష్కరించబోతున్నారు. కొన్నింటిని లిస్ట్ చేసుకొని తర్వాత పరిష్కరిస్తామనే భరోసాను పార్టీ కేడర్కు, ప్రజలకు కలిగించనున్నారు.



మంగళగిరి వైసీపీ కార్యాలయంలో షర్మిల ఫొటోలు : తాడేపల్లి ప్యాలెస్ కు కూతవేటు దూరంలో ఉన్న మంగళగిరిలో వైసీపీ పరిస్థితి పూర్తిగా అగమ్యగోచరంగా మారిపోయింది. పార్టీ కార్యాలయంలో కాగడా పెట్టి వెతికినా ఒక్కటంటే ఒక్కటి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ ఫొటో కనిపించడం లేదు. సిట్టింగులను మార్చాలన్న నిర్ణయంతో విభేదించి పార్టీకీ, ఎమ్మెల్యే సభ్యత్వానికీ రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి వైసీపీ కార్యాలయంలో ఉన్న సీఎం జగన్మోహనరెడ్డి ఫొటోలను పూర్తిగా తొలగించేశారు.

## 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలకపాత్ర

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



తిరుమల, సూర్య బ్యూరో ప్రతినిధి : భారతదేశానికి 2024 కీలకమైన ఏడాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సరం సందర్భంగా తిరుమల శ్రీవారిని ఆయన సతీసమేతంగా దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వారా దర్శన అనంతరం ఆలయం వెలుపల కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలక పాత్ర పోషించనుందన్నారు. ఇజ్రాయెల్-గాజా, రష్యా-ఉకయిన్ వంటి ప్రపంచ దేశాల సమస్యలు ఈ ఏడాదిలో పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. అందులో భారత్ కీలక పాత్ర షోషించనుందని చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఈ ఏడాదిలోనే జరగనుందని చెప్పారు.



### హోమ్ మంత్రి క్యాంపు కార్యాలయంలో

# నూతన సంవత్సర వేడుకలు

కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తండ్రి మాజీ ఎమ్మెల్యే జొన్నకూటి బాబాజీ రావు ఆశీర్వదం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలను ఆమె ప్రారంభించారు. నియోజక వర్గ ప్రజలు, నాయకుల సమక్షంలో హోంమంత్రి ఆదివారం అర్థరాత్రి కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకగా సోమవారం ఉదయం నుంచే మళ్లీ హోంమంత్రికి శుభాకాంక్షల వెల్లువ మొదలైంది. కొవ్వూరు నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది, అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు, నాయకులతో పాటు రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుమారదేవం గురుకుల పాఠశాల విద్యార్థినులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అలరించిన పాట అందరినీ ఆకట్టుకుంది. అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు అందరూ కలిసి హోంమంత్రికి ఒక్కసారిగా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ యువత, పోలీసు , అధికారుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం 2024 లో కొత్త ఆశలు, సరికొత్త ఆశయాలు , ఉప్పొంగే ఉత్సాహంతో మనమందరం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో నూతన ఉత్సాహాన్ని అందించి వెలుగులు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సిరిసంపదలతో, సుఖ సంతోషాలతో, జీవించాలని నిండు మనసుతో అందరికీ హోంమంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### సిఎస్ క్యాంపు కార్యాలయంలో

## నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో పలువురు ఉన్నతాధికారులు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,పలువురు ప్రముఖులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు స్వామి వారి వేద ఆశీర్వాదాలు అందించి స్వామి వారి శ్వేత వస్త్రాన్ని,తీర్థ ప్రసాదాలను,కేలండర్,డైరీని అందజేశారు. అనంతరం విజయవాడ మానసిక వికలాంగుల కేంద్రం చిన్నారులకు సిఎస్ జవహర్ రెడ్డి మిఠాయిలు పంపిణీ చేశారు. అదే విధంగా రాష్ట్ర ఉద్యోగ సంఘాల జెఎసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలోని పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ జవహర్ రెడ్డికి పుష్ప గుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పూల గుచ్ఛాలు అందించారు.తదుపరి కేలండర్లు,డైరీలను సిఎస్.ఆవిష్కరించారు. సిఎస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె.విజయానంద్, ఎస్ఎస్.రావత్,గోపాలకృష్ణ ద్వివేది,బి.రాజశేఖర్,ముఖ్య కార్యదర్శులు కె.సునీత, జి.జయలక్ష్మి,చిరంజీవి చౌదరి,ఇంకా పలువురు కార్యదర్శులు,ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు,ఇతర అధికారులు,ఇఎన్సి నారాయణ రెడ్డి, తదితరులు,పలువురు కార్యదర్శులు, పలువురు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో ఏపీకి అన్యాయం

**ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ మాణిక్కం ఠాగూర్**

విజయవాడ...ప్రధాని మోడీ పాలనలో ఏపీకి అన్యాయం జరిగిందని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రధాని తన మిత్రులకు అమ్మేస్తున్నారని విమర్శించారు. తొమ్మిదిన్నరేళ్లు ముగిసినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వలేదన్నారు. ప్రధానితో సీఎం వైఎస్ జగన్ పార్టీ తెరవెనుక ఒప్పందం పెట్టుకుందని మాణిక్కం ఠాగూర్ పేర్కొన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన మాణిక్కం ఠాగూర్.. బీజేపీ, టీడీపీ, జనసేనలపై మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రధాని మోడీ తన మిత్రులకు అమ్మేస్తున్నారు. తొమ్మిదిన్నరేళ్లు ముగిసినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వలేదు.

మోడీ పాలనలో ఏపీకి అన్యాయం జరిగింది. ప్రధానితో జగన్ పార్టీ తెరవెనుక ఒప్పందం పెట్టుకుంది. బీజేపీకి జనసేన మిత్రపక్షం. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి టీడీపీ ఎదురు చూస్తోంది. ఏపీకి జరిగే అన్యాయాన్ని ఈ మూడు పార్టీలు ప్రశ్నించలేవు. బీజేపీ చేసే తప్పులను కాంగ్రెస్ మాత్రమే ప్రశ్నించగలదు. కొత్త ఏడాది సందర్భంగా అందరి ఆకాంక్షలు.. ఈ ఏడాది మీ కోరికలను నెరవేరుస్తుంది అని మాణిక్కం ఠాగూర్ అన్నారు. ఏపీలో ఓటర్ల జాబితా రూపకల్పనలో అవకతవకలు జరుగుతున్నాయి.

వాలంటీర్లు, గ్రామ-వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా జగన్ సర్కార్ ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం మౌనం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. ఓట్ల తొలగింపు విషయంలో మరింత పారదర్శకత అవసరం. ఓట్ల జాబితాలో అవకతవకలంటూ వస్తోన్న ఫిర్యాదులపై ఈసీ విచారణ చేపడుతుందా?. తన విశ్వసనీయతను కొత్తేడాదిలోనైనా సీఈసీ నిలబెట్టుకుంటుందా? అని మాణిక్కం ఠాగూర్ అంతకుముందు ప్రశ్నించారు.

# డోన్‌లో ఉప్పొంగిన ప్రజాభిమానం

● పలు ప్రజా సంఘాలకు చెందిన న్యూ ఇయర్ క్యాలెండర్ల ఆవిష్కరణ ● పాటను ఆవిష్కరించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ● నియోజకవర్గ ప్రజల శుభాకాంక్షలతో ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం ● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు వెల్లడి

నంద్యాల జిల్లా, డోన్, : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నియోజకవర్గం డోన్ లో ప్రజాభిమానం ఉప్పొంగింది. మంత్రికి ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ ప్రజలు పోటెత్తారు. మంత్రితో ఫోటోలు దిగేందుకు యువత, కార్యకర్తలు, ప్రజలు పోటీపడ్డారు. అక్షర దినపత్రిక, ఎస్ టి యు పలు ప్రజా సంఘాలకు చెందిన క్యాలెండర్లను ఆర్థిక శాఖ మంత్రి ఆవిష్కరించారు. డోన్ పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ను కలిసి డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, డోన్ పట్టణం సీఐ ప్రవీణ్ కుమార్, బేతంచెర్ల సీఐ ప్రీతమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, డోన్ మండల తహసీల్దార్ విద్యాసాగర్, ప్యాపిలి మండల ఎంఆర్వో చంద్రశేఖర్ కూడా మంత్రి బుగ్గనని కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు వెల్లడించారు. అనంతరం మంత్రి కార్యాలయం సమీపంలోని సాయి ఫంక్షన్ హాల్ కు పెద్దఎత్తున తరలివచ్చిన స్థానిక ప్రజలను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కలిశారు. డోన్ మండల వైసీపీ నాయకులతో మంత్రి బుగ్గన సమావేశమై అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెప్పారు.



డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్యాపిలి, డోన్ మండలాలలో గ్రామాల వారీగా వచ్చిన జనంతో మమేకమయ్యారు. డోన్, ధర్మవరం, ఎర్రగుంట్ల, వెంకటనాయునిపల్లె, తిమ్మాపురం, చిన్నమల్కాపురం, వెంటపల్లి, ప్యాపిలి, కమ్మగానిగుండ్ల, జర్రానికుంట, దొరపల్లి, మల్లెంపల్లి, కమలాపురం, ఎస్.గుండాల, ఓబులాపురం, మిద్దెపల్లి, ఎద్దుపెంట, చనుగొండ్ల గ్రామాల నుంచి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా హాజరయ్యారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పై అభిమానంతో రూపొందించిన పాటను పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్ వేదికగా మంత్రి బుగ్గన ఆవిష్కరించారు. 'రాయలసీమకు నువ్ వరమంట' రాజేంద్రఅని సాగే పాటలో డోన్ నియోజకవర్గం కోసం ఆయన చేసిన అభివృద్ధి గురించి తెలిపేలా పాటను తీర్చిదిద్దారు. పాట, దృశ్యాలు,వీడియో ఎడిటింగ్ చక్కగా ఉన్నాయని పాటను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించిన సుభాన్ ను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశంసించారు.

### సిబ్బంది సంక్షేమానికే ప్రాధాన్యం...

## అంకితభావంతో పనిచేద్దాం

**ఆర్టీసీ ఎం.డి ద్వారకా తిరుమల రావు**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మీ అందరి సమిష్టి కృషి ఫలితంగా 2023 సంవత్సరంలో సంస్థలో ఉత్తమ గణాంకాలు నమోదయ్యాయని, అదే స్ఫూర్తిగా తీసుకుని ఈ కొత్త సంవత్సరం కూడా మనందరం అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికీ, సంస్థకూ మంచి పేరు తీసుకు వద్దామని ఆర్టీసీ ఎం.డి ద్వారకా తిరుమల రావు అన్నారు. సోమవారం ఆర్టీసీ హౌస్ లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి, ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సంవత్సరం కూడా ఎం.డి. గా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని , ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ద్వారకా తిరుమల రావు తెలిపారు. 2023 సంవత్సరంలో గ్యారేజీ సిబ్బంది మొదలు ఆఫీసర్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో పని చేశారని, అందువల్లే మెరుగైన ఫలితాలు సాధించ గలిగామని, ఈ కొత్త సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తే సంస్థ మరింతగా వృద్ధి సాధిస్తుందని తెలిపారు. త్వరలో కొత్త డిజైన్లతో, కొత్త కొత్త రంగులతో 1500 కొత్త డీజిల్ బస్సులు, అలాగే 1000 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని, ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా బస్సుల నిర్వహణ ఉండాలన్నారు. మంచి బస్సులతో, మంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బస్ స్టేషన్లు, డిపోలు కూడా ఆధునీకరించుకోవలసిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుతున్నట్లు వివరించారు. ప్రయాణికులపైన మనం ఆధారపడి ఉన్నామని ఓ. ఆర్. పెంచుకోవడం వలన సంస్థ టిక్కెట్ రెవెన్యూ పరంగా మంచి ఆదాయాన్ని సాధించగలమని తెలిపారు. గత సంవత్సరం, ఏ ఇతర ఆర్టీసీలలో లేని విధంగా ముందుగా హయ్యర్ పెన్షన్ మన ఉద్యోగులకే లభించిందని తెలిపారు.




# ఆరోగ్యమే మహాభాగ్యం

**నేటి నుంచే జగనన్న ఆరోగ్య సురక్ష-2**

● మంగళవారం నుంచి రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష ● ఆర్నెల్లలో 13,459 ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు ● ప్రతి ఇంటినీ రెండుసార్లు సందర్శించనున్న వాలంటీర్లు ● ఆరోగ్యమిత్రల ద్వారా నాణ్యమైన వైద్య సేవలు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల్ని చేరువ చేసేందుకు ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండో దశ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. రెండవ దశలో తొలుత గ్రామీణ ప్రాంతాలలో, 3వ తేదీ నుంచి పట్టణ ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు మొదలవుతాయి. ఆర్నెల్లపాటు సాగే ఈ రెండోదశ కార్యక్రమంలో 13,945 ఆరోగ్య శిబిరాలను నిర్వహించేందుకు ఏపీ వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసింది. గత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలకు వారి ఇంటి ముంగిటిలోనే పరిష్కారాన్ని, వైద్య సేవల్ని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అవసరమైన సందర్భాలలో నెట్వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తారు. ఈ బాధ్యతను పూర్తిగా ఫ్యామిలీ డాక్టర్, సీహెచ్వోలు, ఎఎన్ఎంలకు అప్పగించారు. వారు చికిత్సానంతరం పేషెంట్లకు అవసరమైన కన్సల్టేషన్ సేవలతో పాటు అవసరమైన మందుల్ని కూడా వారికి అంద జేస్తారు.

జేఏఎస్ తొలి దశ సూపర్హిట్ : తొలిదశలో నిర్వహించిన కార్యక్రమంలో 12,423 ఆరోగ్య శిబిరాలల్ని నిర్వహించడం ద్వారా 1,64,982 మంది పేషెంట్లను డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు తరలించి వారికి ఉచిత వైద్య సేవల్ని అందించారు. తొలిదశ కార్యక్రమంలో సీహెచ్వోలు, ఎఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలలో 1,45,35,705 ఇళ్ళను సందర్శించి 6.45 లక్షల మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. తొలిదశ కార్యక్రమంలో నిర్వహించిన 12,423 ఆరోగ్య శిబిరాలలో 60,27,843 మంది ప్రజలు ఓపి సేవలు అందుకోగా, 1,64,982 మంది పేషెంట్లను ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు తరలించి ఉచిత వైద్య చికిత్సను అందించారు. ఈ నేపథ్యంలో రెండో దశను మరింత విస్తృతస్థాయిలో నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సర్వ సన్నద్ధమైంది.

**ఆరోగ్యమిత్రల ద్వారా నాణ్యమైన వైద్య సేవలు** : వైద్య ఆరోగ్యసేవల్ని అందించే విషయంలో ఏ ఒక్క గ్రామాన్నీ వదిలి పెట్టరాదన్న లక్ష్యాన్ని నిర్ణయించుకున్న రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండోదశ కార్యక్రమానికి ఆరు నెలల వ్యవధిని నిర్దేశించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించేందుకు తొలిదశలో 50 రోజులకు పైగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 60 లక్షల మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేషెంట్లందరినీ ఆరోగ్య శిబిరాలనుండి సిహెచ్వోలు, ఎఎన్ఎంలు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులలోని ఆరోగ్యమిత్రల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేలా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుటుంది. దీంతో పాటు ఈ ప్రక్రియనంతా యాప్ ద్వారా పరిశీలించి పేషెంట్ల రవాణా, ఇతర ఖర్చుల నిమిత్తం రు.500 లని వారికి వైద్య ఆరోగ్య శాఖ అందజేయనుంది.

**ఆరు నెలలపాటు రెండో దశ** : జగనన్న ఆరోగ్య సురక్ష తొలిదశ కార్యక్రమం పూర్తి విజయవంతం కావటంతో రాష్ట్రంలోని అన్ని మండలాలు, పట్టణ ప్రాంతాలలో విస్తరించి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో రెండో దశ కార్యక్రమాన్ని ఆర్నెల్లపాటు నిర్వహించాలని సీఎం జగన్ ఇప్పటికే ఆదేశించారు. రెండోదశ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ఇళ్లల్లో ఉన్న దీర్ఘకాలిక రోగులు, గర్భవతులు, బాలింతలతో పాటు ప్రసవానంతర శిశు సంరక్షణ సేవలు, అన్ని వయస్సుల వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవల్ని అందించనున్నారు. రెండోదశ కార్యక్రమాన్ని మూడు దశల్లో నిర్వహించనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. మొదటి దశలో వైద్య శిబిరాల వివరాలను వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి తెలియజేస్తారు. మొదటి దశలో వాలంటీర్లతో పాటు ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటినీ సందర్శించి రెండోదశ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల వివరాల్ని తెలియజేస్తారు. రెండో దశలో ఆరోగ్యశిబిరాల నిర్వహణ, మూడో దశలో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసిన కేసుల ఫాలోఅప్ సేవల్ని అందజేస్తారు. ఆరోగ్య శిబిరం నిర్వహణా తేదీని ముందు ప్రతి వాలంటీరూ రెండుసార్లు ప్రతి ఇంటికి తిరిగి వివరాలను తెలియజేయాల్సి వుంటుంది.




మొదటి సారి వైద్య శిబిర నిర్వహణకు 15 రోజుల ముందు, రెండోసారి శిబిర నిర్వహణ తేదీని గుర్తు చేసేందుకు మూడు రోజుల ముందు వాలంటీర్లు ఇళ్ళను సందర్శిస్తారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబరాల్ని విలేజ్ హెల్త్ క్లినిక్ లు, పట్టణ వార్డు సచివాలయాల్లో నిర్వహిస్తారు. మొత్తం మండలాలను సమానంగా విభజించి మంగళవారం తొలి అర్ధభాగంలోనూ, శుక్రవార మిగిలిన ప్రాంతాలలోనూ శిబిరాల్ని నిర్వహిస్తారు. కంద పట్టణ ప్రాంతాలలో వార్డు సచివాలయాలలో ప్రతి బుధవారం ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తారు. ఆర్నెల్ల వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని మండలాలు, పట్టణాలలోని గ్రామ, వార్డు సచివాలయాలలో వైద్య సేవలందచేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రతి ఆరోగ్య శిబిరంలో ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లతో కలిపి కనీసం ముగ్గురు డాక్టర్లు, ఒక పారామెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఆర్నెల్ల వ్యవధిలో 13,495 ఆరోగ్య శిబిరాల్ని నిర్వహిస్తారు. ఇందులో 10,032 శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో, 3,922 శిబిరాలు పట్టణ ప్రాంతాలలో నిర్వహిస్తారు. జనవరి నెలలోనే 3,583 శిబిరాలను నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. జగనన్న ఆరోగ్య సురక్ష రెండోదశ కార్యక్రమంలో వైద్య సేవలందించేందుకు జనరల్ మెడిసిన్ 543, గైనకాలజిస్ట్ లు645, జనరల్ సర్జన్లు 349, ఆర్థోపెడిషియన్లు 345 మంది, ఇతర స్పెషలిస్టులు 378 మందిని సిద్ధం చేశారు.

### దుర్గమ్మను దర్శించుకున్న


## పలువురు ప్రముఖులు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ నగర పశ్చిమ శాసనసభ్యు లు వెల్లంపల్లి శ్రీనివాస రావు అమ్మవారి ఆలయమునకు విచ్చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీ ర్వచనము చేయగా ఆలయ కార్యని ర్వాహనాధికారి కె ఎస్ రామరావు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదములు, చిత్రపటం అందిం చారు. రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ వి రవీంద్ర బాబు దంపతులు విచ్చేయగా అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణ మోహన్ కుటుంబసభ్యులతో కలిసి విచ్చేయగా అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాల కృష్ణా రావు దంపతుల వారు విచ్చేయగా అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.



# కొత్త సంవత్సరం రెడీ







## ఈ ఏడాది అంతా ఆటలే ఆటలు

2024లో కొత్త సంవత్సరం క్రీడల్లో అపూర్వంగా ఉండేందుకు సిద్ధమైంది. స్పోర్ట్స్ క్యాలెండర్ వురుషుల మరియు మహిళల టి20 ప్రపంచ కప్లు, యూరోలు, ఒలింపిక్స్ మరియు పారాలింపిక్స్ వంటి ప్రధాన ఈవెంట్లతో అసాధారణమైన క్రీడా సంవత్సరంగా కనిపిస్తోంది. క్రికెట్ సిరీస్ల ఉత్కంఠ నుండి పారిస్ 2024 ఒలింపిక్స్ వరకు, క్రీడా ఔత్సాహికులు ఉత్కంఠభరితమైన మరియు యాక్షన్తో నిండిన సంవత్సరం కోసం ఎదురుచూడవచ్చు. ఇది చాలా కాలంగా అత్యంత రద్దీగా ఉండే క్రీడా సంవత్సరాల్లో ఒకటిగా 2024 నిలవ బోతోంది. క్రీడా ప్రేమికులకు అందుబాటులో ఉన్న వాటి గురించి నెలవారీగా ఏఏ క్రీడలు జరగనున్నాయో సూర్య ప్రత్యేకంగా మీకు అందిస్తోంది.

### జనవరి



వురుషుల క్రికెట్: భారత దక్షిణాఫ్రికా పర్యటన (2వ టెస్టు: జనవరి 3), ఆఫ్ఘనిస్తాన్ భారత పర్యటన (3 టి20లు: జనవరి 11 నుండి 17 వరకు), ఇంగ్లండ్ భారత పర్యటన (5 టెస్టులు: జనవరి 25 – మార్చి 11); దక్షిణాఫ్రికాలో అండర్-19 ప్రపంచ కప్ (జనవరి 17 – ఫిబ్రవరి 11)

మహిళల క్రికెట్: ఆస్ట్రేలియా భారత పర్యటన (3వ వన్డే: జనవరి 2; 3 టీ20లు: జనవరి 5-9).

బ్యాడ్మింటన్: న్యూఢిల్లీలో ఇండియన్ ఓపెన్ (జనవరి 16-21); మలేషియా ఓపెన్ (జనవరి 9 – 14).

హాకీ: రాంచీలో మహిళల ఒలింపిక్ క్వాలిఫైయర్స్ (జనవరి 13-19). వరుసగా మూడోసారి ఒలింపిక్స్కు వెళ్లాలని చూస్తున్న భారత జట్టుకు భారీ ఈవెంట్

టెన్నిస్: ఆస్ట్రేలియన్ ఓపెన్ (జనవరి 14-28). 12 నెలల తర్వాత రాఫెల్ నాదల్ తిరిగి కోర్టుకు వచ్చాడు

వురుషుల ఫుట్బాల్: దోహాలో జరిగే ఆసియా కప్ (జనవరి 12 – ఫిబ్రవరి 10) కొత్త ఊవుతో, భారత ఫుట్బాల్ జట్టు ఆసియా కప్లో ఆస్ట్రేలియా, ఉజ్బెకిస్తాన్ మరియు సిరియాలోని ముగ్గురు ఉన్నత ర్యాంక్ ప్రత్యర్థులతో ఆడనుంది.

### ఫిబ్రవరి



వురుషుల క్రికెట్: భారత్లో ఇంగ్లండ్ పర్యటన కొనసాగుతోంది.

ఉమెన్స్ క్రికెట్: ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (టిబిఏ). చాలా కాలం పాటు మహిళల ఆట వురుషుల వెర్షన్ నుండి దాని గుర్తింవును పొందవలసి వచ్చింది. డబ్ల్యూపిఎల్ విజయవంతంగా ప్రారంభించడంతో 2023లో ఇది మారిపోయింది. ప్రసార హక్కుల కోసం మహిళల ఆట చివరకు చూపించడానికి రూ. 951 కోట్లు మరియు ఐదు ఫ్రాంచైజీలకు రూ. 4,669 కోట్లు చెల్లించడం విశేషం.

వెయిట్లిఫ్టింగ్: ఆసియా ఛాంపియన్షిప్స్ (ఫిబ్రవరి 3-10). మీరాబాయి చాను ఫిట్నెస్లోకి తిరిగి రావాలని మరియు ఫిబ్రవరి-మార్చి 2024 నుండి మళ్లీ పోటీ చేయడం ప్రారంభిస్తుంది.

### మార్చి




వురుషుల క్రికెట్: భారత్లో ఇంగ్లాండ్ పర్యటన కొనసాగుతోంది; ఇండియన్ ప్రీమియర్ లీగ్ (టిబిఏ). 20 లీగ్లు ప్రపంచవ్యాప్తంగా వుట్టగొడుగుల్లా వుట్టుకొస్తున్న తరుణంలో మరియు ఆర్థికంగా నిలదొక్కుకున్నట్లు కనిపిస్తున్న సమయంలో, ఐపిఎల్ బెంచ్మార్క్గా స్థిరపడింది. ఐపిఎల్ ఏ ఇతర క్రీడా ఈవెంట్ల కంటే ప్రవాసులతో సహా భారతీయ జనాభాలోని పెద్ద నియోజకవర్గాన్ని అందిస్తుంది.

బ్యాడ్మింటన్: ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ (మార్చి 12-17).

గోల్ఫ్: ప్లేయర్స్ ఛాంపియన్షిప్ (మార్చి 11-17).


వెయిట్లిఫ్టింగ్: ఐడబ్ల్యూఎఫ్ ప్రపంచ కప్ (మార్చి 31 – ఏప్రిల్ 11) ఇది ఒలింపిక్ క్వాలిఫైయింగ్ ఈవెంట్. మీరాబాయి అప్పటికి పూర్తి ఫిట్నెస్ను తిరిగి పొంది తిరిగి పోటీలోకి రావాలని ఆశించవచ్చు.

### ఏప్రిల్

వురుషుల క్రికెట్: ఐపీఎల్ కొనసాగుతోంది.

అథ్లెటిక్స్: డైమండ్ లీగ్ (ఏప్రిల్ 20 మరియు 27).

బ్యాడ్మింటన్: థామస్ మరియు ఉబెర్ కప్ (ఏప్రిల్ 28 – మే 5). 2022 థామస్ కప్ విజయం భారత బ్యాడ్మింటన్లో కొత్త విప్లవానికి నాంది పలికింది. ఇది చారిత్రాత్మకమైన మొదటిది మరియు షట్లర్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. 2024లో, హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్య సేన్ మరియు సాత్విక్సాయిరాజ్ రంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి డబుల్స్ ద్వయం వంటి భారత ఆటగాళ్లు పారిస్ ఒలింపిక్స్కు ముందు తమ సన్నద్ధతను అంచనా వేయడానికి పనికివస్తుంది.




వెయిట్ లిఫ్టింగ్: ఐడబ్ల్యూఎఫ్ ప్రపంచ కప్ కొనసాగుతోంది

గోల్ఫ్: ది మాస్టర్స్ (ఏప్రిల్ 8 – 14)

### మే

వురుషుల క్రికెట్: ఐపీఎల్ కొనసాగుతోంది.

బ్యాడ్మింటన్: థామస్ అండ్ ఉబర్ కప్ కొనసాగుతోంది

షూటింగ్: ఒలింపిక్స్కు ఎంపిక ట్రయల్స్ (న్యూఢిల్లీలో మే 3 మరియు భోపాల్లో మే 23) ఆసియా క్రీడల్లో 7 స్వర్ణాలతో సహా 21 పతకాలు, కొన్ని సంవత్సరాల తర్వాత భారత షూటింగ్ పైకి ఎగబాకాయి. ఆశలు చిగురించాయి మరియు అభిమానులు ఇప్పుడు జూలైలో జరిగే ఒలింపిక్స్లో మంచి ప్రదర్శనను ఆశిస్తున్నారు. రియో 2016 మరియు టోక్యో 2020 ఒలింపిక్ క్రీడలలో పతకం గెలవకపోవడం నుండి 21 పతకాలు సాధించడం మరియు 2023లో హాంగ్జౌ ఆసియా క్రీడలలో లెక్కింవు వరకు, భారత షూటింగ్లో జరిగిన మార్పు ఒక మనోహరమైన కథ.

టెన్నిస్: ఫ్రెంచ్ ఓపెన్ (మే 20 – జూన్ 9).

గోల్ఫ్: ఛాంపియన్షిప్ (మే 13 – 19).

### జూన్



వురుషుల క్రికెట్: టి20 ప్రపంచ కప్ (జూన్ 4 – 30). ఐసిసి ట్రోఫీ కరువును ముగించడానికి భారతదేశానికి ఇది మరో అవకాశం మరియు యుఎస్లో భారతదేశం యొక్క చాలా మ్యాచ్లతో, లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్ ప్రోగ్రామ్లో చేర్చబడిన తర్వాత టోర్నమెంట్ ఆటకు ప్రధాన వునరుద్ధరణను ఇస్తుందని భావిస్తున్నారు. భారతదేశం కొత్త రూపాన్ని కలిగి ఉన్న జట్టును రంగంలోకి దించవచ్చు మరియు రోహిత్ శర్మ భారతదేశానికి కెప్టెన్గా కొనసాగాలా వద్దా మరియు విరాట్ కోహ్లీ జట్టులో చోటు దక్కించుకుంటాడా అనే దానిపై భారీ ఆసక్తి ఉంది.

వురుషుల ఫుట్బాల్: యూరోపియన్ ఛాంపియన్షిప్ (జూన్ 14 – జూలై 14). సాపేక్షంగా తక్కువ ఖతార్ 2022 తర్వాత, జర్మనీ మరియు స్పెయిన్ తమ ఫుట్బాల్ను తిరిగి ట్రాక్లోకి తీసుకురావాలని కోరుకుంటాయి.

గోల్ఫ్: యుఎస్ ఓపెన్ (జూన్ 10 – 16).

బ్యాడ్మింటన్: ఇండోనేషియా ఓపెన్ (జూన్ 4 – 9).

### జూలై



వురుషుల ఫుట్బాల్: యూరో 2024 కొనసాగుతోంది.

టెన్నిస్: వింబుల్డన్ (జూలై 1 – 14).

బహుళ-క్రీడ: పారిస్ 2024 ఒలింపిక్స్ (జూలై 26 – ఆగస్టు 11) పతకాల సంఖ్యను అంచనా వేయడం కొంతవరకు అహేతుకం. కానీ టోక్యో 2020 నుండి భారతదేశం ఇప్పుడు సవాలును ఎదుర్కొనేందుకు సన్నద్ధమైన పతక విజేతల సంఖ్య మరియు విభాగాల సంఖ్యను చెప్పడానికి సరిపోతుంది. రెండంకెల పతకాలు పెద్ద కల కాదు.

వురుషుల ఫుట్బాల్: యూరోపియన్ ఛాంపియన్షిప్ కొనసాగుతోంది.

గోల్ఫ్: ది ఓపెన్ (జూలై 15 – 21)

### ఆగస్టు



టెన్నిస్: యుఎస్ ఓపెన్ (ఆగస్టు 26 – సెప్టెంబర్ 8).

మల్టీ-స్పోర్ట్: పారిస్ ఒలింపిక్స్ కొనసాగుతోంది; పారాలింపిక్స్ (ఆగస్టు 28 – సెప్టెంబర్ 8). పారా-అథ్లెట్లకు సెండ్-ఆఫ్లు ఇచ్చిన విధానం నుండి ముందుకు వచ్చిన స్పాన్సర్ల సంఖ్య వరకు, భారతదేశంలో పారాలింపిక్స్కు ఎట్టకేలకు ఫలితం దక్కుతోంది. పారిస్ దూరం ద్వారా భారతదేశం యొక్క అత్యుత్తమ పారాలింపిక్స్ కావచ్చు.

### సెప్టెంబర్



వురుషుల క్రికెట్: బంగ్లాదేశ్ టూర్ ఆఫ్ ఇండియా (2 టెస్టులు, 3 టీ20లు: టిబిఏ)

ఉమెన్స్ క్రికెట్: టి20 వరల్డ్ కప్ (టిబిఏ). వారి వురుషుల మాదిరిగానే, భారతీయ మహిళల జట్టు క్రమం తప్పకుండా ఐసిసి ఈవెంట్ల నాకౌట్ రౌండ్లకు చేరుకుంటారు . 2018 లేదా 2020 లేదా 2023 అయినా, సెమీ-ఫైనల్ లేదా ఫైనల్లో విసిరే ముందు భారత మహిళల జట్టు అంతటా మంచి క్రికెట్ ఆడింది. రెండు బ్యాక్ టు బ్యాక్ టెస్ట్ విజయాలు – ఇంగ్లాండ్ మరియు ఆస్ట్రేలియా స్వదేశంలో – మళ్లీ వారి అభిమానులకు మరో టి20 ప్రపంచ కప్కి వెళ్లే ఆశావాదాన్ని అందించాయి. బంగ్లాదేశ్లో పరిస్థితులు భారతదేశం కంటే చాలా భిన్నంగా ఉండవు. ఇది వారి 1983 క్షణం కాగలదా? అన్నది చూడాలి

అథ్లెటిక్స్: బ్రస్సెల్స్లో డైమండ్ లీగ్ ఫైనల్స్ (సెప్టెంబర్ 13 – 14)

మోటార్స్పోర్ట్: మోటో జిపి ఇండియా (సెప్టెంబర్ 20 – 22)

బ్యాడ్మింటన్: చైనా ఓపెన్ (సెప్టెంబర్ 17 – 22)




### అక్టోబర్




మహిళల క్రికెట్: టీ20 ప్రపంచకప్ కొనసాగుతోంది.

వురుషుల క్రికెట్: న్యూజిలాండ్ భారత పర్యటన (3 టెస్ట్: టిబిఏ). డబ్ల్యుటిసి ఫైనల్ను లెక్కించేందుకు, స్వదేశంలో న్యూజిలాండ్తో జరిగే ఈ మూడు టెస్టుల సిరీస్ భారత్కు కీలకం.

బ్యాడ్మింటన్: డెన్మార్క్ ఓపెన్ (అక్టోబర్ 15 –20).

### నవంబర్



వురుషుల క్రికెట్: ఆస్ట్రేలియాలో భారత పర్యటన (5 టెస్టులు: టిబిఏ). ప్రపంచ క్రికెట్లోని భారతదేశం మరియు ఆస్ట్రేలియా రెండు పవర్హౌస్లు పాల్గొననున్నాయి. ప్రతి ఒక్కటి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్లో ఫైనల్స్కు చేరుకోవడం మరియు వారి అభిమానులకు ఖచ్చితమైన నూతన సంవత్సర బహుమతిని అందించడం లక్ష్యంగా పెట్టుకుందనటంలో సందేహం లేదు . 2018 మరియు 2021లో సిరీస్ విజయాలతో భారత్కు, ఈ సిరీస్ కింద హ్యాట్రిక్ విజయాల అరుదైన అవకాశాన్ని అందిస్తుంది.

టెన్నిస్: డబ్ల్యూటిపి ఫైనల్స్ (నవంబర్ 3 – 10), ఏటిపి ఫైనల్స్ (నవంబర్ 10 – 17).

బ్యాడ్మింటన్: సయ్యద్ మోదీ ఇండియా ఇంటర్నేషనల్ (నవంబర్ 26 – డిసెంబర్ 1).

### డిసెంబర్




వురుషుల క్రికెట్: ఆస్ట్రేలియాలో భారత పర్యటన కొనసాగుతోంది. 2018 మరియు 2021లో గెలిచిన తర్వాత భారతదేశం వరుసగా మూడవ బాక్సింగ్ డే టెస్ట్ విజయంపై దృష్టి సారిస్తుంది. సంవత్సరాలుగా, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్లు చాలా మంది సందర్శించే జట్లపై స్వదేశంలో విజయాలందుకున్నారు. అయితే . భారతదేశానికి ఈ సంవత్సరం ముగింవు పోటీని ప్రత్యేకంగా చేస్తుందన్నది కొందరి వాదన

మహిళల క్రికెట్: ఆస్ట్రేలియా పర్యటన (3 ఓడిఐలు: టిబిఏ), వెస్టిండీస్ భారత పర్యటన (3 ఓడిఐలు, 3 టి20లు: టిబిఏ)

బ్యాడ్మింటన్: బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ పర్యటన





## బాధతో విలవిలలాడిన కోహ్లి.. కన్నీటితో ఎదురుగా రోహిత్

2023 సంవత్సరం ముగిసింది. ఈ ఏడాదిలో ప్రపంచ విజేతగా నిలిచే రెండు అవకాశాలను టీమిండియా చేజార్చుకుంది. రెండేళ్లుగా కష్టపడి వరల్డ్ టెస్టు ఛాంపియన్ ఫైనల్కు చేరి తుదిమెట్టులో బోల్తాపడింది. దాదాపు నెలన్నర పాటు సాగిన వన్డే వరల్డ్ కప్లోనూ అదేపరిస్థితి ఎదురైంది. టోర్నీ ఆద్యంతం ఎదురులేని భారత్గా వరుస విజయాలు సాధించి.. ఫైనల్ ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది.అయితే తాజాగా వరల్డ్ కప్ ఫైనల్కు సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట్లో వైరల్గా మారింది. ఆస్ట్రేలియా విజయం సాధించిన అనంతరం కెమెరాలన్నీ దాదావు సంబరాలపై ఎక్కువగా ఫోకస్ చేశాయి. తర్వాత టీమిండియా ఆటగాళ్ల భావోద్వేగాలపై కొంతమేర దృుష్టి పెట్టాయి. అయితే ఫైనల్ ఓటమి అనంతరం కోహ్లి ఎమోషనల్ వీడియో ఒకటి తాజాగా బయటకువచ్చింది .సిరాజ్ వేసిన 43 ఓవర్ ఆఖరి బంతికి మాక్స్వెల్ రెండు పరుగులు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు. తర్వాత ఆస్ట్రేలియా ఆటగాళ్లంతా మైదానంలోకి దూసుకొచ్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సమయంలో కోహ్లి బాధతో విలవిలలాడిపోయాడు. బాధను దిగమింగుతూ వికెట్ల వద్దకు వచ్చి తన క్యాప్తో బెయిల్స్ను పడగొట్టి అలానే కాసేవు ఉండిపోయాడు. మరోవైపు అదే టైమ్లో రోహిత్ సహచరులతో కలిసి కన్నీటితో విరాట్ ముందుకు వచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. కోహ్లి, రోహిత్ను ఇలా చూస్తుంటే బాధగా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ప్రపంచకప్లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ టీమిండియా విజయాల్లో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. కోహ్లి ఇన్నింగ్స్కు ఇరుసులా మారితే రోహిత్ ఆదినుంచే ప్రత్యర్థిపై దాడికి దిగుతూ పైచేయి సాధించారు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లి, రోహిత్ తొలి రెండు స్థానాల్లో నిలిచారు.

# ఈ ఏడాది టీమిండియా బిజీ బిజీ..





## రేపటి నుంచి సౌతాఫ్రికాతో రెండో టెస్టు

● భారత్‌లో పర్యటించనున్న ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా
● శ్రీలంకలో పర్యటించనున్న టీమిండియా ● ఏప్రిల్-మే మధ్య ఐపీఎల్ ● జూన్‌లో టీ20 ప్రపంచకప్

వరుస షెడ్యూళ్లతో ఈ ఏడాది టీమిండియా బిజీబిజీగా గడపనుంది. ప్రపంచకప్ ఫైనల్లో దారుణ ఓటమి సగటు క్రికెట్ అభిమానికి తీవ్ర నిరాశను మిగిల్చినా ఈ ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ను గెలుచుకుని దేశానికి మరో కప్ అందించాలని రోహిత్ సేన పట్టుదలగా ఉంది. ఈ ఏడాది భారత జట్టు స్వదేశంతోపాటు విదేశాల్లోనూ పలు సిరీస్లు ఆడనుంది.

ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు దక్షిణాఫ్రికాతో కేప్టౌన్లో రెండో టెస్టు జరుగుతుంది. ఆ తర్వాత ఈ నెల 11 నుంచి ఆఫ్ఘనిస్థాన్తో మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ ప్రారంభం అవుతుంది. 11న మొహాలీలో తొలి మ్యాచ్ జరగనుండగా 14న ఇండోర్లో, 17న బెంగళూరులో రెండు, మూడు టీ20లు జరుగుతాయి. ఇదే నెలలో ఇంగ్లండ్ జట్టు భారత్లో పర్యటించి 5 టెస్టులు ఆడుతుంది. జనవరి 25 నుంచి 29 వరకు జరగనున్న తొలి టెస్టుకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుండగా, ఫిబ్రవరి 2-6 మధ్య విశాఖపట్టణంలో రెండో టెస్టు, 15-19 మధ్య రాజ్కోట్లో మూడో టెస్టు జరుగుతుంది. 23 నుంచి 27 వరకు జరగనున్న నాలుగో టెస్టుకు రాంచీ, మార్చి 7 నుంచి 11 వరకు జరగనున్న ఐదో టెస్టుకు ధర్మశాల ఆతిథ్యమిస్తాయి.

ఏప్రిల్-మే మధ్య ఇండియన్ ప్రీమియర్ లీగ్ కారణంగా అంతర్జాతీయ మ్యాచ్లకు విరామం లభించనుంది.

ఆ తర్వాత జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్కు వెస్టిండీస్, అమెరికా ఆతిథ్యమిస్తాయి. జులైలో భారత జట్టు శ్రీలంకలో పర్యటిస్తుంది. ఈ సందర్భంగా మూడు వన్డేలు, అంతే సంఖ్యలో టీ20లు ఆడుతుంది. సెప్టెంబరులో బంగ్లాదేశ్ జట్టు భారత్లో పర్యటించి రెండు టెస్టులు, మూడు టీ20లు ఆడుతుంది. అక్టోబరులో భారత జట్టు స్వదేశంలో న్యూజిలాండ్తో మూడు టెస్టులు ఆడుతుంది. నవంబర్, డిసెంబర్లో భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించి ఐదు టెస్టులు ఆడుతుంది.

## మెస్సీ ధరించే 10వ నెంబర్ జెర్సీని మరెవరికీ కేటాయించకూడదని నిర్ణయం

● మారడోనాకు లభించని గౌరవం మెస్సీ సొంతం
● మెస్సీ రిటైర్మెంట్ తర్వాత ఆ జెర్సీని పక్కన పెట్టేస్తామని వెల్లడి
● కొత్తగా వచ్చే ఆటగాళ్లకు ఆ నెంబర్‌ను కేటాయించబోమని స్పష్టీకరణ



ప్రపంచ ఫుట్ బాల్ చరిత్రలో అర్జెంటీనా దిగ్గజాలు డిగో మారడోనా, లియోనెల్ మెస్సీ ఇద్దరూ ఎప్పటికీ నిలిచిపోతారు. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసే ఆటతీరుతో వారు సాకర్ ప్రపంచంపై తమదైన ముద్రను వేశారు. అయితే, మారడోనాకు లభించని గౌరవం మెస్సీకి లభించింది. మెస్సీ ధరించే 10వ నెంబర్ జెర్సీని మరెవరికీ కేటాయించకూడదని, ఆ జెర్సీకి శాశ్వతంగా ముగింపు పలకాలని అర్జెంటీనా ఫుట్ బాల్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. మెస్సీ జెర్సీని మరెవరికీ ఇవ్వకూడదని తీర్మానించినట్టు అర్జెంటీనా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు క్లాడియో తపయా వెల్లడించారు. అంతర్జాతీయ క్రికెట్ కు మెస్సీ వీడ్కోలు పలికిన తర్వాత అతని జెర్సీని పక్కన పెట్టేస్తామని చెప్పారు. కొత్తగా జట్టులోకి వచ్చే మరెవరికీ ఆ నెంబర్ జెర్సీని కేటాయించబోమని తెలిపారు. తమ దేశ దిగ్గజ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తాము చేయగలిగిన చిన్న పని ఇదేనని చెప్పారు. మరోవైపు అర్జెంటీనా ఫుట్ బాల్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం పట్ల మెస్సీ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పొరబాటున షహీన్‌ను కెప్టెన్ చేశారు

● షాహిద్ అఫ్రిది ● అల్లుడిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన అఫ్రిది
● పాకిస్థాన్ టీ20 కెప్టెన్‌గా షహీన్ అఫ్రిది
● రిజ్వాన్ కెప్టెన్ అయితే బాగుండేదన్న షాహిద్ అఫ్రిది




వరల్డ్ కప్ లో ఘోర వైఫల్యం తర్వాత పాకిస్థాన్ క్రికెట్ జట్టులో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. కెప్టెన్ గా బాబర్ అజామ్ ను తప్పించి, ఒక్కో ఫార్మాట్ కు ఒక్కో కెప్టెన్ ను నియమించారు. టీ20 ఫార్మాట్ లో యువ ఫాస్ట్ బౌలర్ షహీన్ అఫ్రిదికి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు.

అయితే, షహీన్ అఫ్రిదికి పిల్లనిచ్చిన మామ, పాక్ క్రికెట్ దిగ్గజం షాహిద్ అఫ్రిది ఈ అంశంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మహ్మద్ రిజ్వాన్ కు కెప్టెన్సీ ఇస్తారని భావించానని, కానీ పొరబాటున షహీన్ అఫ్రిదికి కెప్టెన్సీ ఇచ్చినట్టుందని చమత్కరించాడు.

మహ్మద్ రిజ్వాన్ గొప్ప యోధుడు అని, నైపుణ్యాలను ఏ స్థాయిలో, ఎంతవరకు ఉపయోగించుకోవాలో అతడి తెలుసని అఫ్రిది కొనియాడాడు. నేను రిజ్వాన్ ను టీ20 కెప్టెన్ గా చూడాలనుకున్నాను. కానీ షహీన్ కెప్టెన్ అయిపోయాడు అంటూ వ్యాఖ్యానించారు.

ఓ కార్యక్రమంలో షాహిద్ అఫ్రిది ఈ వ్యాఖ్యలు చేశాడు. ఆ సమయంలో షహీన్ అఫ్రిది, రిజ్వాన్ కూడా వేదికపై ఉన్నారు. మామ గారి సరదా వ్యాఖ్యలకు షహీన్ నవ్వులు చిందించాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

## డేవిడ్ వార్నర్ వన్డేలకూ గుడ్‌బై



మరో రెండు రోజుల్లో తన కెరీర్లో చివరి టెస్టు ఆడుతున్న ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సంచలన ప్రకటన చేశాడు. వన్డేలకు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఇదే సరైన సమయంగా భావిస్తున్నాని తెలిపాడు. అయితే ఫామ్, ఫిట్నెస్తో ఉంటే 2025లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటానని వివరించాడు.”వన్డే క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నా. భారత్లో ప్రపంచకప్ను సాధించాం. అది ఎంతో గొప్ప విషయం. వన్డేలకు కూడా వీడ్కోలు పలకడం సరైన నిర్ణయంగా భావిస్తున్నా. ఈ నిర్ణయంతో ప్రపంచవ్యాప్తంగా లీగ్లు ఆడేందుకు వీలు ఉంటుంది. అలాగే జట్టులో మరికొందరికి అవకాశం లభించి మరింత ముందుకు వెళ్తుంది. 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ ఉంది.అయితే ఈ రెండేళ్లలో ఫామ్తో పరుగులు సాధిస్తుంటే, జట్టుకు నేను అవసరమని భావిస్తే.. అందుబాటులో ఉంటా”

”నా నిర్ణయం స్వేచ్ఛగానే తీసుకున్నా. మాకు ఎదురైన పరిస్థితుల్లో భారత్లో విజేతగా నిలబడటం ఓ అద్భుతం. ప్రపంచకప్లో వరుసగా మేం తొలి రెండు మ్యాచ్లు ఓడిపోయాం. అప్పుడు ఒకరికొకరు అండగా నిలుస్తూ విజయాలు సాధించాం. మాక్స్వెల్ వీరోచిత పోరాటం, భారత్తో జరిగిన ఫైనల్, దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీఫైనల్ కమిన్స్ ఆటతీరు, కెప్టెన్సీ ఎంతో గొప్పగా ఉంది” అని వార్నర్ మాట్లాడాడు.ఆస్ట్రేలియా తరవున వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆరో బ్యాటర్ డేవిడ్ వార్నర్. 161 మ్యాచ్లో 45 సగటుతో 6932 పరుగులు చేశాడు. అలాగే అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన రెండో ఆసీస్ ప్లేయర్గా వార్నర్ నిలిచాడు. వన్డేల్లో రికీ పాంటింగ్ 29 సెంచరీలు సాధించగా, వార్నర్ 22 శతకాలు సాధించాడు. మరోవైపు జనవరి 03న సిడ్నీ వేదికగా వార్నర్ ఆఖరి టెస్టును ఆడుతున్నాడు. కాగా, వన్డేలు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన వార్నర్ టీ20ల్లో కొనసాగనున్నాడు. అలాగే ఇతర ఫ్రాంచైజీ లీగుల్లో పాల్గొనున్నాడు.

## ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్‌లో సత్తా చాటుతున్న ‘చౌదరి’

● బిగ్ బాష్ లీగ్ లో హెూబర్ట్ హరికేన్స్ జట్టుకు ఆడుతున్న నిఖిల్ చౌదరి ● గతంలో పంజాబ్ తరఫున అండర్-22 వరకు ఆడిన వైనం ● 2019లో ఐపీఎల్ సెలెక్షన్ లో ఫెయిల్ ● ఆ తర్వాత విహారయాత్ర కోసం ఆస్ట్రేలియా పయనం ● కరోనా సంక్షోభం కారణంగా అక్కడే చిక్కుకుపోయిన చౌదరి

ఐపీఎల్ లో ఆడేందుకు విదేశీ క్రికెటర్లను ఆహ్వానిస్తున్న బీసీసీఐ... టీమిండియా క్రికెటర్లు విదేశీ లీగ్ ల్లో ఆడేందుకు మాత్రం అనుమతించడంలేదు. కానీ, మనవాడు ఒకడు ఆస్ట్రేలియాలోని బిగ్ బాష్ లీగ్ లో సత్తా చాటుతున్నాడు. అతడి పేరు నిఖిల్ చౌదరి.27 ఏళ్ల నిఖిల్ చౌదరి ప్రధానంగా ఆల్ రౌండర్. బిగ్ బాష్ లీగ్ లో హోబర్ట్ హరికేన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెల్బోర్న్ స్టార్స్ తో జరిగిన మ్యాచ్ లో నిఖిల్ చౌదరి ఆల్ రౌండ్ ప్రదర్శన కనబరిచాడు. బ్యాటింగ్ లో 16 బంతుల్లోనే 32 పరుగులు చేసిన చౌదరి... అనంతరం బౌలింగ్ లో రెండు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. నిఖిల్ చౌదరి భారత్ కు చెందిన క్రికెటర్ అయినప్పటికీ, ఆస్ట్రేలియా గడ్డపై జరిగే బిగ్ బాష్ లీగ్ లో ఆడడం వెనుక ఆసక్తి కలిగించే కథ ఉంది. నిఖిల్ చౌదరి స్వస్థలం ఢిల్లీ. అయితే అతడి తల్లిదండ్రులు చాలాకాలం కిందటే పంజాబ్ కు తరలి వెళ్లారు. క్రికెట్ పై ఆసక్తి పెంచుకున్న నిఖిల్ చౌదరి పంజాబ్ రాష్ట్ర క్రికెట్ సంఘం తరఫున అండర్-19, అండర్-22 లెవల్లో రాణించాడు. ఇక రంజీలకు ఎంపికవుతాడు అనుకున్న తరుణంలో కథ మలుపుతిరిగింది. 2019లో ఐపీఎల్ లో ఆడేందుకు ముంబయి ఇండియన్స్ సెలెక్షన్ ట్రయల్స్ కు రెండు సార్లు హాజరయ్యాడు కానీ, ఎంపిక కాలేదు.

ఆ తర్వాత ఓసారి విహారయాత్ర కోసం ఆస్ట్రేలియా వెళ్లాడు. ఎవరికి ఎప్పుడు ఎలా అవకాశం వస్తుందో తెలియదు అనడానికి చౌదరి ఉదంతమే నిదర్శనం. మనవాడు ఆస్ట్రేలియాలో అడుగుపెట్టగానే, కొన్నిరోజులకే ప్రపంచవ్యాప్తంగా కరోనా సంక్షోభం తలెత్తింది. ఆస్ట్రేలియా దేశం తన సరిహద్దులను మూసేసింది. దాంతో నిఖిల్ చౌదరి ఆస్ట్రేలియా నగరం బ్రిస్బేన్ లో చిక్కుకుపోయాడు. కొన్నాళ్లు ఇబ్బంది పడిన చౌదరి... ఆ తర్వాత ఆస్ట్రేలియా సంస్కృతికి అలవాటుపడ్డాడు. ఇక ఆస్ట్రేలియానే తన ఇల్లు అని భావించి, అక్కడే తన క్రికెట్ భవిష్యత్తును వెతుక్కోవాలని నిర్ణయించుకున్నాడు.

బ్రిస్బేన్ లోని ఓ మెక్సికన్ రెస్టారెంట్ లో పనికి కుదిరాడు. అంతేకాదు, ఆస్ట్రేలియా పోస్టల్ డిపార్ట్ మెంట్ లో కొరియర్ బాయ్ గానూ పనిచేశాడు. అయితే క్రికెటర్ గా ఎదగాలన్న తన లక్ష్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయలేదు. స్థానికంగా నార్తర్న్ సబర్బ్ క్లబ్ తరఫున క్రికెట్ ఆడేవాడు. స్వతహాగా ప్రతిభావంతుడు కావడంతో స్వల్ప కాలంలోనే గుర్తింపు పొందాడు. ఆ సమయంలో నార్తర్న్ సబర్బ్ జట్టుకు ఆసీస్ మాజీ ఆటగాడు జేమ్స్ హోప్స్ కోచ్ గా ఉన్నాడు. తర్వాతి కాలంలో జేమ్స్ హోప్స్ బిగ్ బాష్ జట్టు హోబర్ట్ హరికేన్స్ కోచ్ గా నియమితుడయ్యాడు.

ఈ పరిణామం నిఖిల్ చౌదరికి కలిసొచ్చింది. ధాటిగా బ్యాటింగ్ చేయడంతో పాటు, ఆఫ్ స్పిన్ బౌలింగ్ తోనూ రాణిస్తాడన్న నమ్మకంతో జేమ్స్ హోప్స్... నిఖిల్ చౌదరిని బిగ్ బాష్ కాంట్రాక్టుకు సిఫారసు చేశాడు. అతడి ప్రయత్నం ఫలించి, నిఖిల్ చౌదరిని హోబర్ట్ హరికేన్స్ జట్టులోకి తీసుకుంది. ఈ సీజన్ లో



చౌదరి అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ రాణిస్తూ తన కెరీర్ కు బాటలు వేసుకుంటున్నాడు. కాగా, చౌదరి వికెట్ తీసినప్పుడు ఆవేశంగా తొడకొట్టే తీరు భారత సీనియర్ ఓపెనర్ శిఖర్ ధావన్ ను గుర్తుకుతెస్తుంది.

## సిక్సర్ల మోత మోగించిన విరాట్ కోహ్లి..



దక్షిణాఫ్రికా పర్యటనలో భారత్ చివరి పోరుకు సిద్ధమైంది. కేప్టౌన్ వేదికగా జనవరి 3వ తేదీ నుంచి సఫారీసేనతో రెండో టెస్టు ఆడనుంది. రెండు టెస్టుల సిరీస్ను సమం చేసుకోవాలంటే టీమిండియా ఆఖరి టెస్టులో తప్పక గెలవాల్సి ఉంది. సెంచూరియన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో రోహిత్ సేన ఘోరపరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.


అయితే రెండో టెస్టు కోసం భారత ప్లేయర్లు తీవ్రంగా సన్నద్ధమవుతున్నారు. విజయం సాధించి విమర్శకుల నోళ్లు మూయించాలని పట్టుదలతో కఠోర సాధన చేస్తున్నారు. రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, యశస్వీ జైస్వాల్ మినహా మిగిలిన అందరూ ప్రాక్టీస్లో పాల్గొన్నారు. అయితే టీమిండియా ప్రాక్టీస్కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది. దీనిలో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. సీనియర్ స్పిన్నర్ అశ్విన్ బౌలింగ్లో సిక్సర్ బాదాడు.

అలాగే ఎడమచేతి వాటం అయిన నెట్ బౌలర్ను, మరో ఇండియన్ పేసర్ను కూడా కోహ్లి వదిలిపెట్టలేదు. అతడి బౌలింగ్లో విధ్వంసకరంగా బ్యాటింగ్ చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. కాగా, తొలి టెస్టులో మిస్ అయిన 81వ సెంచరీ రెండో టెస్టులో కోహ్లి సాధించేలా ఉన్నాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
మంగళవారం
2 జనవరి 2024
10
సూర్య సినిమా

# నైట్ షిఫ్ట్ రికార్డ్స్
## మ్యూజిక్ లేబుల్ ఆవిష్కరణ

నైట్ షిఫ్ట్ స్టూడియోస్ తన తాజా వెంచర్ 'నైట్ షిఫ్ట్ రికార్డ్స్'ని ప్రకటించడం పట్ల ఎంతో సంతోషంగా ఉంది. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ సరిహద్దు



లను చెరిపేస్తూ, వివిధ మాధ్యమాల్లో ఆకర్షణీయమైన కంటెంట్ సృష్టిస్తూ, డైనమిక్ ఎంటర్‌టైన్మెంట్ కంపెనీగా పేరు తెచ్చుకుంది. 'నైట్ షిఫ్ట్ రికార్డ్స్' ఆవిష్కరణ ద్వారా సృజనాత్మకతను పెంపొందించడం మరియు వర్ధమాన సంగీత ప్రతిభకు వేదికను అందించడం స్టూడియో యొక్క లక్ష్యం. 'నైట్ షిఫ్ట్ రికార్డ్స్' అనేది 'నైట్ షిఫ్ట్ స్టూడియోస్' యొక్క సొంత ప్రొడక్షన్స్ నుండి అద్భుతమైన కంపోజిషన్లను ప్రదర్శించడమే కాకుండా, సంగీత ప్రపంచానికి తాజా మరియు విభిన్న దృక్పథాన్ని తీసుకువచ్చే స్వతంత్ర కళాకారులతో కలిసి పని చేయడం ద్వారా సంగీత పరిశ్రమలో విలక్షణమైన స్థానాన్ని ఏర్పరచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. నైట్ షిఫ్ట్ రికార్డ్స్‌ని ప్రపంచానికి పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ మ్యూజిక్ లేబుల్, కళాత్మక నైపుణ్యం మరియు సృజనాత్మక అన్వేషణ పట్ల మా నిబద్ధతకు సహజమైన పొడిగింపు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులతో ప్రతిధ్వనించే గొప్ప మరియు విభిన్నమైన సౌండ్ ట్రాక్‌లను సేకరణను నిర్వహించడం మా లక్ష్యం. అని నైట్ షిఫ్ట్ స్టూడియోస్ వ్యవస్థాపకులు, నిర్మాత రామ చంద్ర చక్రవర్తి తెలిపారు.

# ముద్ర
## ఫస్ట్ లుక్ పోస్టర్



రణధీర్, నరేష్ మేడి, నవనీత్, స్వాతి పాండే, గుణవంతి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ముద్ర. ఈ సినిమాను కేవీఎం ఆర్ట్స్ ఎల్‌ఎల్ పీ, అల్తాఫ్ మూవీస్ బ్యానర్స్ పై నయ్యర్ అల్తాఫ్ ఖాన్, కార్తికేయ. వి నిర్మిస్తున్నారు. కార్తికేయ. వి దర్శకత్వం వహిస్తున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా ముద్ర సినిమా ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ముద్ర టీమ్ ద్వారా ప్రేక్షకులకు న్యూ ఇయర్ విశెస్ తెలియజేశారు. ముద్ర సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. సరికొత్త కథా కథనాలతో ముద్ర సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సాంగ్ రిలీజ్



ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కాలేజ్ ఫేస్ పూర్తిచేసుకుని వచ్చిన వారే ఉంటారు. కాలేజీలో ప్రేమలు ఎలా ఉంటాయో అందరికీ గుర్తుండే ఉంటుంది. అలాంటి కాలేజ్ లవ్ స్టోరీ గా వచ్చి ఎన్నో సినిమాలు సూపర్ హిట్లుగా నిలిచాయి ఈ నేపథ్యంలోనే ఓ యదార్ధ సంఘటనను తీసుకొని ఎంతో ఆసక్తికరంగా మలిచారు డైరెక్టర్ శ్రీనాథ్ వులకురం. దీనికి ప్రభుత్వ జూనియర్ కళాశాల వుంగనూరు-5001432 టైటిల్ ఫిక్స్ చేశారు. ఇప్పటికే షూటింగ్ , పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా రిలీజ్ కు సిద్ధమైన క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి పలు పోస్టర్లు టీజర్ రిలీజ్ చేయగా అన్ని మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఇక ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. మోస్ట్ హపెనింగ్ సింగర్ మంగ్లీ పాడిన దూడుం దుక్కుడుం సాంగ్ ను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ చేతులమీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా సాంగ్ మొత్తం విన్న జీవి ప్రకాష్ కుమార్ అత్యద్భుతంగా ఉందని మేకర్స్ మీద ప్రశంసల వర్షం కురిపించారు. సాంగ్ మ్యూజికల్‌గా చాలా బాగుందని క్లాసికల్ టచ్ ఇవ్వడం తనకు పర్సనల్‌గా బాగా నచ్చిందని జీవి ప్రకాష్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక ఈ సాంగ్ బాగా నచ్చడంతో మిగతా సాంగ్స్ ఎలా ఉంటాయో అని ఆసక్తి పెరిగిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమా ఖచ్చితంగా మ్యూజికల్ హిట్ అవుతుందని తాను బలంగా చెప్పగలనని జీవి ప్రకాష్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్తీక్ రోడ్రగ్జ్ అందించిన బాణీలకు శ్రీ సాయి కిరణ్ అర్థవంతమైన లిరిక్స్ రాయగా వాటిని తనదైన శైలిలో శ్రోతలందరూ మళ్లీ మళ్లీ వినే విధంగా ఆలపించారు మంగ్లీ.

# ఎఫ్ఎన్‌సిసిలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు



ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 31 రాత్రి ఏర్పాటు చేసిన ఈ వేడుకలో ఇనఫ్యూజన్ బ్యాండ్చే ఏర్పాటు చేసిన సంగీత విభావరి, బెలీ డాన్స్, 30 మంది ముంబై యువకులు చేసిన ఎరోబిక్స్ డాన్స్, జోడీ డాన్స్ ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ నాయకులు పాల్గొని 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. సెక్రటరీ మోహన్ ముళ్ళపూడి మాట్లాడుతూ గతంలో ఉన్న కమిటీ ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ ను ఎంతో అభివృద్ధి చేసింది. మేము కూడా అదే దిశగా ముందుకు తీసుకెళతాం. దక్షిణాదిలో నంబర్ వన్ కల్చరల్ సెంటర్ గా తీర్చిదిద్దుతాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎన్ సీ సీ ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు, ట్రెజరర్ బి రాజశేఖరరెడ్డి, కమిటీ సభ్యులు కాజా సూర్యనారాయణ, కె మురళీమోహన్ , శైలజా జుజల, బాలరాజు, గోపాలరావు, ఏడిద రాజా మోహన్ వడ్లపట్ల, ఇంద్రపాల్‌రెడ్డి, వరప్రసాదరావు పాల్గొన్నారు.

# దేవర పార్ట్ 1 నుంచి జనవరి 8న గ్లింప్స్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకుడు. శరవేగంగా సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయ్యింది. జనతా గ్యారేజ్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రమిది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. దేవర సినిమా రెండు భాగాలుగా రిలీజ్ అవుతుంది. అందులో పార్ట్ 1 ఈ ఏడాది ఏప్రిల్ 5న వరల్డ్ వైడ్‌గా తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీ ఎత్తున విడుదలకు సిద్ధమవుతుంది. అభిమానులు, ప్రేక్షకులు దేవరతో కొరటాల శివ అండ్ టీమ్ క్రియేట్ చేసిన ఓ కొత్త ప్రపంచం ఎలా ఉంటుందో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దేవర సినిమాను అనౌన్స్ చేసిన రోజు నుంచి సినిమాపై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. దీనికి తగ్గట్లు ఈ మూవీకి సంబంధించిన అప్డేట్ సోషల్ మీడియాలో సెన్సే షన్‌ను క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ నుంచి మేకర్స్ మరో అప్‌డేట్ అనౌన్స్ చేశారు. దేవర పార్ట్ 1 నుంచి ఎన్టీఆర్‌కు సంబంధించిన పవర్‌ఫుల్ లుక్‌ని కొత్త ఏడాది సందర్భంగా నిర్మాతలు విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే..అలలతో ఎగిసిపడే సముద్రంలో బోట్పైన ఠీవిగా, స్టైల్‌గా నిలుచున్న తారక్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో నిర్మాతలు దేవర పార్ట్ 1 గ్లింప్స్‌ను జనవరి 8న రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఎప్పటి నుంచి దేవర అప్డేట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తోన్న అభిమానులు గ్లింప్స్ ఎలా ఉండబోతుం దోనని మరింత ఉత్సాహంగా ఉన్నారు. ఈ ప్రకటనతో ఎక్స్‌పెక్టేషన్స్ మరింత పెరిగాయి. ఇంటర్నెట్‌లో టైగర్ సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారు.

# ఓవర్ హీట్ పెంచిన బ్యూటీ



విశ్వక్ సేన్ తో ఫలక్నుమా దాస్ సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ హర్షితగౌర్. ఈ అమ్మడు ఆ తర్వాత పెద్దగా తెలుగు సినిమాల్లో సందడి చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలు మరియు వీడియోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. అందమైన హర్షితగౌర్ ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా కనిపిస్తుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ ఆమె గత ఫోటోలు మరియు వీడియోలు నిరూపించాయి. ఈసారి అంతకు మించిన అందం ఈమెది అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందాల షో చీర కట్టిన హర్షిత బ్లౌజ్ ధరించకుండా చాలా అందంగా ఏమాత్రం వల్గర్ లేకుండా ఫోటోలో కనిపిస్తోంది. సాధారణంగా ఇలాంటి ఫోటోలను చాలా మంది విమర్శిస్తారు. కానీ హర్షిత పిక్స్ కు మాత్రం చాలా మంది వావ్ అంటూ కళ్లు పెద్దవి చేసి మరీ చూస్తున్నారు. ఇంతటి అందగత్తె అయిన హర్షిత ను ఎందుకు టాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ పట్టించుకోలేదు అంటూ నెటిజన్స్ కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మరి కొన్ని ఫోటో షూట్స్‌ను ఈమె వదిలితే తప్పకుండా టాలీవుడ్ తో పాటు ఇతర భాషల్లో కూడా బిజీ అయ్యే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు.

# గీతాంజలి మళ్లీ వచ్చింది
## స్పెషల్ పోస్టర్

హీరోయిన్ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ కామెడీ మూవీ గీతాంజలి మళ్ళీ వచ్చింది. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ ఈ చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్




సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్ లో ట్రెండ్ సెట్ చేసిన గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్. గీతాంజలి మళ్ళీ వచ్చింది మూవీ షూటింగ్ శరవేగంగా పూర్తవుతుంది. కొత్త ఏడాది 2024 ప్రారంభం సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ ఈ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ను విడుదల చేశారు. పాడుబడ్డ భవంతిలో నాట్య కళాకారిణి లుక్లో అంజలి కనిపిస్తోంది. ఓ వైపు అంజలి లుక్.. మరో వైపు భవంతి బ్యాక్ డ్రాప్ చూస్తుంటే సరికొత్త కథ, కథనంతో గీతాంజలి మళ్ళీ వచ్చింది ఈ ఏడాది ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైందని తెలుస్తోంది. భారీ బడ్జెట్తో రూపొందుతోన్న గీతాంజలి మళ్ళీ వచ్చింది చిత్రాన్ని మేకర్స్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. గీతాంజలి సినిమా ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే సీక్వెల్ స్టార్ట్ అవుతుంది. ఇంకా ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్లతో పాటు ఈ సీక్వెల్లో సత్య, సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన హారర్ కామెడీ చిత్రాలన్నీ ఒక ఎత్తైతే గీతాంజలి మళ్లీ వచ్చిందిలో హారర్ కామెడీ వాటన్నింటినీ మించేలా ఉంటుంది. యంగ్ టాలెంట్ను ఎంకరేజ్ చేయటానికి ఎప్పుడూ ముందుండే కోన ఫిల్మ్ కార్పొరేషన్ ఈ సినిమా ద్వారా తన మార్కు చాటుకుంటోంది.

# 2023 టాలీవుడ్ ఇండస్ట్రీని ఊపేసిన టాప్ 5 డైరెక్టర్స్

ఎప్పుడైనా.. ఎక్కడైనా.. హీరోల మధ్య పోటీ కామన్. హీరోల ఫ్యాన్స్ మధ్య పోటీ కామన్. కానీ 2023లో మాత్రం డైరెక్టర్ల మధ్య పోటీ నడిచింది. హీరోల డామినేషన్ కంటే ఎక్కువగా డైరెక్టర్ల డామినేషన్ కనిపించింది. కేవలం హీరోల్నే కాదు ఈసారి డైరెక్టర్ ని చూసి సినిమాలకు వెళ్లారు చాలామంది ఆడియన్స్. 2023లో డైనమైట్ లాంటి మూవీస్ తో బాక్సాఫీస్ ని దద్దరిల్లేలా చేశారు ఆ డైరెక్టర్స్. నాలుగు సినిమాలు.. రెండు వేల కోట్ల వసూళ్లు.. ఇది డైరెక్టర్ ప్రశాంత్ నీల్ రికార్డ్. కేజీఎఫ్ మూవీతో ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని ఊపు ఊపేసిన ప్రశాంత్ నీల్.. 2023లో సలార్ తో తన స్టామినా ఏంటో మరోసారి ప్రూవ్ చేశాడు. ప్రభాస్ ని డైనోసార్ రేంజ్ లో చూపించి దడ పుట్టించాడు. బాక్సాఫీస్ ని షేక్ చేశాడు. 2023 హైయ్యెస్ట్ ఓపెనర్ నిలిచింది సలార్. రాజమౌళి తర్వాత నార్త్ లో మళ్లీ ఆ రేంజ్ లో సత్తా చాటిన సౌత్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ మాత్రమే. అందుకే స్టార్సంతా ఇప్పుడు ప్రశాంత్ నీల్ కోసం వెయిట్ చేస్తున్నారు. మొత్తానికి 2023.. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కి బాగా కలిసొచ్చింది. అందుకే డిసెంబర్ లో సలార్ రిలీజ్ చేసి గ్రాండ్ గా 2023కి సెండ్ ఆఫ్ ఇచ్చారు.


ఇక అర్జున్ రెడ్డి డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఎప్పుడొచ్చినా సెన్సేషనే.. 2023లో యానిమల్ మూవీతో సందీప్ వంగా మరోసారి తన మ్యాజిక్ రిపీట్ చేశాడు. హీరో రణబీర్ కపూర్ కి కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ ఇచ్చాడు. బోల్డ్ అండ్ వైల్డ్ కంటెంట్తో వచ్చిన యానిమల్.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఏకంగా 800 కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి అదరగొడుతుంది. యానిమల్ హిట్ తో సందీప్ నెక్ట్స ప్రాజెక్ట్స పై ఎక్స్ పెక్టేషన్స్ పెరిగాయి. ప్రభాస్, అల్లుఅర్జున్, రణబీర్ లతో భారీ సినిమాలను లైన్ లో పెట్టాడు సందీప్ వంగా.



డిఫరెంట్ కాన్సెప్ట్ తో సినిమాలు చేస్తూ.. ఓ ట్రెండ్ సెట్ చేసిన కోలివుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమాంకి.. 2023 మాంచి కిక్కిచ్చింది. విజయ్ తో చేసిన బీస్ట్ మిశ్రమ స్పందన రావడంతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలను కున్నాడు. మరో పక్క ఎప్పట్నుంచో హిట్ కోసం ఎదురు చూస్తున్న సూపర్ స్టార్ రజినీకాంత్ కి జైలర్ మూవీతో అదిరిపోయే హిట్టిచ్చాడు నెల్సన్. పర్ఫెక్ట్ స్క్రీన్ ప్లే, పర్ఫెక్ట్ క్యారెక్టరైజేషన్ తో బొమ్మ అదుర్స్



అనిపించాడు. సూపర్ స్టార్ ఫ్యాన్స్ తో అరిపించేశాడు. చాలా రోజుల తర్వాత సూపర్ స్టార్ అభిమానులకి.. 2023లో పండగ తీసుకొచ్చాడు డైరెక్టర్ నెల్సన్.



మొన్నటిదాకా నార్త్ లో సత్తాచాటిన సౌత్ డైరెక్టర్సంటే రాజమౌళి, ప్రశాంత్ నీల్, సందీప్ వంగా పేర్లే ఎక్కువగా వినిపించేవి. కానీ 2023లో కోలివుడ్ డైరెక్టర్ అట్లీ() లైన్లోకొచ్చాడు. భారీ హిట్ కోసం ఎదురుచూస్తున్న షారుక్ ఖాన్ కి.. జవాన్ మూవీతో బ్లాక్ బస్టర్ ఇచ్చి కరువు తీర్చాడు. వెయ్యి కోట్ల వసూళ్లతో జవాన్ ఈ ఏడాది హైయ్యెస్ట్ కలెక్షన్స్ సాధించిన మూవీగా నిలిచింది. తమిళ్ డైరెక్టర్



అట్లీకి 2023 కలిసొచ్చి ఇప్పుడు పాన్ ఇండియా డైరెక్టర్ అయిపోయాడు.

అంచనాలకి అందకుండా సినిమాలు తీసే మరో కోలివుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ. మొదటి సినిమా నుంచి వరుస హిట్స్ కొడుతూ ప్రేక్షకులని మెప్పిస్తూ వెళ్తున్నాడు. 2022 లో విక్రమ్ మూవీతో కమల్ హాసన్ ని మళ్లీ ఫామ్ లోకి తీసుకొచ్చాడు. 2023లో కూడా లోకేష్ తన మార్క్ చూపించాడు. దళపతి విజయ్ తో లియో చేశాడు. 620 కోట్లకిపైగా కలెక్షన్స్ తో లియో విజయ్ కెరీర్ లోనే హైయెస్ట్ వసూళ్లు సాధించిన మూవీగా నిలిచింది. 2023లో చాలామంది స్టార్ డైరెక్టర్స్ సైడైపోయినా ఇలా వచ్చినవాళ్లు మాత్రం గట్టిగా అదరగొట్టి బాక్సాఫీస్ ని షేక్ చేశారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.